మట్టి చరియల కింద గ్రామం సమాధి
- వెయ్యి మందికి పైగా మృతి
- సజీవంగా మిగిలింది ఒక్కరే
- సూడాన్‌లో పెను విలయం

7

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 33 | విజయవాడ, బుధవారం 3 సెప్టెంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 3 September 2025 | Rs

సెమీస్‌కు పెగులా
- క్వార్టర్స్‌కు సిన్నర్, మసెట్టి
- యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

8

తూర్పు తీరానికి లాజిస్టిక్ గేట్

- రాష్ట్రంలో ప్రతి 50 కి.మీ.కు ఒక పోర్టు
- ప్రతి పోర్టుకూ కనెక్టివిటీ

విశాఖలో ఈస్ట్ కోస్ట్ మారిటైం లాజిస్టిక్స్ సమ్మిట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌ను లాజిస్టిక్స్ రంగంలో భవిష్యత్తులో 'గేట్ వే ఆఫ్ ఈస్ట్ కోస్ట్'గా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. విశాఖ నగరంలోని నోవాటల్ హోటల్‌లో మంగళవారం జరిగిన ఈస్ట్ కోస్ట్ మారిటైం లాజిస్టిక్స్ సమ్మిట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 62 మంది పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులతో తొలి సెషన్ నడిచింది. 'షిప్ బిల్డింగ్ అండ్ లాజిస్టిక్స్'పై స్వయంగా సిఎం చంద్రబాబు రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెండో సెషన్ 'గ్లోబల్ ఫోరం సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫార్మేషన్ (జిఎఫ్‌ఎస్‌టి) ఆధ్వర్యాన జరగ్గా, సుమారు 200 మంది పారిశ్రామిక ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఉండాలన్నదే తమ ప్రభుత్వ విధానమన్నారు. ప్రతి పోర్టుకూ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నట్లు తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు, రైలు మార్గాలను అనుసంధానించి ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్ వ్యవస్థను రూపొందిస్తున్నామని తెలిపారు.

ఈస్ట్ కోస్ట్ మారిటైం లాజిస్టిక్స్ సమ్మిట్‌లో మాట్లాడుతున్న చంద్రబాబు

బకింగ్‌హాం కెనాల్‌ను త్వరలో పునరుద్ధరణ

కాకినాడ-చెన్నయ్ మధ్యగల బకింగ్‌హాం కెనాల్‌ను త్వరలో పునరుద్ధరిస్తామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో 1,500 కిలోమీటర్లకుపైగా అంతర్గత జల రవాణా మార్గాలున్నాయన్నారు. . జల రవాణాలో పోర్టుల ఆధారిత ఎకానమీని సాధిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఆరు పోర్టులున్నాయని, మరో నాలుగు పోర్టులు త్వరితగతిన నిర్మాణమవుతున్నాయని తెలిపారు. లాజిస్టిక్ యూనివర్సిటీ ఏర్పాటు డిమాండ్ రాష్ట్రంలో ఉందని, దీనికోసం పారిశ్రామికవేత్త అదానితో స్వయంగా తాను మాట్లాడతానన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం పోర్టు కార్గో ద్వారా 69 మిలియన్ టన్నుల మేర ఇనుప ఖనిజం, 11 మిలియన్ టన్నుల బొగ్గు, 5.5 మిలియన్ టన్నుల ఎరువులు రవాణా అవుతున్నాయని తెలిపారు. తూర్పుతీరంలో ఆంధ్రప్రదేశ్ తప్ప. ఏ రాష్ట్ర కోస్తా తీరంలోనూ 18 మీటర్ల లోతైన ఓడరేవు లేదన్నారు. పోర్టుల రంగంలో రాష్ట్రానికిగల సానుకూలతలను ఉపయోగించుకుంటామని తెలిపారు. డ్రైపోర్టును ఏర్పాటు చేసుకునే ఆలోచనలో తెలంగాణ ఉందని, దీనికి మచిలీపట్నం ద్వారా కార్గో రవాణా చేయాలనే ఆలోచన ఉందని తెలిపారు.

ఎయిర్ కార్గోకు అనుకూలంగా విశాఖ, తిరుపతి, అమరావతిలను మారుస్తాం

విశాఖ, తిరుపతి, అమరావతి ప్రాంతాలను ఎయిర్ కార్గోకు అనుకూలంగా మారుస్తామని చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్టుతోపాటు మరిన్ని అంతర్జాతీయ విమానాశ్రయాలు రాష్ట్రంలో రాబోతున్నాయన్నారు. మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం కాకినాడ సెజ్ వంటి ప్రాంతాల్లో మొత్తంగా పది వేల ఎకరాల భూమిని పోర్టుల అవసరాల కోసం వినియోగిస్తామని తెలిపారు. ప్రస్తుతం 90 శాతం బల్క్ కార్గో నడుస్తోందని, త్వరలోనే కంటైనర్ కార్గోగా మార్చుతామని అన్నారు. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ త్వరలో అనకాపల్లిలో ఏర్పాటు కాబోతుందని, విశాఖలోని పోర్టు ద్వారా ఇనుప ఖనిజాన్ని తెచ్చుకుంటారని వివరించారు. అనుబంధంగా టౌన్‌షిప్, ఇతర ఆర్థిక కార్యకలాపాలు చేపడతారని వెల్లడించారు. 15 నుంచి 20 మంది పారిశ్రామికవేత్తలతో కూడిన సలహా బోర్డును త్వరలో ఏర్పాటు చేసి ప్రతి ఆరు నెలలకూ మారిటైం షిప్పింగ్ లాజిస్టిక్స్ అభివృద్ధికి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామన్నారు. తొలుత మారిటైం స్టార్టప్ కంపెనీల స్టాళ్లను చంద్రబాబు పరిశీలించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో ముచ్చటించారు.

ఎయిర్ కార్గో ఫోరం ఆఫ్ ఇండియా ఎపి ఛాప్టర్‌ను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో మంత్రులు బిసి జనార్ధనరెడ్డి, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, కొండపల్లి శ్రీనివాస్, ఎపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఆ సంస్థ అధికారులు, జిఎఫ్‌ఎస్‌టి వైస్ చైర్మన్ ఎస్‌పి ఠక్కర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకూర్మం పంచాయతీ ఎస్.వత్సవలసలో అదానికి కట్టబెట్టనున్న బీచ్‌శాండ్ ప్రాంతం

సిక్కోలు తీరంపై అదాని కన్ను

- భావనపాడు నుంచి ఎచ్చెర్ల వరకు విలువైన ఖనిజాలు
- శ్రీకూర్మం ప్రాంతంలో తవ్వకాలకు అదాని కంపెనీకి లైన్ క్లియర్!

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

సిక్కోలు తీరంపై అదాని కన్ను పడింది. తీర ప్రాంతం వెంబడి విస్తారమైన ఖనిజ సంపద ఉండడంతో, వాటిని తవ్వుకునేందుకు రంగం సిద్ధమైంది. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం భావనపాడు నుంచి ఎచ్చెర్ల మండలం బొంతలకోడూరు వరకు తీరంలో విలువైన ఖనిజ లోహాలు ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎపిఎండిసి) పలుమార్లు నిర్వహించిన సర్వే, జిల్లా కలెక్టర్‌తో పలు సందర్భాల్లో నడిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు స్పష్టం చేస్తున్నాయి. సంతబొమ్మాళి, వజ్రపుకొత్తూరు మండలాల్లోని పలు ప్రాంతాలు, గార మండలం కళింగపట్నం, ఎస్.వత్సవలస, ఎచ్చెర్ల మండలంలోని పలు గ్రామాల్లో ఇలిమినేట్, రుటైల్, జిర్కాన్, గార్నెట్, సిలిమినేట్ తదితర ఖనిజాలు ఉన్నట్లు పలు సర్వేల్లో గుర్తించింది. తొలుత శ్రీకూర్మం పంచాయతీ ఎస్.వత్సవలస ప్రాంతంలో 2,274.63 ఎకరాల్లో తవ్వకాలకు 2022లోనే ఎపిఎండిసికి ప్రభుత్వం అవార్డు పాస్ చేసింది. ఈ సంస్థ తరపున అదాని గ్రూపునకు చెందిన అల్లూవియర్ హెవీ మినరల్స్ లిమిటెడ్ సంస్థ తవ్వకాలు సాగించేందుకు సిద్ధమైంది. దీనిపై విశాఖకు చెందిన సమతా అనే ఎన్‌జిఒ సంస్థ 2022లో హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేయడంతో తవ్వకాలకు బ్రేక్ పడింది. ఇటీవల హైకోర్టు ఆ పిల్‌ను ముగించడంతో అదాని కంపెనీ తవ్వకాలకు రంగం సిద్ధం చేస్తోంది. బీచ్‌శాండ్ మైనింగ్‌పై సర్వే సమయంలోనే ఎస్.వత్సవలస గ్రామస్తులు తీవ్రంగా మిగతా 7లో

బీచ్ శాండ్ మైనింగ్‌కు అనుమతి ఇవ్వొద్దు : ఇఎఎస్ శర్మ 2

అమెరికా టారిఫ్‌ల పెంపునకు వ్యతిరేకంగా
6న ప్రదర్శనలు, నిరసనలు

- వామపక్షాల పిలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దేశ ప్రయోజనాలు కాపాడేందుకు, సార్వభౌమత్వ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలబడాలని, ట్రంప్ విధిస్తున్న సుంకాలను వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని వామపక్షాలు పిలుపునిచ్చాయి. వీటిల్లో ప్రజలు విరివిగా పాల్గొనాలని కోరాయి. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పి ప్రసాద్, సిపిఐ ఎంఎల్ నాయకులు జాస్తి కిషోర్‌బాబు, ఎంసిపిఐయు నాయకులు కాటం నాగభూషణం, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు బి బంగార్రావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఎం రామకృష్ణ, ఎస్‌యుసిఐసి నాయకులు బిఎస్ అమర్‌నాథ్, ఫార్వార్డ్ బ్లాక్ నాయకులు పివి సుందరరామరాజు, ఆర్‌ఎస్‌పి నాయకులు జానకిరాములు మంగళవారం ఉమ్మడిగా ప్రకటన విడుదల చేశారు. ట్రంప్ సర్కారు భారత ప్రయోజనాలను, సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కిమ్మనకపోవడం గర్హనీయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు టిడిపి కూటమి కూడా ఏ మాత్రమూ ప్రయత్నించకపోవడం సరికాదని పేర్కొన్నారు. ట్రంప్‌తో సహా అమెరికా పెత్తందార్లు దేశాన్ని అవమానపరుస్తూ ప్రకటనలు చేస్తున్నా మోడీ ప్రభుత్వం కిమ్మనడం లేదని విమర్శించారు. అమెరికా వీసాలకు నిబంధనలు కఠినతరం చేయడం, కాలపరిమితి తగ్గించడం, జరిమానాలు విధించడం వంటి కారణాలతో ఎన్నో ఆశలతో ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థుల కలలు పేకమేడల్లా కూలిపోతున్నాయని వివరించారు. ఇప్పటికే అమెరికా వెళ్లినవారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని పేర్కొన్నారు. భారతీయ సరుకుల దిగుమతిపై సుంకాన్ని 50 శాతం పెంచుతూ అమెరికా అధ్యక్షులు చేసిన ప్రకటనతో మనదేశ ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపారు. ఆక్వా, టెక్స్‌టైల్, గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయని, దేశ సముద్ర ఉత్పత్తుల్లో 40 శాతం ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ నుంచి ఉన్నాయని తెలిపారు. ఏటా సుమారు రెండువేల కోట్ల డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తుల మిగతా 7లో

'హైడ్రో'పై ఆదివాసీల ఆగ్రహం

- రద్దు చేయాలంటూ మజ్జివలసలో భారీ ర్యాలీ, బహిరంగ సభ
- ప్రజాభిప్రాయ సేకరణ సభ మళ్లీ వాయిదా

ప్రజాశక్తి- హుకుంపేట (అల్లూరి జిల్లా)

తమ జీవితాలను జలసమాధి చేసే హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణాల పట్ల ఆదివాసీలు భగ్గుమంటున్నారు. తమ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు వద్దంటూ అల్లూరి జిల్లా హుకుంపేట మండలం భూర్జ పంచాయతీవాసులు మంగళవారం భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. 14 గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చి ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. తొలుత వారంతా జుంబువలస జంక్షన్ నుంచి మజ్జివలస వరకూ తమ సంప్రదాయ ఆయుధాలతో ర్యాలీ నిర్వహించారు. పంచాయతీలో హైడ్రో ప్రాజెక్టుపై ప్రజలు తీవ్ర ఆందోళన కొనసాగిస్తున్న నేపథ్యంలో మంగళవారం నిర్వహించాల్సిన ప్రజాభిప్రాయ సేకరణ సభకు అధికారులు ఎవ్వరూ రాలేదు. గత నెల 28న తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణ సభ కూడా ఆదివాసీల ఆగ్రహంతో వాయిదా పడిన విషయం తెలిసిందే.

బహిరంగ సభలో మాట్లాడుతున్న ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర

ర్యాలీ అనంతరం మజ్జివలసలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల సమీపాన నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ అదాని వంటి కార్పొరేట్ కంపెనీలకు హైడ్రో పవర్ ప్రాజెక్టుల కోసం గిరిజనుల భూములను కట్టబెట్టే ప్రయత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించాలని డిమాండ్ చేశారు. టిడిపి కూటమికి తిరుగులేని బలం ఉందని ఆదివాసీల పొట్టగొట్టే చర్యలు చేపడితే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఏజెన్సీలో అదాని, నవయుగ కంపెనీల హైడ్రో పవర్ ప్రాజెక్టులు ఏర్పాటైతే చాలా గ్రామాలు నామరూపాల్లేకుండా పోతాయన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స మాట్లాడుతూ భూర్జ పంచాయతీ మజ్జివలస పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి హైడ్రో పవర్ మిగతా 7లో

అర్జున అవార్డులు వెనక్కి ఇచ్చేస్తాం

- హామీలిచ్చి వంచించిన ఎంపి సర్కార్‌పై పారా ఒలింపియన్ల ఆగ్రహం

భోపాల్ : అంతర్జాతీయ వేదికలపై మువ్వన్నెల కీర్తి పతాకను రెపరెపలాడించిన విభిన్న ప్రతిభావంతులను మధ్యప్రదేశ్‌లోని బిజెపి రాష్ట్ర ప్రభుత్వం నిలువునా వంచించింది. బూటకపు హామీలతో తమను వంచించిందని ఆ రాష్ట్రానికి చెందిన ఇద్దరు పారా ఒలింపిక్స్ విజేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తమకు డిఎస్‌పి స్థాయి ఉద్యోగం, రూ.కోటి నగదు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు అదేమీ లేదంటూ అవమానిస్తున్నారని జూడో క్రీడాకారుడు కపిల్ పర్మార్, అథ్లెట్ ప్రాచీ యాదవ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తమకు ప్రభుత్వం ఇచ్చిన అర్జున అవార్డులను వెనక్కి ఇచ్చేయాలనుకుంటున్నామని తెలిపారు. పర్మార్ గతేడాది పారా ఒలింపిక్స్‌లో జూడో విభాగంలో కాంస్య పతకం సాధించగా.. 2024లో ఆయనకు అర్జున అవార్డు లభించింది. ప్రాచీ యాదవ్ టోక్యో పారా ఒలింపిక్స్‌కు అర్హత సాధించి భారత్ నుంచి ఈ విశ్వ క్రీడల్లో పాల్గొన్న తొలి పారాకానో అథ్లెట్‌గా నిలిచారు. 2023లో అర్జున అవార్డు పొందరు.

యమున ఉగ్రరూపం

- ప్రమాదకర స్థాయి మించి ప్రవాహం
- ఢిల్లీలో ఇళ్లలోకి నీళ్లు - రక్షిత ప్రాంతాలకు ప్రజలు

న్యూఢిల్లీలోని లోహాపుల్ నుంచి రక్షిత ప్రాంతాలకు వెళ్తూ ప్రవాహంలో చిక్కుకున్న రిక్షాను నెడుతున్న స్థానికులు

న్యూఢిల్లీ : దేశ రాజధాని న్యూఢిల్లీలో సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో యమునా నది ఉగ్ర రూపుతో పరవళ్లు తొక్కుతోంది. ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తోంది. దీంతో నదీ పరివాహక ప్రాంతంలోని అనేక ఇళ్లల్లోకి వరద నీరు చేరింది. హత్ని కుండ్ బ్యారేజీ, వజీరాబాద్ బ్యారేజీ, ఓఖ్లా బ్యారేజీ నుంచి భారీ స్థాయిలో నీటిని విడుదల చేయడంతో యమునా నది మంగళవారం ఉదయానికే ప్రమాదకర స్థాయిని దాటేసింది. కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి) సమాచారం ప్రకారం మంగళవారం సాయంత్రానికి ఓల్డ్ యమునా బ్రిడ్జి వద్ద నీటిమట్టం 205.81గా ఉంది. మంగళవారం రాత్రికి ఇది 206 మీటర్లు దాటుతుందని అంచనా వేస్తున్నారు.

రక్షిత ప్రాంతాలకు ప్రజలు

యమునా ఉధృతికి ఢిల్లీలోని అనేక ప్రాంతాలు జలవలయంలో చిక్కుకున్నాయి. పలుచోట్ల కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలు స్థంభించాయి. ట్రాఫిక్ జామ్‌లతో ప్రజలు విలవిల్లాడారు. ప్రధానంగా మయూర్ విహార్, యమునా బజార్, తూర్పు ఒడ్డున ఉన్న ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యాయి. వీధుల్లో వరద నీరు పొటెత్తడంతో ఇళ్లలోకి సైతం నీళ్లు చేరాయి. దీంతో అధికార యంత్రాంగం ప్రజలను రక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఢిల్లీ శివారులోని గురుగ్రామ్ ప్రాంతం కూడా నీటమునిగింది. నది ఒడ్డున నివసించే ప్రజలు ఇళ్లను వీడి ..రక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు

హిమాచల్ ప్రదేశ్‌లో పలుచోట్ల మంగళవారం కూడా భారీ వర్షాలు కురిసాయి. ఈ వర్షాలకు సాధారణ జనజీవనం అస్తవ్యస్తం కావడంతో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. వివిధ ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడడంతో ఆరు జాతీయ రహదారులతో సహా 1,311 రోడ్లను మూసివేశారు.

బలపడనున్న అల్పపీడనం

- విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతమైందని, రాగల 24 గంటల్లో అదే ప్రాంతంలో అల్పపీడనం బలపడనుందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్‌జైన్ తెలిపారు. బలపడిన అనంతరం పశ్చిమ వాయువ్య దిశగా ఒడిశా మీదుగా కదిలే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని, తీరం వెంబడి 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అన్నారు. అల్పపీడనం ప్రభావంతో బుధవారం నాడు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు.

బిఆర్‌ఎస్ నుంచి కవిత సస్పెన్షన్

రాజకీయ భవిష్యత్తుపై నేడు నిర్ణయం?

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

భారత రాష్ట్ర సమితి (బిఆర్‌ఎస్) అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు బిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట మంగళవారం ఓ ప్రకటన విడుదలైంది. ఈ నేపథ్యంలో తన రాజకీయ భవిష్యత్తుపై బుధవారం కవిత స్పష్టత ఇవ్వనున్నారు. కొత్త పార్టీ ప్రకటిస్తారని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఓటమి తర్వాత కవితకు, పార్టీలోని ముఖ్యనేతలు కెటిఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావులకు మధ్య విభేదాలు తారా స్థాయికి చేరాయి. తన స్థాయి తగ్గించి అవమానించేలా కుట్ర చేస్తున్నారని కవిత తన తండ్రి కెసిఆర్ దగ్గర వాపోయినా ఫలితం లేకపోయింది. దీంతో, రెండు నెలల క్రితం కెసిఆర్‌కు ఆమె లేఖ రాశారు. ఆ లేఖ బయటకు రావడంతో కవిత తీవ్ర అసహనానికి లోనయ్యారు. కెసిఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని, తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అప్పటినుంచి బిఆర్‌ఎస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆమె... జాగృతి

కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కాళేశ్వరంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిబిఐ విచారణకు ఆదేశించిన నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపి సంతోష్‌లపై కవిత తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. వారు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఆస్తులు కూడబెట్టుకున్నారని, వారివల్లే కెసిఆర్‌పై సిబిఐ విచారణ వరకు పరిస్థితి వచ్చిందని అన్నారు. ఇంతవరకు వచ్చాక పార్టీ ఉంటే ఎంత? లేకపోతే ఎంత? అని కవిత వ్యాఖ్యానించారు. ఈ పరిణామాలను తీవ్రంగా పరిగణించిన కెసిఆర్... కవితపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు సమాచారం. సస్పెన్షన్ విషయంలో ఆయనపై కెటిఆర్, హరీశ్, సంతోష్‌రావు తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేశారని కవిత అనుయాయులు అంటున్నారు.

స్మార్ట్ మీటర్లతో ప్రజలకు ఉపయోగం లేదు

- సంస్కరణల పేరుతో భారాలు
- విద్యుత్ రంగ సమాలోచనలో నిపుణులు శ్రీకుమార్, వేణుగోపాల్ రావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

స్మార్ట్ ప్రిపెయిడ్ మీటర్లు పెట్టడం వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని విద్యుత్ రంగ నిపుణులు శ్రీకుమార్, ఎం వేణుగోపాల్ రావు వెల్లడించారు. థింక్ ఫర్ ఎపి ఆధ్వర్యంలో విద్యుత్ రంగంపై సమాలోచన పేరుతో విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో మంగళవారం సదస్సు జరిగింది. శాతావాహన కళాశాల మాజీ ప్రిన్సిపాల్ సాంబిరెడ్డి అధ్యక్షతన 'విద్యుత్ సంస్కరణలు-ప్రభావాలు-ప్రత్యామ్నాయాలు' అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీకుమార్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లను బిగించాలని కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ మీటర్లను చాలా రాష్ట్రాలు వ్యతిరేకించాయని చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు పెట్టిన సమయంలో అనేక ఇబ్బందులు వచ్చాయన్నారు. మీటర్ ఫెయిలై డేటా రీడింగ్ సమయంలో సమస్య వచ్చిందన్నారు. ఫీడర్లు,డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, పెద్ద పరిశ్రమలకు స్మార్ట్ మీటర్లు పెడితే డిస్కమ్‌లకు ఉపయోగం ఉంటుందని తెలిపారు. స్మార్ట్ మీటర్లను ప్రిపెయిడ్‌గా మీటర్లుగా మార్చేందుకు రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు ఒప్పుకోలేదన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో స్మార్ట్ మీటర్లను ప్రిపెయిడ్‌గా మార్చారని, దీనివల్ల అక్కడ వినియోగదారులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడేలా ఉండాల్సిన సంస్కరణలు, వారిపై భారం మోపేవిధంగా ఉన్నాయన్నారు. పునరుత్పాదక విద్యుత్‌లో 95శాతం ప్రైవేట్ రంగంలోనే ఉందన్నారు. పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు పెద్దఎత్తులో కాకుండా చిన్నవి పెట్టాలని పేర్కొన్నారు. కేరళలో చిన్న చిన్న రూఫ్‌టాప్ సోలార్‌ను ఆ రాష్ట్ర విద్యుత్ బోర్డు ప్రోత్సహించిందని చెప్పారు. వినియోగదారులకు తక్కువ ధరకు విద్యుత్ అందించాలంటే విద్యుత్ ఉత్పత్తి ధర తగ్గించాలని చెప్పారు.

విద్యుత్ రంగ నిపుణులు ఎం వేణుగోపాలరావు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు కార్పొరేట్ రంగానికి ఎలా దోచిపెట్టాలి, కమీషన్లు ఎలా పంచుకోవాలనే విధంగానే ఉన్నాయని విమర్శించారు. అధికారంలోకి ఏ పార్టీ వచ్చినా వారికి కావాల్సిన వారితో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను అధిక ధరలకు చేసుకుంటూ వినియోగదారులపై విపరీతమైన భారాలు మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలపై భారాలు మోపేవిధంగానే ప్రభుత్వాలు సంస్కరణలు ప్రవేశపెడుతున్నారన్నారు.

రాష్ట్రంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో 14,500 మిలియన్ యూనిట్లు(ఎంయు) విద్యుత్ మిగిలిందన్నారు. సెకీ ఒప్పందం వల్ల 25 ఏళ్ల పాటు లక్షకోట్ల భారం పడుతుందని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత దాన్ని ఎందుకు రద్దు చేయలేదని ప్రశ్నించారు. ఏక్సిస్ పవర్‌తో 2018లో గత టిడిపి హయాంలో ఒప్పందం చేసుకున్నారని వివరించారు. గతంలో డిస్కంలు రూ.3.30లకు ప్రతిపాదించగా తిరస్కరించిన ఎపిఇఆర్‌సి, మరలా రూ.4.60లకు అనుమతి ఇచ్చిందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు, డిస్కంలు ప్రతిపాదనలకు ఇఆర్‌సి అనుమతులు ఇచ్చి ప్రజలపై భారాలు మోపుతోందని పేర్కొన్నారు. స్వతంత్రంగా పనిచేయాల్సిన కమిషన్‌పై ప్రభుత్వం ఒత్తిడి చేస్తోందని విమర్శించారు. చైర్మన్ పదవి నెలలు తరబడి ఖాళీగా ఉన్నా రాష్ట్రప్రభుత్వం భర్తీ చేయడం లేదన్నారు. 2000 సంవత్సరంలో వచ్చినట్లు ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన వస్తేనే ప్రభుత్వ విధానాలకు అడ్డుకట్ట వేయగలమని తెలిపారు. ప్రభుత్వం అనుసరించిన తప్పుడు విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వాటికి ప్రత్యామ్నాయ మార్గాలను ప్రజల ముందు ఉంచాలని చెప్పారు. విద్యుత్ రంగ నిపుణులు బి తులసీదాస్ మాట్లాడుతూ ప్రపంచీకరణ తరువాత సంస్కరణల్లో విద్యుత్ రంగం ముందు ఉందని, ఇది ప్రయోగశాలగా తయారైందన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న చట్టాలను ఉల్లంఘించి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు పెడుతున్నారని తెలిపారు. వీటికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తున్నారని, సర్వే చేస్తే కుదరదని హుక్కుంపేట మండలంలో గిరిజనులు ప్రతిఘటించడంతో కంపెనీ ప్రతినిధులు వెళ్లిపోయారని వివరించారు. రాయలసీమ జిల్లాల్లో సోలార్ ప్లాంట్లు పేరుతో ప్రజల నుంచి లీజు పేరుతో వేల ఎకరాలు లాక్కుంటున్నారని తెలిపారు. వై రాము స్వాగతం పలికిన ఈ కార్యక్రమానికి ఎం.ఆంజనేయులు వందన సమర్పణ చేశారు. రిటైర్డ్ ఎస్ఇ పున్నారావు, విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు, పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న శ్రీకుమార్, వేదికపై వేణుగోపాల్ రావు, సాంబిరెడ్డి, తులసీదాస్

11న ఏచూరి ప్రథమ వర్ధంతి సభ

- సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిపిఎం పూర్వ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను ఈ నెల 11న నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సాయంత్రం 5 గంటలకు మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలోని చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలో జరిగే సభకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ముఖ్యఅతిథిగా హాజరవుతారని వివరించారు. రాష్ట్ర నాయకులు పాల్గొని నివాళులర్పిస్తారని పేర్కొన్నారు. సీతారాం ఏచూరి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులుగానూ, సిపిఎం ప్రధాన కార్యదర్శిగానూ పనిచేశారన్నారు. 2024 సెప్టెంబరు 12న అమరులయ్యారని తెలిపారు. ఆయన భారతదేశంలోని కమ్యూనిస్టులతోపాటు వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక శక్తులందరికీ స్ఫూర్తి ప్రధాతని పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యుడిగా ఆయన చేసిన ఉపన్యాసాలు దేశాభివృద్ధిని కాంక్షించే వారికి మార్గదర్శిగా ఉంటాయని, లౌకికతత్వం, మత సామరస్యం, శ్రామిక ప్రజలందరి ఐక్యత కోసం ఆయన కృషి చిరస్థాయిగా ఉంటుందని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా కూడా గొప్ప మార్క్సిస్టుగా గుర్తింపు పొందారని వివరించారు. అనేక దేశాల కమ్యూనిస్టు పార్టీల నాయకులతో ఆయన సన్నిహిత స్నేహభావ సంబంధాలు కలిగి ఉన్నారని పేర్కొన్నారు.

రసాయన ఎరువులు తగ్గిస్తే రాయితీలు

- ప్రణాళిక రూపకల్పనకు సిఎం ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రాన్ని రసాయన ఎరువులు, పురుగు మందుల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన ఎరువులు, ఉద్యాన పంటలు, మార్కెటింగ్ తదితర అంశాలపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగులో రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగాన్ని తగ్గించిన రైతులకు రాయితీలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. రైతులు ఎరువులు, పురుగుమందులు ఎంత వినియోగిస్తున్నారనే అంశంపై రైతు సేవా కేంద్రాల ద్వారా పర్యవేక్షించాలన్నారు. రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. డిమాండ్ కంటే అదనంగానే నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఇ-క్రాప్ ద్వారా రాష్ట్రంలో ఎంత మేర ఏ పంటలు సాగు అవుతున్నాయి, ఎరువుల వినియోగం ఎంత అనే అంశాలను తేల్చాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 2.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయ్యిందని, వాస్తవ డిమాండ్ కంటే అదనంగా నిల్వలు ఉన్నాయని అధికారులు సిఎంకు వివరించారు. గతంలో పోలిస్తే 91 వేల మెట్రిక్ టన్నుల యూరియా, 16 వేల మెట్రిక్ టన్నుల డిఎపి అదనంగా కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎరువుల లభ్యత ఇంతగా ఉన్నా, కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ఇంటిగ్రేటెడ్ ఫర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా యూరియా వినియోగం తేల్చాలన్నారు. రాష్ట్రంలో 11 ఉద్యాన పంటలకు సంబంధించి సాగు వ్యయానికి తగ్గట్టుగా కనీస మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టపోవడానికి వీల్లేదన్నారు. కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన తెగుళ్లపై చర్యలు చేపట్టాలని సూచించారు. ఉల్లి పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ఉల్లిని కమ్యూనిటీ హాళ్లను తీసుకుని ఆరబెట్టాలని సూచించారు.. ఈ సమీక్షలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సిఎస్ కె.విజయానంద్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బీచ్ శాండ్ మైనింగ్‌కు అనుమతి ఇవ్వొద్దు

- ఇఎఎస్ శర్మ

ప్రజాశక్తి - విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్‌లో బీచ్ శాండ్ లీజులను ప్రైవేట్ కంపెనీలకు ఇవ్వకూడదని, అలా చేస్తే దేశ దీర్ఘకాల అణు వ్యూహానికి తీవ్ర ముప్పు కలుగుతుందని కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఇఎఎస్ శర్మ హెచ్చరించారు. 16వేల హెక్టార్లలోని 19 బీచ్‌శాండ్ లీజులను ప్రైవేటుకు ఇవ్వనున్నారన్న వార్తల నేపథ్యంలో ఆయన అణుశక్తి విభాగం చైర్మన్ డా. అజిత్ కుమార్ మోహంతీ, గనుల మంత్రిత్వశాఖ కార్యదర్శి వివిఎల్ కాంతారావుకు మంగళవారం లేఖ రాశారు. తమిళనాడులో గతంలో జరిగిన బీచ్ శాండ్ అక్రమ రవాణా ఉదంతాన్ని ఆయన ప్రస్తావించారు. ఆ కేసును మద్రాస్ హైకోర్టు సుమోటాగా తీసుకుని సిబిఐ విచారణకు ఆదేశించిందని, రూ. 5,000 కోట్లకు పైగా విలువైన మోనజైట్ అక్రమంగా ఎగుమతి చేయబడినట్లు అప్పట్లో బయటపడిందని ఆయన గుర్తుచేశారు. మోనజైట్‌ను దేశ అణు అభివద్ధి మూడో దశలో ఇంధనంగా వినియోగించాలనే ప్రణాళిక అణుశక్తి విభాగానికి ఉందని, అలాంటి వ్యూహాత్మక ఖనిజం బయటకు వెళ్లిపోతే దేశ ప్రయోజనాలకు నష్టం కలుగుతుందని శర్మ వివరించారు. గతంలో పర్యవేక్షణ లోపాల వల్లే ప్రైవేట్ కాంట్రాక్టర్లు అక్రమ ఎగుమతులు చేశారని, భవిష్యత్తులో అలాంటి అవకాశాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.అణు ఖనిజాల నియమావళిలో బీచ్ శాండ్‌లో మోనజైట్‌కు సున్నా శాతం పరిమితి నిర్ణయించారని, అంటే మోనజైట్ ఆనవాళ్లు ఉన్న బీచ్ శాండ్ మైనింగ్ జరగకూడదని స్పష్టం చేశారు. తమిళనాడు కుంభకోణం తరువాతే ఈ నిబంధన వచ్చిందని, ఆ కారణాన్ని అణుశక్తి విభాగం అర్థం చేసుకుని, ప్రైవేట్ మైనింగ్‌ను నిరుత్సాహపరచాలని ఆయన సూచించారు. ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతిపాదనను తొందరపడి ఆమోదించవద్దని పేర్కొన్నారు.

రెండోదశలో విడివిడిగా భూసమీకరణ

- ప్రభుత్వ ప్రాథమిక నిర్ణయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతి రాజధాని విస్తరణలో భాగంగా ప్రభుత్వం కీలక ముందడుగు వేయబోతోంది. రెండోదశలో సుమారు 44 వేల ఎకరాల భూములు సమీకరించాలన్న నిర్ణయంలో భాగంగా ఈసారి కొత్త విధానంలో ముందుకు వెళ్లనుంది. మంగళవారం సాయంత్రం సిఎం వద్ద జరిగిన అథారిటీ సమావేశంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు అనుమతి ఇవ్వడం ద్వారా అతి త్వరలోనే రెండోదశ భూ సమీకరణ జరుగుతుందనే విషయాన్ని ప్రభుత్వం దాదాపుగా ఖరారు చేసింది.

తొలిదశలో అనుసరించిన విధంగా కాకుండా ఈసారి విడతల వారీగా సమీకరణ చేపట్టాలనే నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతంలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ఒప్పందం సమయంలోనే యజమానికి సంబంధించిన న్యాయపరమైన అన్ని హక్కులకు సంబంధించిన డాక్యుమెంట్స్‌తోపాటు అథార్ గుర్తింపు వేలిముద్ర తీసుకోనున్నారు. గతంలో జరిగిన సిఆర్‌డిఏ అథారిటీలో పెదపరిమి, వడ్లమాను, హరిశ్చంద్రాపురం గ్రామాలను పూలింగులోకి తీసుకోవాలని నిర్ణయించారు. క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించాలనే ఉద్దేశంతో క్యాబినెట్లో వాయిదా వేశారు. 52వ అథారిటీ సమావేశంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు అనుమతి ఇచ్చారు. అంటే దాదాపు ప్రక్రియ ప్రారంభించేదశలో సిఆర్‌డిఏ ఉన్నట్లు తెలిసింది.

వాణిజ్య పంటల రైతులను ఆదుకున్నాం

- మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వాణిజ్య పంటల రైతులను ఆదుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్‌శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రత్యేకించి ఉల్లి రైతులు ఏమాత్రం ఆందోళన చెందాల్సిన పని లేదని, ప్రభుత్వం ఇప్పటికే కనీస మద్దతు ధరను ప్రకటించి 580 మెట్రిక్ టన్నుల ఉల్లిని కొనుగోలు చేసిందన్నారు. వెలగపూడిలోని సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది వర్షాలు అధికంగా ఉండటంతో 30 రోజుల ముందుగానే ఒకేసారి 5,700 మెట్రిక్ టన్నుల ఉల్లి పంటను తీయడం వల్ల ధర పడిపోయిందన్నారు. మిర్చి, కోకో, మామిడి నల్ల బెర్లీ, తదితర వాణిజ్య పంటల విషయంలోనూ ప్రభుత్వం కనీస మద్దతు ధరను ప్రకటించి, రైతులను ఆదుకుందన్నారు.

సంతబొమ్మాళిలో 88.7 మిల్లీమీటర్ల వర్షం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని పలుచోట్ల మంగళవారం నమోదైన వర్షపాతాలను విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్‌జైన్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళిలో మంగళవారం సాయంత్రం 5 గంటలకు 88.7 మిల్లీమీటర్లు, వజ్రపుకొత్తూరులో 80.7 మిల్లీమీటర్లు, పలాసలో 70.5, రావివలసలో 56.5, మదనపురంలో 53.5, హరిపురంలో 53 చొప్పున వర్షపాతాలు నమోదైనట్లు పేర్కొన్నారు.

అలాగే భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 41.3 అడుగులు ఉందని, ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో 9.72 లక్షల క్యూసెక్కులు ఉందని, మొదటి ప్రమాద హెచ్చరిక ఉపసంహరించినట్లు తెలిపారు. ప్రకాశం బ్యారేజీ వద్ద సాయంత్రానికి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో 3,52,772 క్యూసెక్కులు ఉందన్నారు.

మెగా డిఎస్‌సిలో అన్యాయం చేస్తారా ?

- ఏజెన్సీ పోస్టుల నియామక పత్రాలు ఆపుతూ ఉత్తర్వులివ్వండి
- పాడేరు ఐటిడిఎను ముట్టడించిన ఆదివాసీ నిరుద్యోగులు

ప్రజాశక్తి - పాడేరు టౌన్ (అల్లూరి జిల్లా)

మెగా డిఎస్‌సి 2025తో ఆదివాసీలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఆదివాసీ నిరుద్యోగుల సంఘం, ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఐటిడిఎ కార్యాలయాన్ని ఆదివాసీ నిరుద్యోగులు ముట్టడించారు. జిఒ 3 రిజర్వేషన్ ప్రత్యామ్నాయంపై సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ తక్షణం ఇవ్వాలని నినదించారు. తొలుత వారంతా మోదకొండమ్మ ఆలయ ప్రాంగణం నుంచి ర్యాలీగా ఐటిడిఎ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. గేటు తోసుకుంటూ లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులకూ, ఆందోళనకారులకూ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఐడిడిఎ ప్రధాన రహదారిపై బైఠాయించి మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి ఎనిమిది వరకు ధర్నా నిర్వహించారు. సిఐ దీనబంధు కలుగజేసుకొని డిఎస్‌పి షేక్ షహబాజ్ అహమ్మద్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్‌ను ధర్నా వద్దకు తీసుకొచ్చి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఆందోళనకారులు అంగీకరించలేదు. తమ డిమాండ్లను నెరవేర్చాల్సిందేనని పట్టుబట్టారు. ఆందోళననుద్దేశించి ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స మాట్లాడుతూ.. మెగా డిఎస్‌సి 2025లోని ఏజెన్సీ పోస్టుల నియామక పత్రాలు ఆపుతూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జిఒ 3 రిజర్వేషన్ పునరుద్ధరిస్తామని ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా మెగా డిఎస్‌సి 2025 నిర్వహించడంతో ఆదివాసీలకు తీరని అన్యాయం జరిగిందని తెలిపారు. ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ ధర్మన్న పడాల్, ఆదివాసీ యువత, నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. త్వరలో భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని నిరుద్యోగులు తెలిపారు.

పాడేరు ఐటిడిఎ గేటు ఎదుట రోడ్డుపై బైఠాయించిన ఆదివాసీ నిరుద్యోగులు

ఉంగటూరులో బారులు తీరిన రైతులు

అరకొరగా యూరియా

- ఆందోళనకు దిగిన రైతులు

ప్రజాశక్తి - ఉంగటూరు, గన్నవరం

యూరియా కోసం కృష్ణా జిల్లా ఉంగుటూరు, గన్నవరంలో రైతులు ఆందోళనకు దిగారు. వారాలపాటు గ్రోమోర్, ప్రాథమిక వ్యవసాయ సొసైటీలకు తిరుగుతున్నా బస్తాలు చిక్కడం లేదని, వచ్చిన అరకొర సరుకుతో ఎన్ని రోజుల పాటు తిప్పుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉంగటూరులో గ్రోమోర్ దుకాణానికి 450 బస్తాలు వచ్చాయన్న విషయం తెలుసుకున్న రైతులు ఉదయం ఏడు గంటల నుంచి దుకాణం వద్ద బారులు తీరారు. ఆధార్ కార్డు ఆధారంగా ఒక్కొక్క రైతుకు రెండు బస్తాల చొప్పున అధికారులు విక్రయించారు. సగం మంది రైతులకు కూడా యూరియా దక్కకపోవడంతో రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టివి లక్ష్మణస్వామి మాట్లాడుతూ.. సబ్సిడీ నుంచి తప్పుకునేందుకే యూరియాకు బదులు కేంద్రం నానో యూరియాను రైతులకు అంటగడుతోందని విమర్శించారు. విషయం తెలుసుకున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఎస్‌పి బంగారురాజు అక్కడికి చేరుకుని అధికారులతో మాట్లాడారు. యూరియా విక్రయించేటప్పుడు భూమికి సంబంధించిన ఆధారాలు రైతుల నుంచి తీసుకోవాలని, భూమి ఆధారంగా కుటుంబంలో ఒకరికి మాత్రమే యూరియా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. కౌలు రైతు అజ్మీరా వెంకటేశ్వరరావు జోక్యం చేసుకుని మండలంలో నూటికి 90 శాతం మంది కౌలు రైతులు ఉన్నారని, భూ యజమానులు ఇతర రాష్ట్రాల్లో, దేశాలలో ఉంటున్నారని వారి నుండి కౌలు రైతులకు ఏ విధమైన అనుమతులు లేకపోవడంతో ఎరువుల కొనుగోలు సందర్భంగా ఆధార్ కార్డు తప్ప మరే విధమైన గుర్తింపు ఉండటం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కౌలు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. మండల వ్యవసాయ శాఖాధికారి జి.రమేష్ మాట్లాడుతూ.. రైతులు ఆందోళన చెందవద్దని, నాలుగైదు రోజులలో స్టాక్ వస్తుందని చెప్పారు.

గన్నవరం మండలం వీరపనేనిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వద్దకు వీరపనేనిగూడెం, తెంపల్లి, కొత్తగూడెం, మెట్లపల్లి గ్రామాలకు చెందిన రైతులు చేరుకున్నారు. 400 బస్తాలు మాత్రమే సొసైటీకి రావడంతో రైతులు ఆందోళనకు దిగారు. నెల రోజులుగా యూరియా కోసం ఎదురు చూస్తుంటే అరకొరగా యూరియా తీసుకువచ్చి మమ్మల్ని ఇబ్బంది పెడతారా అంటూ ఆగ్రహించారు.

విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యం

- మంత్రి గొట్టిపాటి రవి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ ప్రమాదాల శాశ్వత నివారణే లక్ష్యంగా పనిచేయాలని ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులకు ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ ప్రమాదాలపై సచివాలయంలోని తన కార్యాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతియేటా ప్రమాదాల సంఖ్య తగ్గించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రమాదాలు జరిగిన తరువాత బాధితులకు కేవలం నష్టపరిహారం చెల్లించడమే సమాధానం కాదని, జరగకుండా నివారించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నివారణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం అవసరమన్నారు. ఎఐ ఆధారంగా ప్రమాదాలను తగ్గించే దిశగా కసరత్తు చేయాలని ఆదేశించారు. నివారణకు తీసుకుంటున్న చర్యలపై డిస్కంలకు ప్రతి త్రైమాసికానికి సమగ్ర నివేదిక పంపాలని ఆదేశించారు. విద్యుత్‌శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 1912ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రమాదాలపై ప్రజలకు అవగాహన పెంచేందుకు సోషల్ మీడియా వేదికలను ఉపయోగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు నిల్వలు సమకూర్చుకోండి

విద్యుదుత్పత్తి స్థిరత్వం కోసం ముందుగానే తగిన బొగ్గు నిల్వలు సమకూర్చుకోవాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. జెన్‌కోపై సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. గృహ పారిశ్రామిక అవసరాలకు తగినట్లుగా విద్యుత్ ఉత్పత్తి కొనసాగాలని, జెన్‌కో ప్లాంట్లలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్‌టిపిఎస్ స్టేజ్-5, ఆర్‌టిపిపి స్టేజ్-4 విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బొగ్గు సరఫరాదారులతో సమన్వయం చేసుకుని రైల్వే కనెక్టివిటీని పెంచాలని సూచించారు. బొగ్గు హ్యాండ్లింగ్ సిస్టమ్స్‌ను మెరుగుపరచాలని ఆదేశించారు. మూడు థర్మల్ ప్లాంట్లలో విద్యుదుత్పత్తి, రోజువారీ విద్యుత్ కొనుగోళ్లపై మంత్రి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు, డైరెక్టర్లు ఎం సుజయ్ కుమార్, పి అశోక్ కుమార్ రెడ్డి, వి ఉష, ఎపిపిడిసిఎల్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ జాగిలాల సంరక్షణకు ప్రాధాన్యత

- హోంమంత్రి అనిత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలీస్ జాగిలాలకు ఆధునిక శిక్షణతోపాటు వాటి సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మత్తు పదార్థాల గుర్తింపులో శిక్షణ పొందిన స్లీపర్ డాగ్స్ పనితీరు అద్భుతంగా ఉందన్నారు. మంగళగిరి 6వ బెటాలియన్‌లో మంగళవారం 22వ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ.. జాగిలాల క్రమశిక్షణ, ప్రదర్శన తనను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. అవసరాలకు అనుగుణంగా మరిన్ని జాగిలాలకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. 18 జాగిలాలకు ఆధునిక పద్ధతుల్లో నార్కోటిక్ విభాగంలో శిక్షణ ఇచ్చామన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారి జాగిలాలకు డ్యూయల్ ట్రేడ్ ట్రైనింగ్ (ఒకే జాగిలం రెండు విభాగాల్లో శిక్షణ) ప్రవేశపెట్టిన నిఘా విభాగాధిపతి మహేష్‌చంద్ర లడ్డా, మరో ఐపిఎస్ అధికారి ఆరిఫ్‌ను హోంమంత్రి అభినందించారు. డాగ్ హ్యాండ్లెర్స్‌ను ప్రోత్సహించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించనున్నట్లు వెల్లడించారు.

డిజిపి హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ.. 'ఒకే శునకం రెండు పనులు' అనే విధానం సామర్థ్యాన్ని అనేక రెట్లు పెంచుతుందన్నారు. జాగిలాలకు శిక్షణలో భాగంగా మరింత ఆధునీకరించే క్రమంలో 'సూడో సెంట్స్'ను కూడా ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. మనకేనైన్ శిక్షణ కేంద్రాన్ని విస్తరించాల్సిన అవసరాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హోంశాఖ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి మరో 53వేల మెట్రిక్ టన్నుల యూరియా : వ్యవసాయశాఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రానికి మరో 53వేల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినట్లు వ్యవసాయశాఖ వెల్లడించింది. ఈ యూరియా కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం పోర్టులకు నౌకల ద్వారా చేరుకుందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. యూరియా, డిఎపి, కాంప్లెక్స్ ఎరువుల విక్రయాలు ఈ ఏడాది గణనీయంగా పెరిగాయని తెలిపింది. కాకినాడ పోర్టుకు 17,154 మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం పోర్టుకు 9,200 మెట్రిక్ టన్నులు, గంగవరం పోర్టుకు 26,547 మెట్రిక్ టన్నులు యూరియా చేరుకుందని వెల్లడించింది. ఈ మొత్తంతో పాటు గత 10 రోజుల్లో 22 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరగా, వచ్చే 10 రోజుల్లో మరో 30 వేల మెట్రిక్ టన్నులు రానున్నట్లు తెలిపింది. దీంతో ఎరువుల సమస్య తలెత్తే అవకాశం లేదంది. ఖరీఫ్ సీజన్‌లో 5.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా అయినట్లు ప్రకటించింది. రానున్న రబీ సీజన్‌కు మరో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ప్రభుత్వం సిద్ధం చేస్తుందని తెలిపింది. ఈ సీజన్‌లో మార్క్‌ఫెడ్ 2.72 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేసిందని చెప్పింది. గతేడాది ఈ మొత్తం 1.20 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉందని వెల్లడించింది. గతంతో పోలిస్తే ఇది 78 శాతం అధికమని వ్యవసాయశాఖ పేర్కొంది.

కౌంటర్ దాఖలుకు గడువు

- మండలి ఛైర్మన్ తరపున న్యాయవాది

ప్రజాశక్తి-అమరావతి

తన పదవికి చేసిన రాజీనామాను మండలి ఛైర్మన్ ఆమోదించేలా ఉత్తర్వులివ్వాలంటూ ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్ దాఖలుకు గడువు కావాలని మండలి ఛైర్మన్ తరపు న్యాయవాది కోరారు. దీనిపై పిటిషనర్ న్యాయవాది స్పందిస్తూ, గత విచారణలో కూడా మండలి ఛైర్మన్, కార్యదర్శి తరపున స్టాండింగ్ కౌన్సిల్ హాజరయ్యారన్నారని గుర్తుచేశారు. కేసు విచారణ ఆలస్యం అయ్యేలా చేస్తున్నారని పేర్కొన్నారు. పిటిషనర్ రాజీనామా లేఖను పరిగణనలోకి తీసుకొని తగిన ఉత్తర్వులివ్వాలంటూ అనుబంధ పిటిషన్ వేశామన్నారు. విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తూ జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

వైద్యారోగ్యశాఖలో ఉద్యోగోన్నతులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 3 ప్రభుత్వ వైద్య కళాశాలలకు కొత్త ప్రిన్సిపల్స్‌ను, 4 బోధనాస్పత్రులకు సూపరింటెండెంట్లను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మొవ్వ తిరుమల కృష్ణబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్ర మెడికల్ కాళాశాల ప్రొఫెసర్ జె కిషోర్‌కు ఉద్యోగోన్నతి కల్పించి పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్ సూపరింటెండెంటుగా, ఆంధ్ర మెడికల్ కాళాశాల ప్రొఫెసర్ జి సౌమినిని మచిలీపట్నం జిజిహెచ్ సూపరింటెండెంటుగా, కెఎంసి కర్నూలు ఆర్థోపెడిక్స్ ప్రొఫెసర్ కె వెంకటేశ్వర్లును కర్నూలు జిజిహెచ్ సూపరింటెండెంటుగా, ఎస్‌పిఎం-ఆర్‌సిఎం కాకినాడ ప్రొఫెసర్ బి దేవి మాదవిని విజయనగరం వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా, ఎస్‌ఎంసి విజయవాడ ప్రొఫెసర్ విజయశ్రీని అనంతపురం వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విజయనగరం జిజిహెచ్ సూపరింటెండెంటు ఎస్ అప్పలనాయుడును శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా, పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్ సూపరింటెండెంటుగా ఉన్న అల్లు పద్మజను విజయనగరం జిజిహెచ్ సూపరింటెండెంటుగా బదిలీ చేశారు. జిఎంసి అనంతపురం అనస్తీషియా ప్రొఫెసర్ కెఎల్ సుబ్రమణ్యంను అనంతపురం జిజిహెచ్ సూపరింటెండెంటుగా, ఎసిఎస్‌ఆర్ జిఎంసి నెల్లూరు బయో కెమెస్ట్రీ ప్రొఫెసర్ కె మాదవిని నెల్లూరు జిజిహెచ్ సూపరింటెండెంటుగా నియమిస్తూ మరో ఉత్తర్వులు జారీ చేశారు.

పెంద్ర లక్ష్మి(ఫైల్)

పెంద్ర కుమారి (ఫైల్)

కాలువలో జారి వదిన, మరదలు మృతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం(కాకినాడ జిల్లా)

ఏలేరు కాలవలో ప్రమాదవశాత్తు మునిగిపోయి వదిన, మరదలు మృతి చెందారు. ఈ ఘటన కాకినాడ జిల్లా ఏలేశ్వరం శివారు మందులు కాలనీ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. ఏలేశ్వరం ఎస్ఐ ఎన్ రామలింగేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు... ఏలేశ్వరంలోని మందుల పేటకు చెందిన పెంద్ర లక్ష్మి (36), ఆమె చిన్న మావయ్య కుమార్తె పెంద్ర కుమారి (12) పుల్లలు ఏరుకునేందుకు ఏలేరు కాలువ గట్టుకు వెళ్లారు. ఈ నేపథ్యంలో మంచినీళ్లు తాగేందుకు కుమారి ఏలేరు కాలువలోకి దిగారు. ప్రమాదవశాత్తూ కాలుజారి కాలువలో పడిపోయారు. కుమారిని రక్షించేందుకు లక్ష్మి ప్రయత్నించగా ఆమె కూడా మునిగిపోయారు. గమనించిన స్థానికులు కాలువలో గాలింపు చేపట్టి ఇరువురి మృతదేహాలను వెలికితీశారు. లక్ష్మి భర్త అప్పన్న పాత సామన్లు, ప్లాస్టిక్ బాటిళ్లు ఏరుకుని కుటుంబాన్ని పోషిస్తున్నారు. కుమారి తండ్రి పాస్టిక్ వస్తువులను ఇంటింటా తిరిగి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఏలేశ్వరం ఆస్పత్రికి తరలించామని ఎస్ఐ తెలిపారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆస్పత్రికి చేరుకుని మృతదేహాలను పరిశీలించి, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

రాజధాని ప్రాజెక్టులకు ఎస్‌పివి

- అర్బన్ డిజైన్ గైడ్‌లైన్స్‌కు ఆమోదం
- సిఎం ఆధ్వర్యంలో సిఆర్‌డిఎ 52వ అథారిటీ నిర్ణయం
- పూలింగు ఇవ్వని 1800 ఎకరాలు సేకరిస్తాం : నారాయణ

సమావేశంలో పాల్గొన్న మున్సిపల్, సిఆర్‌డిఎ అధికారులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధానిలో చేపట్టబోయే నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సిఎం క్యాంపు కార్యాలయంలో సిఆర్‌డిఎ అథారిటీ 52వ సమావేశం మంగళవారం జరిగింది. ఏడు అంశాలను ఆమోదించారు. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటును ఆమోదించారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జి, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్, రోప్‌వే, ఇన్నర్ రింగురోడ్డు వంటి ప్రాజెక్టులకు ఎస్‌పివి దోహదపడుతుందని వివరించారు. దీని పరిధిలోకే బయో డిజైన్ ప్రాజెక్టులను తీసుకురావాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. స్పోర్ట్స్‌సిటీ తరహాలో హెల్త్ సిటీ కూడా అమరావతిలో ఏర్పాటు కానుందని, దాని పరిధిలో బయోడిజైన్ ప్రాజెక్టుల్లో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్ధంగా ఉన్నాయని సిఎం వివరించారు. ఎస్‌పివి పరిధిలో ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తయ్యే వరకూ ఎస్‌పివినే బాధ్యత వహించనుంది.

మౌలిక సదుపాయాలపై ఫోకస్

అమరావతిలో ప్రభుత్వ సదుపాయాల కోసం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన టెండర్లకు ఆమోదం తెలిపారు. అమరావతి గవర్నమెంటు కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్‌పాత్‌లు నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలవుతాయని తెలిపారు. అలాగే అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్‌లైన్స్‌కు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదం లభించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని, అమరావతి నగరం మొత్తంగా ఆకర్షణీయంగా కనిపించేలా ఉండాలని చంద్రబాబు సూచించారు. పనులకు సంబంధించిన సిబ్బందిని డిప్యూటేషన్, ఆన్‌డ్యూటీలో తీసుకోవాలని సిఎం సూచించారు.

కన్వెన్షన్ సెంటర్లకు భూములు

అమరావతి పరిధిలో కన్వెన్షన్ సెంటర్లకు ప్రముఖ హోటళ్లు ముందుకు వచ్చాయని, వాటికి భూములు కేటాయించాలని ప్రతిపాదించగా అథారిటీ ఆమోదించింది. భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంపై ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కృష్ణా నదిలో ద్వీపాలను అభివృద్ధి చేసి టూరిజాన్ని ఆకర్షించేలా చూడాలని సిఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, మున్సిపల్, సిఆర్‌డిఎ అధికారులు పాల్గొన్నారు.

1,800 ఎకరాలు సేకరిస్తాం : నారాయణ

అమరావతిలో 1800 ఎకరాలు ఇంకా పూలింగుకు రావాల్సి ఉందని భూములివ్వని అతి కొద్దిమంది రైతులు భూములివ్వాలని, లేనిపక్షంలో సేకరణ చేపడతామని మంత్రి నారాయణ తెలిపారు. సేకరణ బాధ్యతను సిఆర్‌డిఎ కమిషనర్‌కు అప్పగించినట్లు పేర్కొన్నారు.

నెలాఖరులోపు సిఆర్‌డిఎ భవనం ప్రారంభం

రాయపూడిలో మూడు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో సిఆర్‌డిఎ కార్యాలయాలన్ని నిర్మించామని, ఈ నెలాఖరులోపు ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. అథారిటీ సమావేశం అనంతరం ఆయన నేరుగా రాయపూడిలో కార్యాలయం వద్దకు చేరుకుని పరిశీలించారు. 2014-19 మధ్యలోనే భవనం పూర్తయిందని, గత ప్రభుత్వం నిలిపేసిందని పేర్కొన్నారు. మున్సిపల్ శాఖలోని అన్ని డిపార్టుమెంట్లు ఈ భవనంలోకి వస్తాయని వివరించారు.

గుత్తి ఆర్అండ్‌బి వద్ద రైతుసంఘం నాయకులతో మాట్లాడుతున్న ఎస్ఐ

'అరగంటలో పోకపోతే తంతా'..!

- నోరుపారేసుకున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు
- రైతు సంఘం నాయకులపై బూతుపురాణం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

'అరగంటలో అక్కడి నుంచి పోకపోతే వచ్చి తంతా' అంటూ ఎపి రైతు సంఘం నాయకులపై గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నోరుపారేసుకున్నారు. సోలార్ భూ నిర్వాసిత ప్రాంతాల్లో పరిశీలనకు వెళ్లిన ఎపి రైతు సంఘం నాయకులపై ఫోన్‌లో బూతుపురాణం అందుకున్నారు. అనంతపురం జిల్లా గుత్తిలో మంగళవారం ఈ ఘటన చోటు చేసుకుంది. అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గంలోని గుత్తి, పామిడి మండలాల పరిధిలోని ఐదు గ్రామాల్లో సోలార్, విండ్ పవర్ ప్లాంట్లను రెన్యూ విక్రమ్ అనే సంస్థ ఏర్పాటు చేస్తోంది. దీనికి లీజు పద్ధతిలో దళారుల చేత అధికార పార్టీ నేతలు బెదిరింపులతో భూ సేకరణ సాగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో భూములను పరిశీలించేందుకు ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా, మండల నాయకులు బేతేపల్లి గ్రామాల్లో పర్యటనకు వెళ్లారు. అక్కడకు వెళ్లిన గుంతకల్లు ఎమ్మెల్యే అనుచరుడు.. ఫోన్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతారంటూ పర్యటనలో ఉన్న ప్రభాకర్‌రెడ్డికి ఫోన్ ఇచ్చారు. ప్రభాకర్‌రెడ్డి ఫోన్ తీసుకోగానే 'మీకేమి పనిరా అక్కడ.. అసలు మీరెవరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము రైతు సంఘం నాయకులమని చెబుతున్నా వినకుండా ఏమి.. పనిలేదా.. అక్కడి నుంచి పోకపోతే వచ్చి తంతానంటూ బెదిరింపులకు దిగారు. అనంతరం గుత్తిలో రైతుసంఘం నాయకులు ఇదే అంశంపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఇటువంటి బెదిరింపులకు రైతు సంఘం భయపడదని స్పష్టం చేశారు. దీటుగా ఎదుర్కొంటామని తేల్చిచెప్పారు. అక్కడికి టిడిపి నాయకులు చేరుకొని రైతు సంఘం నాయకులను వెళ్లిపొమ్మని హుకుం జారీ చేశారు. నాయకులు తాము వెళ్లబోమని, రైతులకు నష్టం జరిగే విధంగా భూసేకరణ ఉంటోందని చెప్పారు. ఇంతలోనే మీడియా ప్రతినిధులు అక్కడికి చేరుకోవడంతో ఎమ్మెల్యే అనుచరులు అక్కడ నుంచి జారుకున్నారు. స్థానిక ఎస్ఐ అక్కడికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే తీరును సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగమణి, నాగేంద్రకుమార్, వ్యకాస జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య ఖండించారు. ప్రజాప్రతినిధులు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు.

గతంలో విలేకరులకు ఇదే రకమైన బెదిరింపులు

గుంతకల్లు ఎమ్మెల్యే జయరాం తీరు గతంలోనూ వివాదాస్పదమే అయింది. ఎవరైనా విలేకరులు తమ గురించి రాస్తే రైలు పట్టాలపై పడుకోబెడతామంటూ అధికారుల సమక్షంలోనే బెదిరింపులకు దిగారు. ఇసుకలో జరుగుతున్న అక్రమా లపై కథనాలు రాసిన వారికి ఇదే రకంగా బెదిరించినట్టు సమాచారం. ఇప్పుడు రైతు సంఘం నాయకులకు బెదిరింపులకు దిగడం పట్ల ప్రజా సంఘాలు తప్పుబడుతున్నాయి. ప్రజాప్రతినిధిగా ఉంటూ ఇవేమి పనులంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-తనకల్లు (సత్యసాయి)

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామస్తులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు... ముల్లవారిపల్లి గ్రామానికి చెందిన రైతు మేకల భీమన్న (48) తనకున్న నాలుగు ఎకరాల పొలంలో వర్షాధార పంటలు సాగు చేసేవారు. పంట సాగు నిమిత్తం దాదాపు రూ.18 లక్షల వరకు అప్పులు చేశారు. గత ఐదేళ్లుగా వర్షాభావం ఇతర కారణాలతో పంటలు చేతికందలేదు. వడ్డీలకు అప్పుల భారం అధికమవ్వడం, పంటలు దక్కకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యేవారు. ఈ క్రమంలో సోమవారం ఇంటి నుంచి వెళ్లిపోయి గ్రామ శివారులో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ కిచెన్‌లు

- విద్య, ఐటి శాఖ మంత్రి లోకేష్

స్మార్ట్ కిచెన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి లోకేష్

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె/కడప అర్బన్

స్మార్ట్ కిచెన్‌ను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని విద్య, ఐటి శాఖ మంత్రి లోకేష్ తెలిపారు. దేశంలోనే తొలిసారిగా కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె ఎంపిపి పాఠశాల ఆవరణలో రూ. రెండు కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ అడ్వాన్స్‌డ్ స్మార్ట్ కిచెన్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. కమలాపురం 2, జమ్మలమడుగు 2, కడపలో 1 స్మార్ట్ కిచెన్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ఈ ఐదు స్మార్ట్ కిచెన్ల ద్వారా 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు 13 ప్రత్యేక వాహనాల్లో ఆహారాన్ని పంపిస్తారని వివరించారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో సోలార్ పవర్‌తో పనిచేసే ఇ-స్మార్ట్ కిచెన్‌లో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తారని, మెరుగైన నాణ్యత కోసం ఇక్కడ ప్రత్యేకంగా ఆర్ఓఆర్ ప్లాంటును ఏర్పాటు చేశామని తెలిపారు.

అనంతరం స్థానిక విద్యార్థులతో ఆయన ముచ్చటిస్తూ విద్యార్థుల లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవితమ్మ, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, కమలాపురం, కడప ఎమ్మెల్యేలు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, మాధవి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు పెండ్లిమర్రి మండలంలోని పగడాలుపల్లెలో ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పురుషులు వసతి గృహాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. రూసా 2.0 నిధులతో రూ.12 కోట్లతో నూతన భవన నిర్మాణాలు చేపట్టామని ఆయన తెలిపారు. రూ.10.5 కోట్లతో వైవియు భవనాలకు మంత్రి శంకుస్థాపన చేశారు.

రాజధానిలో జపాన్ బృందం పర్యటన

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

జపాన్‌కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ టోక్యో ప్రతినిధుల బృందం రాజధాని అమరావతిలో మంగళవారం పర్యటించింది. తుళ్లూరు - పెదపరిమి మధ్య ఉన్న పత్తి పంటను పరిశీలించిన ఈ బృందానికి పత్తి సాగు విధానం, పంట ఉత్పత్తి తదితర అంశాలపై సిఆర్‌డిఎ అడిషనల్ కమిషనర్ సాయి సూర్య ప్రవీణ్ చంద్ వివరాలు అందించారు. ఈ సందర్భంగా జపాన్ బృందం అమరావతి పరిసర ప్రాంతాల్లోని భూసార పరిస్థితులు, సాగునీటి సౌకర్యాలు, పంటల దిగుబడులపై ప్రత్యేకంగా వివరాలు సేకరించింది. పత్తి సాగు పద్ధతుల గురించి తెలుసుకుంది. రాజధానిలోని ఎస్ఆర్ఎం, విట్ యూనివర్సిటీలను కూడా ఈ బృందం సందర్శించింది. విద్య, వ్యవసాయ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలను పరిశీలించేందుకు ఈ పర్యటన కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఈ బృందంలో టోక్యో వర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ యోషియుకి కజాయో, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అండ్ ప్రొఫెసర్ హయాషి కయోరి, ప్రాజెక్టు స్పెషలిస్ట్ జేమ్స్ ఫెగాన్ ఉన్నారు.

పత్తి పొలాల వద్ద మ్యాప్‌లను పరిశీలిస్తున్న జపాన్ బందం

వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి

నివాళులర్పిస్తున్న వైఎస్.షర్మిల

వైఎస్ఆర్‌కు జగన్, షర్మిల వేర్వేరుగా నివాళి

ప్రజాశక్తి - వేంపల్లె (వైఎస్ఆర్ కడప జిల్లా)

వైఎస్ఆర్ కడప జిల్లా వేంపల్లె మండలం ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలోని వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల వేర్వేరుగా నివాళులర్పించారు. రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా జగన్ తన సతీమణి భారతి, తల్లి విజయమ్మతో కలిసి వైఎస్ఆర్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తమ తండ్రి వైఎస్ఆర్‌కు నివాళులర్పించేందుకు మూడు రోజుల పర్యటనలో భాగంగా జగన్ పులివెందులకు వచ్చారు. వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన అనంతరం ఇడుపులపాయ నుంచి లింగాలలో గంగమ్మకుంటకు జలహారతి ఇచ్చేందుకు వెళ్లారు.

జగన్ ఇడుపులపాయ నుంచి వెళ్లిన తర్వాత పిసిసి అధ్యక్షులు షర్మిల తన తండ్రికి నివాళులర్పించేందుకు తల్లి విజయమ్మ, కుమార్తె అంజలి, కుమారుడు రాజారెడ్డి, కోడలు అట్లూరి ప్రియాతో కలిసి ఘాట్ వద్దకు చేరుకున్నారు. గంటపాటు అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వైఎస్ఆర్ సమాధికి, వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా షర్మిల విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు వైఎస్ఆర్‌ను గుండెల్లో చిరకాలం పెట్టుకుని ఆరాధిస్తున్నారన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు.

రైతులకు కూలి ఖర్చులు రావడం లేదు : జగన్

చంద్రబాబు పాలనలో రైతులు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించకపోవడంతో కూలి ఖర్చులు కూడా రావడం లేదని, ప్రభుత్వమే రైతుల వద్ద నుంచి ఉల్లి కొనుగోలు చేయాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కోరారు. మంగళవారం వేంపల్లె మండలం తాళ్లపల్లెలో బైపిరెడ్డి, జయరామిరెడ్డి అనే రైతులు వారి పంట పొలాల్లో సాగు చేసిన ఉల్లి పంటను జగన్ పరిశీలించారు.

పంటల సాగుపై రైతులతో మాట్లాడారు. చీనీ, అరటి, నిమ్మతో పాటు ఆయా పంటలు సాగు చేసిన రైతులందరూ గిట్టుబాటు ధర లేక నష్టాలపాలవుతున్నట్లు జగన్ ముందు వాపోయారు. అనంతరం జగన్ విలేకరులతో మాట్లాడుతూ రైతులకు కూలి ఖర్చులు కూడా రావడం లేదని, రైతులతో ఈ ప్రభుత్వం ఆడుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమీషన్ల కోసం ప్రభుత్వం బ్లాక్ మార్కెట్‌ను ప్రోత్సహిస్తోందని విమర్శించారు. తమ హయాంలో ఏనాడూ ఎరువులను బ్లాక్‌లో అమ్మలేదన్నారు. లింగాల మండలంలోని గంగమ్మకుంటకు సిబిఆర్ రిజర్వాయర్ ఎత్తిపోతల పథకం ద్వారా నీరు నింపడంతో మాజీ సిఎం జగన్ జలహారతి ఇచ్చారు.

ముగ్గురు కమిషన్ ఛైర్మన్లకు కేబినెట్ హోదా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ముగ్గురు కమిషన్ ఛైర్మన్లకు ప్రభుత్వం కేబినెట్ ర్యాంకు హోదా కల్పించింది. ఈ మేరకు మంగళవారం జిఓ ఎంఎస్ నెంబరు 102ను విడుదల చేసింది. కేబినెట్ హోదా కల్పించిన ఛైర్మన్లలో ఎపి ప్రెస్ అకాడమీ, స్టేట్ మహిళా కమిషన్, ఎపి స్టేట్ ఎస్‌సి కమిషన్ ఛైర్మన్లు ఉన్నారు. ఇప్పటి నుంచి ఈ ముగ్గురికీ కేబినెట్ హోదాకు సంబంధించిన అన్ని రకాల సౌకర్యాలతోపాటు అలవెన్స్‌లు వర్తిస్తాయని జిఓలో పేర్కొంది.

వాహనం ఢీకొని పునుగు పిల్లి మృతి

తిరుమల:తిరుమల రెండో ఘాట్ రోడ్డులో మంగళవారం పునుగుపిల్లి మరణించింది. ఎనిమిదో కిలోమీటరు హరిణి సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో పునుగు పిల్లి మృతి చెందినట్లు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. అంతరించిపోతున్న అరుదైన జంతువులలో పునుగుపిల్లి ఒకటి అని తెలిపారు.

పి4కు సహకరిస్తే ఆదాయ పన్ను రాయితీ

- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పి-4 కార్యక్రమానికి సహకరించే మార్గదర్శకులకు ఆధాయపు పన్ను రాయితీ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. విరాళాలకు వర్తింపచేసే 80జి సెక్షన్ను ఈ పథకానికి కూడా వర్తింపచేయాలని నిర్ణయించింది. పి-4 అమలు చేసే విభాగాన్ని కూడా రిజిస్టర్ చేయడం వల్ల బంగారు కుటుంబాలకు సాయం చేసేందుకు ముందుకొచ్చే వారికి కూడా ఈ సెక్షన్ వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఈ సెక్షన్ ద్వారా విరాళాలు అందించే వారు చెక్కులు, డ్రాఫ్ట్‌లతోపాటు నేరుగా నగదును కూడా అందించి, వాటిపై పి-4 నిర్వాహక సంస్థ ఇచ్చే రసీదులను ఆదాయపు పన్ను శాఖకు ఇవ్వడం ద్వారా 80జి సౌకర్యాన్ని పొందవచ్చు. అయితే నగదు రూపంలో సాయం అందించేవారు కనిష్టంగా రెండు వేల రూపాయలను అందించాల్సి ఉంటుంది. ఇక సాయం చేసే వారికి 80 జి ద్వారా 50 నుంచి 100 శాతం వరకు ఆదాయపు పన్ను రాయితీ లభిస్తుంది. పి4 కింద ముందుకొచ్చే మార్గదర్శులను మరింతగా ఆకర్షించేందుకు ఆదాయపు పన్ను రాయితీ తాయిలాన్ని కూడా ప్రకటించినట్లు సమాచారం.

అయినా... అంతంతమాత్రమే...!

ఈ నిర్ణయం తీసుకోవడంతో పాటు, మార్గదర్శకులుగా గతంలోనే గుర్తించిన పలువురికి ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం ఇప్పటికే తెలియచేసినట్లు సమాచారం. అయినా, ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదని అధికారులు చెబుతున్నారు. 20 లక్షల కుటుంబాలను ఆదుకోవాలంటే ప్రభుత్వ అంచనా మేరకు కనీసం 10 లక్షల మంది మార్గదర్శులు కావాలన్నది ప్రభుత్వ అంచనా! ఇప్పటి వరకు వీరిలో సగం మంది కూడా సమకూరలేదని ఒక అధికారి చెప్పారు. ఈ నేపథ్యంలో మరిన్ని ప్రోత్సాహకాలను ప్రకటించే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిసింది.

నేటి నుంచి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం

పన్ను శ్లాబులే ప్రధాన ఎజెండా

న్యూఢిల్లీ : జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం నేటి నుంచి ప్రారంభం కానుంది. న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సెప్టెంబర్ 3, 4 తేదీల్లో జరగనుంది. ఈ 56వ జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో పన్నుల శ్లాబుల కుదింపునపై ప్రధానంగా చర్చ జరగనుంది. దీనికి రాష్ట్ర ఆర్థిక మంత్రులు, కేంద్ర, రాష్ట్ర అధికారులు హాజరు కానున్నారు. తొలి రోజు రాష్ట్రాలు, కేంద్ర అధికారులతో ప్రత్యేక సమావేశం ఉంటుందని సమాచారం. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. పన్ను శ్లాబులను తగ్గిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అమల్లో ఉన్న 5, 12, 18, 28 శ్లాబులను రెండు శ్లాబులకు పరిమితం చేయాలని కేంద్రం భావిస్తోంది. 5 శాతం, 12 శాతం శ్లాబులను మాత్రమే కొనసాగించాలని యోచిస్తోంది. ఆటోమొబైల్ రంగంలో వినియోగదారులు ధరల తగ్గింపు ఆశతో ఇప్పటికే కొనుగోళ్లను వాయిదా వేస్తున్నారు. ఫలితంగా ఆగస్టు చివరి రెండు వారాల్లో బుకింగ్‌లు 25 శాతం తగ్గాయి.

రాష్ట్రాల ఆందోళన..

తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు సహా పలు రాష్ట్రాలు రేషనలైజేషన్ వల్ల సంవత్సరానికి రూ.1.5-2 లక్షల కోట్ల రెవెన్యూ నష్టం రానుందని ఆందోళన వ్యక్తం చేస్తోన్నాయి. ఐదేళ్ల పాటు రెవెన్యూ రక్షణ కావాలని కోరుతున్నాయి. కేంద్రం కంపెన్సేషన్ సెస్‌ను కొత్త లెవీతో భర్తీ చేయాలని ప్రతిపాదిస్తున్నాయి.

భారత్‌లో టెస్లాకు నిరాశ..!

న్యూఢిల్లీ : అమెరికాకు చెందిన టెస్లా కంపెనీ భారత్‌లో ఆశించిన మేర ఆర్డర్లను పొందలేకపోయిందని సమాచారం. ఎలన్ మస్క్ ఆధ్వర్యంలోని ఈ కంపెనీకి ఇప్పటి వరకు 600 ఆర్డర్లు మాత్రమే వచ్చాయని రిపోర్టులు వస్తోన్నాయి. భారత్‌లో ఈ ఏడాది జులై మధ్యలో టెస్లా మోడల్ వై కార్‌ను 70,000 డాలర్లు (దాదాపు రూ.59 లక్షలు)కు విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనికి 600 కంటే కొంచెం ఎక్కువ ఆర్డర్లు మాత్రమే వచ్చాయని బ్లూమ్‌బెర్గ్ న్యూస్ రిపోర్ట్ చేసింది. ఇది కంపెనీ అంచనాల కంటే చాలా తక్కువ. ఈ సంవత్సరం 350-500 కార్లను షిప్ చేయాలని భావిస్తోంది. మొదటి బ్యాచ్ యూనిట్లు షాంగై నుంచి ఈ నెలలో ప్రారంభంలో రానున్నాయని తెలుస్తోంది. డెలివరీలు ముంబయి, ఢిల్లీ, పూణే, గురుగ్రామ్ నగరాలకు మాత్రమే పరిమితం చేసింది.

బంధన్ ఎంఎఫ్ నుంచి కొత్త ఫండ్

హైదరాబాద్ : బంధన్ మ్యూచువల్ ఫండ్ తొలిసారి సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్ అయినటువంటి బంధన్ బిఎస్ఇ ఇండియా సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ఈ ఓపెన్ ఎండెడ్ స్కీమ్ బిఎస్ఇ 500 ఇండెక్స్‌లోని 21 రంగాల్లోని అగ్రశ్రేణీ మూడేసి చొప్పున కంపెనీలపై దృష్టితో పని చేస్తుందని పేర్కొంది. ఈ కొత్త ఫండ్ సెప్టెంబర్ 3 నుండి 17 వరకు తెరిచి ఉంటుందని వెల్లడించింది.

నింగినంటిన బంగారం ధరలు

- 10 గ్రాములు రూ.1.06 లక్షలకు చేరిక

ముంబయి : భారత మార్కెట్‌లో బంగారం ధరలు ఆకాశాన్ని అంటాయి. దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో 10 గ్రాముల పసిడి ఏకంగా రూ.1,06,000 ఎగువన నమోదయ్యింది. అమెరికా అధిక టారిఫ్‌లకు తోడు డాలర్‌తో రూపాయి విలువ రికార్డ్ స్థాయిలో పతనం కావడం బంగారం ధరలకు ఆజ్యం పోస్తోంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.400 పెరిగి రూ.1,06,070కు చేరింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.1,05,200గా నమోదయ్యింది. గడిచిన ఏడు సెషన్లలో ఈ లోహం ధర ఏకంగా రూ.5,900 ఎగిసింది.

2024 డిసెంబర్ 31న రూ.78,950 వద్ద నమోదయిన బంగారం.. ప్రస్తుత ఏడాదిలో ఇప్పటి వరకు రూ.34.35 శాతం పెరిగింది. మంగళవారం కిలో వెండిపై రూ.100 పెరిగి రూ.1,26,100కి చేరింది. గడిచిన మూడు సెషన్లలో కిలో వెండిపై రూ.7,100 పెరగడం గమనార్హం. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు ఈ లోహం ధర ఏకంగా 40.58 శాతం ఎగిసింది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి 89,700గా పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్క ఔన్స్ పసిడి ధర 3,477.41 డాలర్లకు చేరింది. అమెరికా టారిఫ్‌ల అనిశ్చితి, ఫెడ్ స్వతంత్రతపై ఆందోళనలు, వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు, భౌగోళిక ఆందోళనలు బంగారు ధరలను పెంచాలని నిపుణులు భావిస్తున్నారు.

ఔషధాలపై 200 శాతం టారిఫ్‌లు

- ట్రంప్ యోచన

వాషింగ్టన్ : విదేశీ ఔషధాలపై 200 శాతం టారిఫ్‌లను విధించే యోచనలో ఉన్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో ఎదురైన ఔషధ లోటు సంక్షోభం నేపథ్యంలో దేశీయ ఔషధ ఉత్పత్తిని పెంచాలని భావిస్తున్నామన్నారు. ఇప్పటికే ఆటోమొబైల్స్, స్టీల్ వంటి వస్తువులపై విధించిన టారిఫ్‌లను ఔషధ రంగానికి విస్తరించే పనిలో ఉన్నారని స్పష్టమవుతోంది. చాలా ఔషధాలపై ఎలాంటి సుంకాలు లేకుండా ఇప్పటి వరకు అనుమతిస్తోంది. అయితే ఫార్మాపై సుంకాల పెంపు అమలుకు ఏడాది నుంచి ఏడాదిన్నర వరకు మినహాయింపు ఇచ్చే అవకాశం ఉంది. తద్వారా కంపెనీలు స్థానిక తయారీ, ఇతర ఏర్పాట్లపై దృష్టి సారించడానికి వీలుంటుంది. ఔషధాలపై 200 శాతం సుంకాల అమలు 2026 చివరి నుండి ప్రారంభం కావచ్చని అమెరికా వర్గాలు భావిస్తున్నాయి.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.
ZONAL OFFICE: 2nd Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail:bgrr-cpc@federalbank.co.in Ph:080-22074610/24/25

BGRR/Pvt Sale/2025-26 — **NOTICE FOR PRIVATE SALE OF GOLD** — 02/09/2025

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective branches on any date after 17-09-2025 as shown below:

Br. Gajuwaka: D.NO:10-3-3, Kailash Nagar,60 Feet Road, Old Gajuwaka, Vishakhapattanam-530 026, Ph: 0891-2709828 :- 16876800022233. Br. Visakhapatanam: D. No: 12-1-16, Naga Chambers, Waltair Main Road, Vishakhapatnam, AP- 530 002, Ph. No. 0891-2744377 :- 12356100494329. Br. Gosala: D. No. 8-149, RS No.33/2, Raja Gari layout, Kobbari Thota, Gosala Village, Penamaluru Mandal, Krishna District, Andhra Pradesh-521 151 Ph. No.: 0866 2822080 :- 22636400044629. Br. Vijayawada/Patamata: Door.No: 59-14-1/2, Below Sankar Netralaya Hospital, Myneni Centre, Patamata, Vijayawada- 520 010, Ph. No. 0866-24775442 :- 14606100284239,14606100284528,14606100285582.

Bangalore 02-09-2025 — Senior Vice President & Zonal Head

సంపాదకీయం

బహుళ ధ్రువ ప్రపంచం...

ఏకపక్ష విధానాలు ఇకపై సాగవని, బహుళ ధ్రువ ప్రపంచం దిశగా కలిసికట్టుగా సాగాలన్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) 25వ శిఖరాగ్ర సమావేశం సందేశం ముదావహం. ఏడేళ్ల అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడీ చైనా పర్యటన.. సరికొత్త ఆశలకు, అవకాశాలకు తెరలేపింది. చైనా, రష్యాలతో సంబంధాలను మరింత మెరుగుపరుచుకునేందుకు బాటలు వేసింది. ప్రపంచ దేశాలపై సుంకాలంటూ వాణిజ్య యుద్ధం మొదలుపెట్టిన ట్రంప్... రష్యా నుంచి చమురు కొనుగోలుపై నానాయాగీ చేస్తూ భారత్‌పై ప్రతీకార సుంకాలు విధించడం, చైనాతో కూడా ఈ విషయంలో తెగేదాకా లాగి... చివరకు వెనక్కితగ్గడం లాంటి అమెరికా ఏకపక్ష వైఖరులకు చెంపపెట్టు. ఆధిపత్య ధోరణులను విడనాడాలని, వివిధ దేశాల సార్వభౌమత్వాన్ని, హక్కులను పట్టించుకోకుండా ఏకపక్షంగా తీసుకునే చర్యలకు చెల్లుచీటీ పలకాలని తియాన్‌జిన్‌లో రెండు రోజులపాటు జరిగిన ఎస్‌సిఒ డిక్లరేషన్ పిలుపునివ్వడం సముచితం. ట్రంప్ పాక్‌ను ఆకాశానికెత్తుతుండగా... పాక్ సమక్షంలోనే పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించడంతోపాటు చనిపోయిన, గాయపడిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం, ఇటువంటి వాటికి కుట్ర పన్నే వారిని, అమలుచేసే వారిని, మద్దతిచ్చేవారిని చట్టం ముందు నిలపాలన్న తియాన్‌జిన్ సదస్సు తీర్మానం అభినందనీయం.

గాజాలో ఇజ్రాయిల్ మారణహోమాన్ని, మానవతా సంక్షోభాన్ని ఖండించడంతోపాటు పాలస్తీనాకు న్యాయమైన, సమగ్రమైన పరిష్కారం కనుగొనడమే పశ్చిమాసియాలో శాంతికి ఏకైక మార్గం. పాక్‌లో తీవ్రవాద దాడులు, ఆఫ్ఘన్‌లో జాతుల, రాజకీయ గ్రూపుల ప్రభుత్వం ఏర్పడాలన్న ఆకాంక్షసహా పలు అంశాలపై రూపొందించిన డిక్లరేషన్‌ను భారత్, చైనా, రష్యా, పాక్ సహా పది సభ్య దేశాలు ఆమోదించడం, మరో 17 దేశాలు చర్చల్లో భాగస్వాములుగా ఉండటం శుభపరిణామం. ప్రపంచ జనాభాలో 42 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తూ, 30 లక్షల కోట్ల డాలర్ల జిడిపి కలిగివున్న ఆసియా, ఆఫ్రికా, ఐరోపా ఖండాలలోని ఈ దేశాలు ఏకతాటిపైకి రావడం, నిలబడటం ప్రపంచ ప్రయోజనాలకు అవసరం.

భారత్‌కు ఎరువుల సరఫరా పునరుద్ధరణ, విలువైన ఖనిజాలు, ఉత్పత్తులపై గతంలో విధించిన ఆంక్షల ఎత్తివేత, సరిహద్దు యాజమాన్యంపై ఒప్పందం, వాణిజ్యం, వీసాలు, విమానాల రాకపోకల పునరుద్ధరణ, చైనా పెట్టుబడులకు అనుమతి, టిబెట్‌లో మానస సరోవరాన్ని భారత యాత్రికుల కోసం తెరవడం, సొరంగాలు తవ్వే యంత్రాల సరఫరా... తదితర అంశాలపై భారత్, చైనాల మధ్య కుదిరిన ఏకాభిప్రాయం ద్వైపాక్షిక పురోగతికి దోహదం చేసేదే.

ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా భద్రత, శాంతి, స్థిరత్వం, కీలకమని, మానవత్వానికే పెను సవాలుగా ఉన్న ఉగ్రవాదం, వేర్పాటువాదంపై ఐక్యంగా పోరాడాలని, పరస్పర మన్నన, విశ్వాసం, సున్నితత్వం ప్రాతిపదికన సంబంధాలను పెంచుకునేందుకు కట్టుబడాలన్న భారత్ పిలుపు, ఆర్థిక అభివృద్ధిపై కేంద్రీకరించి, ప్రత్యర్థులుగా కాకుండా భాగస్వాములుగా ఉండాలని, ఇరు దేశాల సంబంధాలు మరింతగా వృద్ధి చెందాలన్న చైనా ఆకాంక్ష పరస్పర ప్రాధాన్యతలకు అద్దంపట్టేవే. ప్రచ్ఛన్నయుద్ధ మానసిక స్థితి నుంచి బయటపడాలని, అంతర్జాతీయ సంబంధాల్లో అదిరించే, బెదిరించే ఎత్తుగడలు, కూటముల ఘర్షణలు సాగవన్న జిన్‌పింగ్ ఉద్ఘాటన అమెరికాకు మింగుడుపడనిదే. మనదేశం సంయమనంతో వ్యవహరిస్తున్నా... అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చుతూ తరచూ వాచాలత్వం ప్రదర్శిస్తున్న ట్రంప్, అమెరికా వాణిజ్య సలహాదారు పీటర్ నవారో లాంటి వారిని ఈ పరిణామాలు మరింత కలవరపెట్టేవే. అమెరికా ఏకపక్ష వైఖరిని, సామ్రాజ్యవాదాన్ని ప్రతీకార సుంకాలను తీవ్రంగా ప్రతిఘటిస్తున్న భారత్, చైనా, రష్యాల బంధం, బ్రిక్స్, ఎస్‌సిఒలు బహుళ ధ్రువ ప్రపంచానికి మార్గం సుగమం చేయడంతోపాటు ప్రపంచ శాంతికి, అభివృద్ధికి అత్యంత ఆవశ్యకం.

సందర్భం

కార్మిక వర్గ పోరాటం వారి విముక్తి కోసమే కాదు. అణచివేత నుండి, దోపిడీ నుంచి మొత్తంగా మానవాళి విముక్తి కోసం అది పోరాడుతుంది.
- హోచిమిన్
జననం : 19.5.1890
మరణం : 3.9.1969

సావర్కర్ : కట్టుకథలూ, చరిత్ర సత్యాలు

విశ్లేషణ

సవేరా

గాంధీ హత్య కేసులో శిక్ష తప్పినా సావర్కర్ కళంకం మాసిపోలేదు. హిందూ మహాసభ తనను తాను రద్దు చేసుకుంది. ఆ విచారణలోని ఇతర కుట్రదారులకు దూరంగా మెలిగాడు. మళ్లీ తనను నిర్బంధిస్తారనే భయం అతన్ని వెంటాడింది. జీవితంలో చివరి కాలం అనామకంగా గడిపాడు. 'సిక్స్ గ్లోరియస్ ఎపోక్స్ ఆఫ్ ఇండియన్ హిస్టరీ' పేరిట తన అతి కీలకమైన రచన పూర్తి చేశాడు. 1963లో అది ప్రచురితమైంది... విదేశీ మత విశ్వాసాలు అన్న వాటిపై ఆ పుస్తకంలో విద్వేషం కూరాడు. హిందువులు మెతకగా వుండి బానిసత్వానికి లోబడి పోయారన్నాడు. ముస్లిం మహిళలపై మానభంగాలు చేయలేదనీ, ఊచకోత కోయలేదనీ, మసీదుల విధ్వంసానికి పాల్పడలేదని తిట్టిపోశాడు. ఈ పద్ధతిలో వ్యవహరించిన కొంతమంది వీరులను తీసుకుని వారు హిందూ మతం ఖ్యాతి నిలపడం కోసం ఆ మార్గం చేపట్టాలని నొక్కి చెప్పాడు. చాలా భయావహమైన, అమానుషమైన నైతికతను ఈ పుస్తకంలో సావర్కర్ ప్రబోధించాడు...ఈ రోజుకూ ఆరెస్సెస్ శ్రేణులు సావర్కర్‌నే సమర్థిస్తారు.

ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మీడియాలో పెట్టిన ఒక పోస్టు చాలా నిరసనకూ జుగుప్సకూ కారణమైంది. శుభాకాంక్షలు చెప్పడంతో పాటు వినాయక్ దామోదర్ సావర్కర్, మహాత్మా గాంధీ, నేతాజీ సుభాస్ చంద్రబోస్, షహీద్ భగత్ సింగ్‌ల నాలుగు వదనాలను ఆ పోస్టు చిత్రించింది. అడుగున "స్వాతంత్ర్యం వారిచ్చిన కానుక-దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం మన కర్తవ్యం" అని రాయడమే నిరసన తెచ్చిందని సులభంగానే అర్థమవుతుంది. బ్రిటిష్ వలస ప్రభుత్వం సావర్కర్‌ను అండమాన్ లోని సెల్యులార్ జైలులో నిర్బంధించినపుడు బయటికి రావడం కోసం కాళ్లావేళ్లాబడి క్షమాపణలు చెప్పడం బాగా తెలిసిందే. మళ్లీ 1948లో మహాత్మా గాంధీ హత్య కేసులో విచారణ కమిషన్ తనను దోషిగా నిర్ధారిస్తే కేవలం సాక్ష్యాలు లేవన్న సాంకేతిక కారణంతో కోర్టు విడిచి పెట్టింది. ప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుల సరసన బ్రిటిష్ వారితో కుమ్మక్కయిన ఒక తైనాతీకి, కుట్రదారుడికి చోటు కల్పించడం అంటే దిగ్భ్రాంతికరం. చరిత్రను తారుమారు చేయడమే అవుతుంది.

2003లో వాజ్‌పేయి హయాంలో ఆయన చిత్రాన్ని పార్లమెంటులో ప్రతిష్టించారు. పోర్ట్ బ్లైర్ విమానాశ్రయానికి వీర సావర్కర్ పేరు పెట్టారు. ప్రధాని మోడీ, ఆయన మంత్రులు, బిజెపి నేతలు సావర్కర్ భజన చేస్తూనే వున్నారు. తాజాగా ఆయన జయంతి రోజున భరతమాత నిజమైన పుత్రుడుగా ఆయనను మోడీ కీర్తించారు. ముస్లింల పట్ల విషపూరిత విద్వేషం అనే సావర్కర్ సిద్ధాంతం ఆరెస్సెస్‌కు మూలం గనకనే ఇంతటి ఆరాధన. ఇలా సావర్కర్‌ను ఎప్పుడూ వీరోచితంగా చూపించడానికి ప్రధాన మీడియా సోషల్ మీడియాలు కూడా సంఘ పరివార్‌కు సాయమందిస్తున్నాయి.

రెండు దశలు

అత్యంత ముఖ్యమైన వాస్తవమేమంటే సావర్కర్ జీవితంలో రెండు విభిన్న దశలున్నాయి. అండమాన్ జైలులో నిర్బంధించబడటానికి ముందు అక్కడి నుంచి విడుదలైన తర్వాత. తొలి దశలో ఆయన ప్రధాన జాతీయోద్యమంపై అసహనంతో వున్న ఆవేశపూరిత యువకుడు. హత్యల వంటి వాటితో తొందరగా ఏదైనా నిర్ణయాత్మక చర్య తీసుకోవాలని కోరుకున్న వ్యక్తి. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం (1857) చరిత్ర రాసి హిందూ సమాజాన్ని పీడిస్తున్న కుల విభజనలకు వ్యతిరేకంగా నిలిచినవాడు. 'మిత్ర మేళా' అనే రహస్య సంఘంలో చేరిన ఆయన తర్వాత తనే 'అభినవ భారత్' అనే మరో రహస్య సంస్థ స్థాపించాడు. పూనే లోని ఫెర్గూసన్ కాలేజీలో పట్టభద్రుడైన తర్వాత సావర్కర్ న్యాయశాస్త్రం చదివేందుకు లండన్ వెళ్లాడు. మాజినీ, గారిబాల్డి వంటి కుహనా జాతీయవాద ఇటాలియన్ నేతల ప్రభావంతో ప్రేరణ పొందాడు. లండన్‌లో వుండగా 1909లో-భారత ప్రభుత్వ కార్యదర్శికి సహాయకుడుగా వున్న విలియం హట్ కర్జన్ వైలీని హత్య చేయవలసిందిగా మదన్‌లాల్ డింగ్రా అనే యువ భారతీయ యువకుడ్ని ప్రోత్సహించాడు. ఈ పని చేసిన డింగ్రాను బ్రిటిష్‌వారు ఉరితీశారు. సావర్కర్‌పైన కూడా అనుమానాలు వచ్చినా నిర్దిష్ట ఆధారాలు లభించలేదు.

ఈలోగా సావర్కార్ సోదరుడైన గణేష్ బాంబులు నిల్వ చేసినందుకుగాను అరెస్టయ్యాడు. ఇందుకు ప్రతీకారంగా 'అభినవ భారత్'లో మరో సభ్యుడైన అనంత ఖన్రే నాసిక్‌లో మేజిస్ట్రేట్‌ను కాల్చి చంపాడు. ఖన్రే తదితరులు అనేకమందిని అరెస్టు చేసినప్పుడు వారి దగ్గర సావర్కర్ రాసిన లేఖలు, లండన్ నుంచి పంపిన రివాల్వర్లు పట్టుబడ్డాయి. పోలీసులు లండన్‌కు ఒక అరెస్టు వారంటు పంపగా సావర్కర్ 1910 మార్చి 13న లొంగిపోయాడు. ఇండియాకు తీసుకు వస్తుండగా మార్సయిల్స్ రేవులో అతను ఓడ దూకి పారిపోయాడు. అతన్ని మళ్లీ అరెస్టు చేయగా ఫ్రాన్స్, ఇంగ్లాండులలో చాలా అలజడి రేగింది. ఆయన అభ్యర్థనలు చివరకు తోసివేయబడగా ఇండియాకు తీసుకొచ్చారు. 50 ఏళ్ల జైలు శిక్ష పడగా, పేరుమోసిన అండమాన్ జైలుకు 1911లో తరలించారు. సావర్కర్ జీవితంలోని ఈ దశనే మనకు స్కూలు పిల్లల పాఠాల్లో చెబుతుంటారు.

అండమాన్ జైలుకు వెళ్లీ వెళ్లగానే సావర్కర్ బ్రిటిష్ పాలకులను క్షమాభిక్ష తతంగాన్ని మొదలెట్టాడు. 1911లో ఆయన సమర్పించుకున్న మొదటి పిటిషన్ ఇప్పుడు లేదుగాని దాని గురించిన ప్రస్తావన 1913 నవంబరు 14న ప్రభుత్వ హోం శాఖ సభ్యుడికి రాసిన రెండవ పిటిషన్‌లో వుంది.

దాసోహం! దాసోహం!

"అందువల్ల ప్రభుత్వము వారు అనేక విధాల నా యందు దయచూపి క్షమా గుణముతో వదలిపెట్టినట్టయితే నేను రాజ్యాంగ బద్ధమైన ప్రగతికి అచంచలమైన మద్దతుదారుడుగానూ, అదే విధముగా అభివృద్ధికి తప్పనిసరి షరతుగా వున్న బ్రిటిష్ ప్రభుత్వము పట్ల విధేయుడుగానూ మాత్రమే మసలగలవాడను. మేము కారాగారములలో వున్నంత కాలము భారత దేశమున ఘనత వహించిన మహారాణిగారి పట్ల విధేయులైన పౌరుల జీవితాలలో నిజమైన సంతోషము, హర్షము వుండజాలవు. ఎందుకనగా మా బంధము అంత దృఢతరమైనది. మేము గనక విడుదలయినట్టయితే ప్రజలు వెనువెంటనే సంతోషముతో ప్రభుత్వము పట్ల కృతజ్ఞతతో కేరింతలు కొట్టగలరు. వేధించడము, ప్రతీకారము కన్నా క్షమించడము సరిదిద్దడమే బాగా తెలిసిన వారు తమరు. అంతేగాక నేను గనక రాజ్యాంగ పంథాకు మారినట్టయితే భారత దేశములోనూ విదేశముల లోనూ దారితప్పిన యువజనులను తిరిగి సరైన దోవకు మరలించగలను. వారందరూ ఒకప్పుడు నన్ను తమ గురువుగా, మార్గదర్శిగా నెంచెడువారు. నేను పూర్తి ఒప్పుదలతో ఈ మార్పును స్వీకరిస్తున్నాను గనక ప్రభుత్వమునకు వారు కోరిన ఏ హోదాలోనైనను సేవ చేయుటకు సిద్ధముగానున్నాను. ఆ విధముగా నా భవిష్యత్ ప్రవర్తన వుండగలదని ఆశించుచున్నాను. నన్ను విడుదల చేసిన యెడల కలిగే ఫలితమునకు, నన్ను విడుదల చేయనిచో లభించేదానికి పోలికే వుండజాలదు. మహా శక్తివంతులైన తమరు మాత్రమే దయామయులై వ్యవహరించగలరు. అందుచేత ప్రతిభావంతుడైన ఈ కుమారుడు ఏలినవారి గుమ్మములోకి తప్ప మరెక్కడకు పోగలడు?" 'పెనాల్ సెటిల్‌మెంట్స్ ఇన్ అండమాన్స్' అన్న పేరిట ఆర్.సి. మజుందార్ 1975లో ప్రచురించిన పుస్తకము నుంచి తీసుకున్న భాగాలివి. కేంద్ర ప్రభుత్వ గజెటీర్స్ విభాగం వెలువరించిన ఈ పుస్తకం 211-214 పేజీలలో వున్న ఈ భాగాలను 2020 మార్చి 23న మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ ఒక ప్రశ్నకు ఇచ్చిన సమాధానానికి అనుబంధంగా అందజేశారు. ఈ పిటిషన్‌లో సావర్కర్ వాడిన భాష, తనను తాను అత్యంత విధేయుడుగా మార్చుకుని తెలివిగా సేవ చేసేందుకు సిద్ధంగా వున్నట్టు ప్రకటించుకోవడం గమనించవచ్చు.

1920లో తనను భారత దేశానికి బదిలీ చేసి పూనేలోని ఎరవాడ జైలుకు తరలించే వరకూ సావర్కర్ మహజరులు సమర్పించుకుంటూనే వచ్చారు. చివరకు ఆయనను 1923లో విడుదల చేశారు. మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాకు పరిమితమై ఎలాంటి రాజకీయ కార్యకలాపాలకు పాల్పడకూడదనే షరతు విధించారు. అండమాన్ జైలులో ఇతర ఖైదీలలాగే సావర్కర్ కఠోరమైన శ్రమకూ, హింసలకూ గురయ్యారు. ఘోరమైన ఆ పరిస్థితులలో కొందరు మరణించడం కూడా జరుగుతుండేది. అక్కడి నుంచి బయటికి రావాలని ఆయన కోరుకోవడం సహజమే. కానీ అక్కడున్న వందలాది మంది సమరయోధులు అష్టకష్టాలు భరిస్తుంటే సావర్కర్ మాత్రం అందుకోసం బ్రిటిష్ జైలర్ల దగ్గర తన నైతిక, సైద్ధాంతిక జాతీయ ఆంత:కరణాన్ని బేరం పెట్టడానికి కూడా సిద్ధమైపోయాడు. అలా ధైర్యంగా నిలబడిన వారిలో అగ్రగణ్యుడు భగత్‌సింగ్. ఆయన కూడా హింసాత్మక నిరసనను సాధనంగా చేసుకుని సహచరులతో పాటు జైలు పాలైనవారే. కానీ అక్కడ కూడా ఎన్నో పుస్తకాలు చదువుతూ, రాస్తూ బ్రిటిష్ పీడనకు గురవుతున్న వారందరి విముక్తి కోసం పరితపించారే తప్ప ఏనాడూ క్షమాపణ కోరలేదు. ఆయనను 1931లో 23 ఏళ్ల యువ ప్రాయంలోనే ఉరితీశారు.

విద్వేష రచన 'హిందూత్వ'

తనపై విధించిన షరతుల ప్రకారం రత్నగిరి జిల్లాకు పరిమితమై వున్న కాలంలో సావర్కర్ విస్తారంగా నాటకాలు, వ్యాసాలు, కవితలు రాస్తూనే వచ్చారుగాని వాటిలో బ్రిటిష్ పాలకులపై విమర్శ మాయమైపోయింది. 1923లో మరాఠా అన్న కలం పేరుతో ఆయన రాసిన 'హిందూత్వ' పుస్తకంలోనే మొదటిసారి హిందూత్వ అనే భావజాలాన్ని ముందుకు తెచ్చారు. హిందూ మతం అన్నది పరాయి పాలకులు తెచ్చిపెట్టిందిగా కొట్టిపారేశారు. భారత చరిత్ర హిందూ ముస్లింల మధ్య ఘర్షణేననీ, ఈ యుద్ధాల క్రమంలోనే చరిత్రకు అందని కాలం నుంచి హిందువులు ఒక జాతిగా రూపొందారని చిత్రించారు. యూరప్‌లో తను వంట పట్టించుకున్న కుహనా జాతీయవాద భావాలను ఆపాదించుకుని హిందూ జాతి దేశంగా ఏర్పడాలని ప్రతిపాదించారు. హిందువులు ఒకే రక్తం కలిగివున్నారనీ, ఉమ్మడి సాంస్కృతిక వారసత్వం వుందని వాదించారు. హిందువులు, ముస్లింలు రెండు వేర్వేరు జాతులని ఎన్నటికీ కలసి మనజాలరని బల్లగుద్ది చెప్పారు. హింసారాధనను ప్రత్యేకించి ముస్లింలపై హింసా ప్రయోగాన్ని గొప్పగా చెబుతూ ఆ విధంగా మాత్రమే హిందూ మతం గుర్తింపు పొందగలదని ప్రకటించారు. ఈ పుస్తకమే 1928లో మరింత విస్తరించబడి "హిందూత్వ: హు ఈజ్ ఎ హిందూ?" అనే పేరుతో వెలువడింది. ఆరెస్సెస్ వ్యవస్థాపకుడైన కె.బి.హెగ్డేవార్‌తో సహా ఎందరికో అదే తర్వాతి కాలంలో సైద్ధాంతిక వనరుగా మారింది. రెండవ సర్‌సంఘ్ చాలక్ ఎం.ఎస్.గోల్వార్కర్ తన రచనలలో ఈ భావాలను విస్తారంగా అరువు తీసుకున్నారు. 1937లో ఆయన కదలికలపై షరతులు ఉపసంహరించబడిన తర్వాత హిందూ మహాసభ అధ్యక్షుడైనాడు. ఆయన ఆధ్వర్యంలోనే మహాసభ బ్రిటిష్ వారిపై మెతక వైఖరి తీసుకుంది. యు.పి, బెంగాల్‌లలో ప్రభుత్వాలలో భాగస్వామి అయింది. సాయుధ శిక్షణ లభిస్తుందనే సాకుతో హిందువులను రెండవ ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్ సైన్యంలో చేరవలసిందిగా ప్రోత్సహించింది. 'క్విట్ ఇండియా' ఉద్యమానికి దూరంగా వుండిపోవడమేగాక దానిపై అణచివేతకు కూడా సహకరించింది. హిందూ మహాసభకు చెందిన శ్యాం ప్రసాద్ ముఖర్జీనే తర్వాత జనసంఘం స్థాపించాడు. 'క్విట్ ఇండియా' ఉద్యమ కాలంలో బెంగాల్‌లో ఫజల్ అలీ మంత్రివర్గంలో సభ్యుడుగా వున్నాడు.

1948 జనవరిలో మహాత్మా గాంధీ హత్య తర్వాత సావర్కర్‌పై అనుమానంతో అరెస్టు చేశారు. "సావర్కర్ కింద నేరుగా పనిచేసే ఉన్మాద పూరిత సంస్థ హిందూ మహాసభనే హత్యకు కుట్ర పన్నింది, అమలు చేసింది" అంటూ హోంమంత్రి సర్దార్ పటేల్ నెహ్రూకు వివరంగా రాశారు (సర్దార్ పటేల్ ఉత్తర ప్రత్యుత్తరాలు 1944-50-దుర్గా దాస్ సంకలనం, ఆరవ సంపుటం). తర్వాత పటేల్ శ్యాం ప్రసాద్ ముఖర్జీకి ఆ ఘటనలో సావర్కర్ హిందూ మహాసభ, ఇంకా వారికి సంబంధించిన ఇతరుల పాత్ర గురించి కూడా రాశారు (అదే సంపుటం 66,303 పేజీలు). 1965లో జస్టిస్ జీవన్‌లాల్ కపూర్ అధ్యక్షతన నెలకొల్పిన విచారణ కమిషన్ సావర్కర్ సన్నిహితులైన ఎ.పి.కసార్, జి.వి దామీల వాంగ్మూలం తీసుకున్నది. సావర్కర్, అతని బృందం మహాత్మా గాంధీ హత్యకు కుట్ర జరిపిందని తప్ప మరో నిర్ణయానికి వచ్చే అవకాశమే లేదని ఆ కమిషన్ నివేదిక 303 పేజీ, 25-106 పేరాల మధ్యలో స్పష్టంగా చెప్పింది.

భయంకర భావజాలం

గాంధీ హత్య కేసులో శిక్ష తప్పినా సావర్కర్ కళంకం మాసిపోలేదు. హిందూ మహాసభ తనను తాను రద్దు చేసుకుంది. ఆ విచారణలోని ఇతర కుట్రదారులకు దూరంగా మెలిగాడు. మళ్లీ తనను నిర్బంధిస్తారనే భయం అతన్ని వెంటాడింది. జీవితంలో చివరి కాలం అనామకంగా గడిపాడు. సిక్స్ గ్లోరియస్ ఎపోక్స్ ఆఫ్ ఇండియన్ హిస్టరీ' పేరిట తన అతి కీలకమైన రచన పూర్తి చేశాడు. 1963లో అది ప్రచురితమైంది. తర్వాత ఆహార పానీయాలు మానేసి మరో మూడేళ్లలోనే ప్రాణాలు తీసుకున్నాడు. ఈ పుస్తకం హిందూ జాతి విదేశీ ఆధిపత్యం నుంచి విముక్తి పొందిన కాలానికి సంబంధించిన చరిత్రను చెబుతుందన్నాడు. విదేశీ మత విశ్వాసాలు అన్న వాటిపై ఆ పుస్తకంలో విద్వేషం కూరాడు. హిందువులు మెతకగా వుండి బానిసత్వానికి లోబడిపోయారన్నాడు. ముస్లిం మహిళలపై మానభంగాలు చేయలేదనీ, ఊచకోత కోయలేదనీ, మసీదుల విధ్వంసానికి పాల్పడలేదని తిట్టిపోశాడు. ఈ పద్ధతిలో వ్యవహరించిన కొంతమంది వీరులను తీసుకుని వారు హిందూ మతం ఖ్యాతి నిలపడం కోసం ఆ మార్గం చేపట్టాలని నొక్కి చెప్పాడు. చాలా భయావహమైన, అమానుషమైన నైతికతను ఈ పుస్తకంలో సావర్కర్ ప్రబోధించాడు. హిందూ జాతికి మేలు చేస్తుందా లేదా అన్నదే కొలబద్దగా చేసుకుని ముస్లిం మహిళలను మానభంగాలు చేయడం, మతంలో కలుపుకోవడం ద్వారా హిందూ జాతి పెరుగుతుంది గనక అది మంచిదన్నాడు. ఈ రోజుకూ ఆరెస్సెస్ శ్రేణులు సావర్కర్‌నే సమర్థిస్తారు. నేటి హిందూత్వ దళాలను అమితంగా ప్రభావితం చేస్తున్నది ఈ పుస్తకం సారాంశమే. కానీ ఆయన రచనలకూ జీవితానికి చేసిన పనికీ స్వాతంత్ర్య పోరాటంతో ఏ విధంగానూ సంబంధం లేకపోగా ఆయన బ్రిటిష్ వారి వైపే వున్నాడు. రాజ్యాంగం చెప్పే లౌకికతత్వం, మత సామరస్యం, ప్రజాస్వామ్యం అనే విలువలకు కూడా ఆయన వ్యతిరేకి!

★



ఆఫ్ఘన్‌లో ప్రకృతి ఆగ్రహం మానవ నిర్మిత విధ్వంసం

అభిప్రాయం

భూకంపాలు తరచుగా వచ్చే జపాన్, చిలీ, టర్కీ వంటి దేశాలు కూడా ఒకప్పుడు భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి. కానీ ఆ దేశాలు గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకొని, కఠినమైన భవన నిర్మాణ నియమావళిని అమలు చేశాయి. సాధారణ గృహాలను కూడా భూకంపాల ఒత్తిడిని తట్టుకునేలా నిర్మిస్తారు. కానీ ఆఫ్ఘనిస్తాన్‌లో పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నం. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు సాధారణంగా మట్టి, మట్టి ఇటుకలతో కడతారు. ఒక చిన్న ప్రకంపనం చాలు, మొత్తం గోడలు కూలిపోయి నిద్రలో ఉన్న ప్రజలను సమాధి చేస్తాయి. ఈ బలహీనమైన నిర్మాణాలకు తోడు, పటిష్టమైన విపత్తు నిర్వహణ వ్యవస్థ లేకపోవడం... సహాయక చర్యలు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం.

ఆఫ్ఘనిస్తాన్ గత వైభవానికి, ప్రస్తుత విషాదానికి ఒక నిలువుటద్దం. ఒకప్పుడు గొప్ప నాగరికతలు వర్ధిల్లిన ఈ భూమి, గడచిన నాలుగు దశాబ్దాలుగా నిరంతర యుద్ధాలు, అంతర్గత కలహాలు, మానవతా సంక్షోభాల కబంధ హస్తాల్లో చిక్కుకుంది. ఈ మానవ నిర్మిత విలయానికి ప్రకృతి ఆగ్రహం తోడైనప్పుడు, అది ఒక భయంకరమైన విషాదానికి దారితీస్తుంది. రెండు రోజుల క్రితం ఆఫ్ఘనిస్తాన్‌లో సంభవించిన భూకంపం అలాంటిదే. రిక్టర్ స్కేల్‌పై కేవలం 6.0 తీవ్రత ఉన్నప్పటికీ, ఈ భూకంపం 800 మందికి పైగా అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంది. ఇది కేవలం ఒక ప్రకృతి వైపరీత్యం కాదు. మానవ వైఫల్యం, రాజకీయ నిర్లక్ష్యం, అంతర్జాతీయ సమాజ నిశ్శబ్ద వైఖరి కలగలిసి సృష్టించిన ఒక భయంకర విషాదం.

కారణాలు...

భూకంపాలు అన్ని దేశాల్లోనూ సంభవిస్తాయి. కానీ అవి కలిగించే విధ్వంసం ఆ యా దేశాల భౌగోళిక, మానవ నిర్మిత పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఆఫ్ఘనిస్తాన్ భూకంపాలకు నిలయంగా ఉండటానికి ప్రధాన కారణం దాని అసాధారణ భౌగోళిక స్థానం. ఈ దేశం ప్రపంచంలోనే అత్యంత క్రియాశీలక టెక్టోనిక్ ప్రాంతాలలో ఒకటైన భారత యురేషియన్ టెక్టోనిక్ ప్లేట్ల మధ్య ఉంది. ఈ ప్లేట్లు నిరంతరం ఒకదానితో ఒకటి రాపిడికి గురవుతూ, భూమి లోపల తీవ్రమైన ఒత్తిడిని సృష్టిస్తున్నాయి. ఈ ఒత్తిడి ఒక్కసారిగా విడుదలైనప్పుడు, భూకంపాలు సంభవిస్తాయి. ఇది ఒక శాశ్వత భౌగోళిక సత్యం. అయితే, ఇప్పుడు సంభవించిన భూకంప ప్రత్యేకత దాని తీవ్రత కాదు. ఇది భూమి ఉపరితలం నుంచి కేవలం 8-10 కిలోమీటర్ల లోతులో సంభవించడం వల్ల, దాని శక్తి అత్యంత తీవ్రంగా ఉపరితలంపై వ్యాపించింది. లోతైన భూకంపం అయితే, దాని శక్తి భూమి లోపల కొన్ని వందల కిలోమీటర్ల వరకు విస్తరించి, ఉపరితలంపై తీవ్రత తగ్గుతుంది. కానీ ఇప్పుడు సంభవించిన భూకంప ఫోకస్ తక్కువ లోతులో ఉండటం వల్ల విధ్వంసం అనూహ్యంగా పెరిగింది. ఇది కేవలం ప్రకృతి ఆగ్రహం మాత్రమే కాదు, మానవత్వపు నిస్సహాయతను కూడా వెల్లడి చేసింది.

విషాదాన్ని పెంచిన మానవ వైఫల్యం

భూకంపం ప్రకృతి వైపరీత్యం కావచ్చు, కానీ ప్రాణ నష్టం ఎక్కువగా ఉండటానికి కారణం మానవ వైఫల్యం. భూకంపాలు తరచుగా వచ్చే జపాన్, చిలీ, టర్కీ వంటి దేశాలు కూడా ఒకప్పుడు భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి. కానీ ఆ దేశాలు గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకొని, కఠినమైన భవన నిర్మాణ నియమావళిని అమలు చేశాయి. సాధారణ గృహాలను కూడా భూకంపాల ఒత్తిడిని తట్టుకునేలా నిర్మిస్తారు. కానీ ఆఫ్ఘనిస్తాన్‌లో పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నం. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ళు సాధారణంగా మట్టి, మట్టి ఇటుకలతో కడతారు. ఒక చిన్న ప్రకంపనం చాలు, మొత్తం గోడలు కూలిపోయి నిద్రలో ఉన్న ప్రజలను సమాధి చేస్తాయి.

ఈ బలహీనమైన నిర్మాణాలకు తోడు, పటిష్టమైన విపత్తు నిర్వహణ వ్యవస్థ లేకపోవడం...సహాయక చర్యలు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం. దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్యుద్ధాలు, రాజకీయ అస్థిరత, తీవ్రమైన ఆర్థిక క్షీణత దేశాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీశాయి. 2021లో తాలిబన్లు అధికారాన్ని చేపట్టిన తర్వాత అంతర్జాతీయ సమాజంతో సంబంధాలు తెగిపోయాయి. ఫలితంగా, అత్యవసర సహాయం ఆలస్యంగా చేరుకుంది. అలాగే, కొండ ప్రాంతాలు, దుర్గమమైన రహదారులు సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకోవడానికి అడ్డంకులుగా మారాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించడానికి అత్యంత కీలకమైన మొదటి కొన్ని గంటలు వృథా అయ్యాయి, ఫలితంగా ప్రాణ నష్టం ఊహించనంతగా పెరిగింది.

చరిత్ర నుండి ఏం నేర్చుకున్నాం?

ఈ భూకంపాలు ఆఫ్ఘనిస్తాన్‌కు కొత్త కాదు. ఈ దేశ చరిత్రలో అనేక విధ్వంసకర భూకంపాలు సంభవించాయి. ఉదాహరణకు 1998 తఖర్ భూకంపం, 2015 హిందూ కుష్ భూకంపం, 2022 పక్టికా భూకంపం, 2023 హెరాత్ భూకంపం కూడా భారీ ప్రాణ నష్టాన్ని మిగిల్చాయి. ఆఫ్ఘనిస్తాన్ ప్రజలకు సహజ విపత్తు అనేది కేవలం ఒక అత్యవసర పరిస్థితి కాదని, అది వారి జీవితంలో ఒక నిరంతర భాగమని ఈ భూకంపాలు స్పష్టం చేశాయి. ప్రతీసారీ విషాదం సంభవించినప్పుడు ప్రపంచ దేశాలు సహాయం కోసం ముందుకు వచ్చాయి. కానీ భవిష్యత్తు కోసం శాశ్వత పరిష్కారాలను అందించడంలో విఫలమయ్యాయి.

ఈ విషాదం నుండి మనం ఏం నేర్చుకున్నాం? కేవలం విపత్తు జరిగినప్పుడు స్పందించడం కాదు, అది జరగకుండా నివారించడమే అసలైన పరిష్కారం.

ముందు చూపుతో అడుగులు
ప్రపంచం సహకరించాల్సిన సమయం

ఆఫ్ఘనిస్తాన్ ఈ విషాద వలయం నుండి బయటపడాలంటే, కేవలం అత్యవసర సహాయం సరిపోదు. అంతర్జాతీయ సమాజం దీర్ఘకాలికంగా, వ్యూహాత్మకంగా సహాయం అందించాలి. ఇది కేవలం ఆహారం, వస్త్రాలు, వైద్య సామాగ్రికి పరిమితం కాకుండా, దేశ మౌలిక సదుపాయాలను తిరిగి నిర్మించడానికి విపత్తు నిర్వహణ సామర్థ్యాలను మెరుగు పరచడానికి ఉపయోగపడాలి. భూకంపాలను తట్టుకునేలా బలమైన నిర్మాణాలను ప్రోత్సహించాలి. స్థానిక సాంకేతికతలతో, తక్కువ ఖర్చుతో కూడిన ఇళ్లను నిర్మించడానికి వారికి సహాయం చేయాలి. అంతర్జాతీయ నిపుణులు ఆఫ్ఘనిస్తాన్ ఇంజనీర్లకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ మార్పు సాధ్యమవుతుంది. భూకంపాల గురించి ప్రజలకు ముందుగా హెచ్చరికలు జారీ చేసే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. సహాయక బృందాలకు శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చడం, అత్యవసర సామాగ్రిని నిల్వ చేయడం చాలా అవసరం. పాఠశాలలు, గ్రామాలు, ఇతర సంస్థల ద్వారా భూకంపాల సమయంలో ఎలా వ్యవహరించాలో ప్రజలకు అవగాహన కల్పించాలి. రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, అంతర్జాతీయ సమాజం మానవతా దృక్పథంతో ఆఫ్ఘనిస్తాన్‌కు సహాయం అందించాలి. తాలిబాన్ ప్రభుత్వం కూడా ప్రపంచ దేశాలతో తిరిగి సంబంధాలను ఏర్పరచుకొని, విపత్తు నిర్వహణకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని పొందాలి. 2025 భూకంపం కేవలం ఆఫ్ఘనిస్తాన్‌కు మాత్రమే ఒక విషాదం కాదు. ఇది ప్రపంచ మానవత్వానికి ఒక పరీక్ష. ఈ విషాదం నుండి మనం పాఠాలు నేర్చుకొని, భవిష్యత్తులో వచ్చే భూకంపాలను తట్టుకునేలా ఆఫ్ఘనిస్తాన్‌కు బలం చేకూర్చాలి. లేనిపక్షంలో... భౌగోళిక శక్తులు, మానవ దుర్బలత్వం కలిసి ఇలాంటి అనేక విషాదాలను సృష్టిస్తూనే ఉంటాయి.

- డి.జె.మోహనరావు,
సెల్ : 8247045230

నిర్వాసితులను ముంచిన ఎన్‌హెచ్ అథారిటీ

- తప్పుడు అంచనాలతో పక్కపక్క ఇళ్లకూ రూ.లక్షల్లో వ్యత్యాసం
- కాళ్లరిగేలా తిరిగినా స్పందించని అధికార యంత్రాంగం

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

రహదారి నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్) అధికారులు తప్పుడు అంచనాలతో ముంచేశారు. తమకు జరిగిన అన్యాయాన్ని సరిచేయాలని కోరుతూ పలు శాఖల కార్యాలయాల చుట్టూ నిర్వాసితులు ప్రదక్షిణలు చేస్తోన్నా పట్టించుకొనేవారు కరువయ్యారు. కలెక్టర్ స్థాయిలో జోక్యం చేసుకుంటే తప్ప, నిర్వాసిత పేద దళిత, బిసి కుటుంబాల వారికి న్యాయం జరిగే పరిస్థితులు కనిపించడం లేదు. రాయ్‌పూర్-విశాఖపట్నం గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ రహదారికి స్థానిక రహదారులను కలుపుతూ విజయనగరం జిల్లా పరిధిలో నాలుగు చోట్ల సర్కిళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే మెంటాడ, గంట్యాడ మండలాల పరిధిలో ఇటువంటి సర్కిళ్ల నిర్మాణం పూర్తయింది. ప్రస్తుతం కొత్తవలస మండలం విశాఖ-ఎస్.కోట మార్గంలోని గాంధీనగర్-అప్పన్నపాలెం గ్రామాల పరిధిలో మరో సర్కిల్ నిర్మాణం కోసం ప్రణాళిక రూపొందించారు. ఇందుకోసం భూ సేకరణకు రెవెన్యూ అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో పైనపేర్కొన్న రెండు గ్రామాల పరిధిలోని సుమారు 40 కుటుంబాల వారికి ఇళ్లు, పశువులశాలలు, చెట్లు వంటి వాటికి నష్టపరిహారం చెల్లించేందుకు నేషనల్ హైవే, ఉద్యాన శాఖ అధికారులు అంచనాలు వేశారు. అయితే, ఎన్‌హెచ్ ఇంజనీరింగ్ అధికారులు తప్పుడు అంచనాలతో తమను ముంచేస్తున్నారంటూ నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారు. సమాన విస్తీర్ణం, సమాంతర పెట్టుబడితో కట్టిన ఇళ్ల నష్టపరిహారం అంచనాల్లో వ్యత్యాసాలు ఉన్నాయి. రోడ్డుకు ఒకవైపు ఉన్న ఇళ్లకు ఎక్కువ, మరోవైపు ఉన్న ఇళ్లకు తక్కువ అంచనాలు కట్టారు. గోకుల షెడ్లకు కట్టిన నష్టపరిహారం, కొన్ని ఇళ్లకు కూడా ఇవ్వలేదు. దీంతో, మూడు తరాలుగా నివాసం ఉంటున్న ఇళ్లను తొలగించేందుకు సిద్ధపడడమే కాకుండా నష్టపరిహారం విషయంలోనూ తమకు అన్యాయం చేస్తున్నారంటూ గాంధీనగర్‌కు చెందిన మునూరు పోతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఓ ఇంటికి రూ.20 లక్షలు నష్టపరిహారం నిర్ణయించిన అధికారులు, దానికి ఆనుకుని ఉన్న తమ రెండంతస్తుల భవనానికి రూ.21 లక్ష విలువ మాత్రమే విలువ కట్టడం ఎంతవరకు సమంజసమని సబ్బవరపు పోతురాజు 'ప్రజాశక్తి' ఎదుట కంటతడిపెట్టారు. ఇలా ఈ రెండు గ్రామాల్లోని నిర్వాసితులు తమకు అధికారులు అన్యాయం చేశారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గాంధీనగర్-అర్ధన్నపాలెం మధ్య నిర్మించిన గ్రీన్ ఫీల్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి

తిరగని చోటు లేదు

ఇళ్ల నష్టపరిహారం అంచనాల దశలోనే మోసపోయిన నిర్వాసితులు తిరగని చోటులేదు. తొలుత సిపిఎం ఆధ్వర్యాన తహశీల్దార్, ఆర్‌డిఒ కార్యాలయానికి వెళ్లారు. స్థిరాస్తుల అంచనా విలువలు ఆర్ అండ్ బి అధికారులు చూస్తారని ఆయా అధికారులు చెప్పడంతో ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ, ఇఇలను కలిశారు. అది జాతీయ రహదారి కావడంతో తమకు సంబంధం లేదని, ఎన్‌హెచ్ అధికారులు చూసుకుంటారని వారు సెలవిస్తున్నారు. అధికారులు కూడా అందుబాటులో లేకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో నిర్వాసితులు ఉన్నారు.

ఇళ్లు లాగేసుకుని రూ.11 లచ్చలు ఇస్తారట!

రెక్కల కష్టానికి తోడు కాసింత అప్పు కూడా చేసి ఇళ్లు కట్టుకున్నాం. వ్యవసాయ భూములు, ఇతర ఆస్తులు లేకపోయినా సొంత ఇళ్లు ఉందనే దీమాతో బతుకుతున్నాం. ఇటువంటి పరిస్థితుల్లో రహదారి నిర్మాణం కోసం ఇళ్లు, భూమి లాగేసుకుంటారట. ఇంటిల్లపాదీ కలిసి ఉందామని మూడు సెంట్ల స్థలంలో పక్కా ఇళ్లు కట్టుకున్నాం. మా ఇంటికి రూ.11.80 లక్షలు విలువ కట్టారు. ఇది చాలా తక్కువ. తాము కట్టుకున్నప్పుడు కూడా ఇంతకు మించి ఖర్చుయింది. ఈ రోజుల్లో ఇల్లు కట్టుకోవడం అంటే మాటలు కాదు.

-వంక సూర్యనారాయణ, గాంధీనగర్, కొత్తవలస మండలం

రీ ఎస్టిమేషన్ వేయాలి

గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్వాసితుల ఇళ్ల నష్టపరిహారం విషయంలో అధికారులు మరోసారి అంచనాలు వేయాలి. పరిహారం మంజూరులో లోపాలను సరిచేసి, చెల్లింపులు చేపట్టాలి. అధికారులు సక్రమంగా భూ సేకరణ చేపట్టలేదు. కోల్పోయిన ఇళ్ల పరిమాణాన్ని తప్పుగా లెక్కించారు. కలెక్టర్, ఆర్‌డిఒ, ఆర్ అండ్ బి అధికారులకు వినతిపత్రం ఇచ్చినా ఇంతవరకూ చర్యలు తీసుకోలేదు. హైవే కోసం ఇళ్లు త్యాగం చేస్తున్న నిర్వాసితులను ఇలా తిప్పడం సమంజసం కాదు. ఇప్పటికైనా బాధితులకు న్యాయం చేయాలి.

-గాడి అప్పారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు

మనోజ్ జరాంగే నిరాహార దీక్ష ముగింపు

- హైదరాబాద్ గెజిట్ అమలుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకారం

ముంబయి : మరాఠాలకు రిజర్వేషన్ డిమాండ్‌తో నిరాహార దీక్ష చేస్తున్న మనోజ్ జరాంగే తన దీక్షను మంగళవారం ముగించారు. జరాంగే ప్రధాన డిమాండ్ కున్బీ రైతులను మరాఠాలుగా గుర్తించే హైదరాబాద్ గెజిట్‌ను అమలుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అంగీకరించింది. ఈ ఆందోళనలపై నమోదు చేసిన అన్ని కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకోనుంది. ముంబయిలోని ఆజాద్ మైదానంలో ఈ నెల 29 నుంచి మనోజ్ జరాంగే నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ దీక్షకు మద్దతుగా వేలాది మంది మరాఠాలు ముంబయికి చేరుకుని నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తున్నారు. దీంతో వీరందర్నీ ముంబయి నుంచి ఖాళీ చేయించాలని బాంబే హైకోర్టు సోమవారం ఆదేశించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ గెజిట్‌ను అమలుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అంగీకరించింది. ఈ సందర్భంగా మనోజ్ జరాంగే మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు విజయవంతమయ్యాయని, తమదే విజయమని మనోజ్ ఈ సందర్భంగా ప్రకటించారు. అలాగే, దీక్షను విరమించే ముందు మరాఠా రిజర్వేషన్‌పై మహారాష్ట్ర క్యాబినెట్ సబ్-కమిటీ ఇచ్చిన ప్రభుత్వ తీర్మానం (జిఆర్)ను జరాంగే అంగీకరించారు.

విక్టరీ డే పరేడ్‌కు చైనా సిద్ధం

- భారీగా ఏర్పాట్లు

బీజింగ్ : షాంఘై సహకార సదస్సుతో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన చైనా తాజాగా తన సైనిక శక్తిని చాటుకునేందుకు సిద్ధమైంది. ఈ నెల 3న జరిగే విక్టరీ పరేడ్‌కు భారీగా సన్నాహాలు చేస్తుంది. అత్యాధునిక యుద్ధ విమానాలు, క్షిపణులు, అధునాతన వార్‌ఫేర్ హార్డ్‌వేర్ ప్రదర్శించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. వివిధ దేశాల అధినేతలు హాజరు కానున్న సెప్టెంబర్ 3నాటి 'విక్టరీ డే' వేడుకల్లో వీటిని ప్రపంచం ముందు మరోసారి ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేసింది.

రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయానికి గుర్తుగా చైనా ఏటా విక్టరీ డే వేడుకలు జరుపుకుంటోంది. తియానన్‌మెన్ స్క్వేర్‌లో నిర్వహించనున్న 80వ వార్షికోత్సవానికి 26 దేశాలకు చెందిన అధినేతలు రానున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ ఉన్‌తో పాటు ఇరాన్, మలేసియా, మయన్మార్, మంగోలియా, ఇండోనేసియా, జింబాబ్వే సహా పలు దేశాల నేతలు హాజరుకానున్నారు.

అలాగే, పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ మొయిజ్జూలు కూడా పరేడ్‌ను వీక్షించనున్నారు. దీనికోసం కిమ్ కూడా ఇప్పటికే బీజింగ్ చేరుకున్నారు. భారీ భద్రత నడుమ నిర్వహిస్తున్న ఈ కవాతు కోసం చైనాతో పాటు ప్రపంచవ్యాప్తంగా వందలాది మంది జర్నలిస్టులకు ఆహ్వానం అందింది.

అధునాతన ఆయుధాలు, నాలుగోతరం యుద్ధ ట్యాంకులు, అత్యాధునిక మానవరహిత పరికరాలు, హైపర్‌సోనిక్ వంటి క్షిపణులను ప్రదర్శించనున్నట్లు తెలుస్తోంది. ఇవన్నీ దేశీయంగా తయారైనవేనని, ఇప్పటికే వినియోగంలో ఉన్నట్లు చైనా సైనిక అధికారులు ఇప్పటికే తెలిపారు . గగనతల రక్షణ వ్యవస్థలు, వ్యూహాత్మక క్షిపణులు కూడా ప్రదర్శనలో ఉంచనున్నట్లు సమాచారం.

హక్కులనే డిమాండ్ చేస్తున్నా

- పంజాబ్ సిఎం భగవంత్ మాన్

చండీగఢ్ : కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన దాదాపు రూ.60 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మరోసారి విజ్ఞప్తి చేశారు. తాను యాచించడం లేదని.. రాష్ట్ర హక్కులనే డిమాండ్ చేస్తున్నానని మంగళవారం పేర్కొన్నారు. ఫిరోజ్‌పూర్ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సంక్షోభ సమయాల్లో పంజాబ్ ఎల్లప్పుడూ దేశానికి అండగా నిలిచిందని, ఇప్పుడు దేశం కూడా తమ రాష్ట్రం వెన్నంటి నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

'జిఎస్‌టి అమలుతో రాష్ట్రానికి రూ.50 వేల కోట్ల నష్టం వాటిల్లింది. అదేవిధంగా గ్రామీణాభివృద్ధి నిధి నుంచి కేంద్రం రూ.8,000 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఈ నిధులను విడుదల చేస్తే.. వరదల నిర్వహణకు వినియోగిస్తాం. ఈ విషయంలో యాచించడం లేదు. రాష్ట్రం హక్కులనే డిమాండ్ చేస్తున్నాం' అని ముఖ్యమంత్రి భగవంత్ మాన్ పేర్కొన్నారు. వరదల సహాయక చర్యల్లో సైన్యం అందిస్తున్న సహకారాన్ని ఆయన ప్రశంసించారు. దీని కోసం సైన్యం 20 హెలికాప్టర్లను మోహరించిందని తెలిపారు.

భారీ వర్షాలకు తోడు ప్రాజెక్టుల నుంచి పెద్దఎత్తున నీళ్లను దిగువ ప్రాంతాలకు వదలడంతో పంజాబ్ అతలాకుతలమైంది. రాష్ట్రవ్యాప్తంగా 1,300కుపైగా గ్రామాల్లో లక్షలాది మంది ప్రభావితమయ్యారు. పరిస్థితులు మరింత దిగజారే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు మూడు లక్షల హెక్టార్ల పంటభూములు నీటమునిగాయన్నారు.

వైద్యం వికటించి యువతి మృతి

ఏలూరు స్పోర్ట్స్ : ఆర్‌ఎంపి వైద్యుడు చేసిన వైద్యం వికటించి యువతి మృతి చెందిందని ఆమె బంధువులు ఆర్‌ఎంపి వైద్యుడి క్లినిక్ వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. సంబంధిత వివరాల ప్రకారం ఏలూరు ఒకటో పట్టణ పరిధిలోని తూర్పు వీధి మేకల కబేలా ప్రాంతానికి చెందిన కటారి భారతి(20) భర్తతో కలిసి జీవిస్తున్నారు. ఆమె గత మూడు రోజులుగా తీవ్రమైన జ్వరంతో బాధపడుతుంది. ఆమెను మంగళవారం వంగాయిగూడెం సెంటర్లో ఆర్‌ఎంపి వైద్యునిగా పనిచేస్తున్న నాని వద్దకు చికిత్స నిమిత్తం భర్త బంధువులు కలిసి తీసుకువెళ్లారు. అతని క్లినిక్ పక్కనే ఉన్న వాసవి మెడికల్స్‌లో రెండు ఇంజక్షన్లు తీసుకుని అతను ఆమెకు చేశాడు. కొంతసేపు విశ్రాంతి తీసుకోవాలని బంధువులకు సూచించాడు. ఇంజక్షన్ చేసిన 15 నిమిషాల వ్యవధిలో ఆమె స్పృహ కోల్పోయారు. కంగారుపడ్డ బంధువులకు ఆర్‌ఎంపి ఏమీ కాదని చెప్పాడు. మరి కొంతసేపటికి మెరుగైన వైద్యం కోసం వేరొక ఆసుపత్రికి తరలించాలని సూచించాడు. అయితే బంధువులు ఆమెను వేరొక ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నిస్తూ ఉండగా ఆమె మృతి చెందారు. దీంతో క్లినిక్ వద్ద ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న ఒకటో పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వారికి నచ్చ చెప్పారు.

మార్క్‌ఫెడ్ ద్వారా 4,817 క్వింటాళ్ల ఉల్లి కొనుగోలు

- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఉల్లి రైతులను ఆదుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని, గత మూడు రోజులుగా కర్నూలు మార్కెట్ యార్డులో రైతుల నుండి 4817 క్వింటాళ్ల ఉల్లిని మార్క్ ఫెడ్ ద్వారా క్వింటాల్ రూ. 1200లతో కొనుగోలు చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత తెలిపారు. మంగళవారం కర్నూలు మార్కెట్ యార్డులో కమిషనర్ అధికారులతో కలిసి పర్యటించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉల్లి రైతులు నష్టపోకుండా ఉద్యాన, మార్కెటింగ్ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆగస్టు మాసంలో కురిసిన వర్షాల వల్ల నష్టపోతున్న ఉల్లి రైతులను తక్షణమే ఆదుకోవాలని ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1200 లు మద్దతు ధర ప్రకటించి, ఉల్లి కొనుగోలుకు తగిన చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఆదివారం 212 క్వింటాళ్లు, సోమవారం నాడు 1525 క్వింటాళ్లు, మంగళవారం 3080 క్వింటాళ్ల మొత్తం 4817 క్వింటాళ్లను ఉల్లిని మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసిందని కమిషనర్ తెలిపారు. ట్రేడర్ల ద్వారా సోమవారం, మంగళవారం రెండు రోజుల్లో కేవలం 233 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు జరిగిందని కమిషనర్ తెలిపారు.

దిగువ నుండి ఎగువ అహోబిలం వరకు భవ్య హాసిని నాట్య ప్రదర్శన

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : నెల్లూరుకు చెందిన కళాకారిణి భవ్య హాసిని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో మంగళవారం దిగువ నుండి ఎగువ అహోబిలం వరకు నాట్య ప్రదర్శన చేశారు. ముందుగా అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని అనంతరం అర్చకులు సౌమ్య నారాయణ స్వామి ఆశీస్సులు తీసుకొని దిగువలో నాట్యం ప్రారంభించి ఎగువ ఆహోబిలం వరకు నాలుగు గంటల పాటు ప్రదర్శన చేశారు. అనంతరం భవ్య హాసిని మాట్లాడుతూ నెల్లూరులో తాను 10వ తరగతి చదువుతున్నానని, మహా సంకల్పం పేరిట పలు పుణ్యక్షేత్రాలను దర్శించి భరతనాట్య ప్రదర్శనలు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల అరుణాచలం క్షేత్రంలో 14 కిలోమీటర్ల మేర గిరి ప్రదక్షిణ చేసినట్లు చెప్పారు. మాలకొండ, విజయవాడ ఇంద్రకీలాద్రిపై కూడా భరతనాట్యం చేశానన్నారు.

అనంతరం ఆళ్లగడ్డ పట్టణంలో ప్రముఖ న్యాయవాది నీలకంఠేశ్వరం భవ్య హాసినిని శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో భవ్య హాసిని తల్లి చెంచులక్ష్మి, పోస్టల్ అధికారులు భాస్కరరావు, నరసయ్య, బాలన్న , శ్రీ లక్ష్మి, ధర్మరాజు, వీణ తదితరులు పాల్గొన్నారు.

DEBTS RECOVERY TRIBUNAL VISHAKAPATNAM
1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan,
Dabagardens, Visakhapatnam-530020
O.A.NO. 510 OF 2025

Between:
IDFC FIRST BANK LIMITED "NOW"
EARLIER M/s CAPITAL FIRST LIMITED ...APPLICANT
AND
RAMANA MURTHY CHUNDURU ...DEFENDANT

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED

To,
RAMANA MURTHY CHUNDURU
R/o: 14-9-17, Morrispet, Tenali, Guntur, Andhra Pradesh-522201.
Take notice that the Applicant has instituted the above application under Section 19(4) of the Recovery of Debts & Bankruptcy Act, 1993 against the above-named Defendants for recovery of a sum of **Rs. 2534792.89/-** together with current and future interest, costs and for other reliefs.
The above-mentioned Defendant is therefore hereby directed to appear before this Tribunal in person or through an Advocate or duly authorized agent, in support of his defense to show cause on 24-09-2025, at 10.30 AM, as to why reliefs prayed for should not be granted.
Take Notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 14th day of Aug, 2025.
SEAL
Sd/-
REGISTRAR
Debts Recovery Tribunal

DEBTS RECOVERY TRIBUNAL VISHAKAPATNAM
1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan,
Dabagardens, Visakhapatnam-530020
O.A.NO. 508 OF 2025

Between:
IDFC FIRST BANK LIMITED "NOW"
EARLIER M/s CAPITAL FIRST LIMITED ...APPLICANT
AND
VELAGAPUDI AGENCIES VELAGAPUDI ...DEFENDANT

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED

To,
VELAGAPUDI AGENCIES VELAGAPUDI
R/o: 4-29-27/2,1ST Floor, Nandulapeta, Guntur, Andhra Pradesh-522201.
Take notice that the Applicant has instituted the above application under Section 19(4) of the Recovery of Debts & Bankruptcy Act, 1993 against the above-named Defendants for recovery of a sum of **Rs. 4324856.03/-** together with current and future interest, costs and for other reliefs.
The above-mentioned Defendant is therefore hereby directed to appear before this Tribunal in person or through an Advocate or duly authorized agent, in support of his defense to show cause on 24-09-2025, at 10.30 AM, as to why reliefs prayed for should not be granted.
Take Notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 14th day of Aug, 2025.
SEAL
Sd/-
REGISTRAR
Debts Recovery Tribunal

ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 2401, జెన్.తిమ్మయ్య రోడ్డు (కన్టోన్మెంట్) పూనె-411 001.
కస్టమర్ ఫైనాన్స్ డివిజన్ : న్యూ నం.34, జి.ఎన్.చెట్టి రోడ్డు, టి.నగర్, చెన్నై-600 017
రాష్ట్ర చిరునామా : ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్, 59ఎ-15-22, గ్రౌండ్ ఫ్లోర్, పంటకాలువ రోడ్డు, స్టెల్లా కాలేజి స్టేడియం ప్రక్కన, పటమట, విజయవాడ-520010.

డిమాండ్ నోటీసు ప్రచురణ
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్స్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు

దిగువ పేర్కొన్న విధంగా **రుణగ్రహీతలు/ హామీదారులకు** నోటసు ఇవ్వడమేమనగా, బ్యాంక్ నుండి పొందిన క్రెడిట్ సదుపాయాన్ని తిరిగి చెల్లించడంలో డీఫాల్టీ అయినందున, బ్యాంక్ ద్వారా వారి రుణ క్రెడిట్ సదుపాయం నాన్-పెర్ఫార్మిన్ ఆస్తులుగా వర్గీకరించబడింది. అయితే **SARFAESI** యాక్ట్ 2002 సెక్షన్ 13 (2) ప్రకారం పేర్కొన్న సంబంధిత రుణగ్రహీతకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వారికి చివరిగా తెలిసిన చిరునామాపై డిమాండు నోటీసులు జారీ చేయబడ్డాయి అవి వారికి అందించబడనందున తిరిగి వచ్చాయి మరియు దీని గురించి వారికి బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయబడుతుంది. నోటీసుకు ప్రత్యామ్నాయంగా సేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పై **రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు** మరియు లేదా/వారి హామీదారు (వర్తించే చోట) దీనిని ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు బకాయిల చెల్లింపులు చేయాలని సూచించారు. నోటీస్ విఫలమైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్స్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క చట్టంలోని 13వ సబ్ సెక్షన్ (13)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆహ్వానిస్తున్నారు, రుణగ్రహీతలు సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు పద్ధతిలో లేదా బ్యాంకు యొక్క సమ్మతి ముందుగా వ్రాయకుండా బదిలీ చేయడానికి అర్హులు కాదు.

క్ర. సం.	లోన్ అకౌంట్ నం., లోన్ మొత్తం రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారుల పేరు/డిమాండ్ నోటీసు తేది/బకాయి మొత్తం	ఆస్తి వివరణ
1.	లోన్ అగ్రిమెంట్ నం.: AVG05163M లోను మొత్తం: రూ.12,00,000/- డిమాండ్ నోటీసు తేది : 12.03.2025 బకాయి మొత్తం : రూ.11,89,457.32/- 12.03.2025 నాటికి దానిపై తదుపరి వడ్డీతో. రుణగ్రహీత: 1. శ్రీ.తోట శ్రీనివాసరావు, తండ్రి. తోట ఊరయ్య, డో.నం.3-280/4, నవులూరు ఎన్‌టిఆర్ కాలనీ, ట్యాంక్ సెంటర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522503. మొ.నం.: 7386532335. ఇక్కడ కూడా : శ్రీ.తోట శ్రీనివాసరావు, హౌ.నం.2-161, డివిజన్ నం.499, వేగెండ్ల గ్రామ పంచాయతీ, చేబ్రోలు, గుంటూరు జిల్లా-522213, గుంటూరు, గుంటూరు, పిన్‌కోడ్-522313. 2. శ్రీమతి. తోట పద్మ, భర్త. తోట శ్రీనివాసరావు, డో.నం.3-280/4, నవులూరు ఎన్‌టిఆర్ కాలనీ, ట్యాంక్ సెంటర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522503. మొ.నం.: 73865323335. సహ రుణగ్రహీత	గుంటూరు జిల్లా, 1. చేబ్రోలు ఉప జిల్లా, వేజెండ్ల గ్రామ పంచాయతీ, వేజెండ్ల గ్రామం, సర్వే నం.499 విస్తీర్ణం సైట్ 330 చ.గ.లు. సరిహద్దులు : తూర్పు : తోట కోటేశ్వరరావుకు చెందిన గోడ, పడమర : పంచాయతీ బజారు, ఉత్తరం : తోట ఆంజనేయులుకు చెందిన స్థలం, దక్షిణం: పంచాయతీ బజారు.

తేది : 03.09.2025
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి
ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ఎఆర్ఎమ్ బ్రాంచ్ (13591)
మెలోడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం. ఫోన్: 8332956773

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
ఋణగ్రహీత: మెస్సర్స్ మారుతీ కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ శ్రీ పచ్చల [illegible]

తేది: 30.08.2025, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

BEFORE THE DEBT RECOVERY TRIBUNAL -1 AT HYDERABAD
R.A.No.6 of 2024 In C.P.No.215/2021 In R.P.No.230 of 2020
BETWEEN:
Bank of Baroda, ZOSAR Branch Hyderabad
Rep by its Chief Manager ...Appellant
AND
M/s.Ralco Steels Pvt Ltd & others ...Resporidents
To
41.M/s Ralco steel pvt Ltd... Regd office at D.No 52-14-77/1, First floor, APSFC building, near Bullayya college, New Resavanipalem, Visakhapatnam-530013
42.Mr.Ramesh Babu Cherukuru 5/c.Mr.Subba Rao 2-47, Peddapuliivarru, Guntur 522 257.AP.
43. Mrs.Cherukuru Nagalakshmi w/o.Mr.Ramesh Babu Cherukuru 5/o.Mr.Subba Rao 2-47, Peddapullivarru, Guntur 522 257.AP.
Please take notice that the above appeal filed was against challenged order dt.29.04.2024 in C.P.No.215/2021 R.P.No.239/2020 on the file of Hon'ble Recovery Officer-2, DRT-1, Hyderabad and the same is posted to 06.10.2025 for your appearance. You may appear either in person or through an advocate before the said court on the said date at 10.30 A.M., failing which, the matter will be decided ex-parte.
(BY COURT ORDER)
(SRINIVAS CHITTURU)
ADVOCATE
(TS/178/1992)
3-4-533, BARKATPURA
HYDERABAD- 500 027.
COUNSEL FOR APPELLANT

క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి ఆఫీసు: 4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్, హరిహర మహల్ థియేటర్ ప్రక్కన, గుంటూరు-522007. సెల్: 7625079146.
Ph.No.0863-2333064. Email: guntur@canfinhomes.com, CIN: L85110KA1987PLC008699

అనుబంధం-4-ఎ (రూల్ 9(1)కు నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన.

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు& హామీదారులుకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/ చార్జ్‌చేయబడినది, దానిని **క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్., గుంటూరు** బ్రాంచి యొక్క అధీకృత అధికారిచేత భౌతిక స్వాధీనంచేసుకోబడినది. సదరు రుణగ్రహీతలు& హామీదారుల నుండి **క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కుగల బకాయిగా సదరు తేదీ నాటికి లను దానిపై తదుపరి వడ్డీ& ఇతర చార్జీలతోసహా రికవరీచేయుట కొరకు, **19.09.2025న "ఎక్కడ ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన ఇ-వేలం నిర్వహించుట ద్వారా విక్రయించబడుతుంది.

క్ర. సం.	రుణగ్రహీతలు & హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు తేది	02.09.2025 నాటికి బకాయి మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు
1	శ్రీ వెరిచర్ల శ్రీనివాస రావు (రుణగ్రహీతలు) & శ్రీమతి వెరిచర్ల శ్రీ లత (సహ-రుణగ్రహీత)	05-06-2023	రూ.38,16,156/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల పదహారు వేల నూటా యాభై ఆరు మాత్రమే)	రూ.15,75,000/- (రూపాయలు పదిహేను లక్షల డెబ్బై ఐదు వేలు మాత్రమే)	రూ.1,57,500/- (రూపాయలు ఒక లక్ష యాభై ఏడు వేల ఐదు వందలు మాత్రమే)
	స్థిరాస్తి వివరణ: గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, పెదవడ్లపూడి గ్రామం& గ్రామ పంచాయతి లోగల డోర్ నం.227/4, డోర్ నం.4-90, విస్తీర్ణం 65చ.గ.లు లేదా 54.6చ.మీ.ల సైటు & ఆర్.సి.సి. భవనముతోపాటు ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు:** ఉమ్మడి రోడ్డు, **దక్షిణం:** కె. వేంకటేశ్వర్లు ఆస్తి, **పడమర:** ఎల్. నాగేశ్వర రావు ఆస్తి, **ఉత్తరం:** ఉమ్మడి గల్లి బజారు. **రుణభారాలు: నిల్.**				

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& షరతులు క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధికార వెబ్‌సైట్ **(https://www.canfinhomes.com/SearchAuction.aspx)**లో ఇవ్వబడినవి. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు లింకు: **www.bankeauctionwizard.com**
తేది: 02.09.2025, ప్రదేశం: గుంటూరు.
సం/- అధీకృత అధికారి, క్యాన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు
ICICI Bank | **శాఖా కార్యాలయం :** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	కొండపల్లి శ్రీధర్/ కొండపల్లి శ్రీలక్ష్మి/ /LBVJW00005369681	పైన సూచించిన ఒకటవ షెడ్యూల్ : (సదరు ఆస్తి వివరణ) : ఎ షెడ్యూల్ : కృష్ణాజిల్లా, విజయవాడ (తూర్పు) జిల్లా రిజిస్ట్రార్ పరిధి, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్స్ ఏరియా, పెనమలూరు మండలం, పోరంకి గ్రామ పంచాయతీ ఏరియా, పోరంకి గ్రామం, ఆర్.ఎస్.నం.2-4బి పరిధి ఎ.లు. 0.48.2/3 సెంట్లు. స్థలం వి.జి.టి.ఎమ్.ఉడా ద్వారా ఆమోదించబడిన ఎల్.పి.నం.10/2004 ప్రకారం ప్లాట్లుగా విభజించబడిన ప్లాన్ ప్లాట్ నం.92ఎ మరియు 93 సైట్ విస్తీర్ణం 300-0 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు: బలుసు సుబ్బారావు స్థలం 46-0 అ.లు., దక్షిణం : వైడ్ ప్లాట్ నం.92 ఆస్తి 60-0 అ.లు., పడమర : 40-0 అ.లు. వెడల్పు రోడ్డు 43-9 అ.లు., ఉత్తరం : గోగం భద్రాచలం స్థలం 60-6 అ.లు. ఈ సరిహద్దుల సైట్ పరిధి 300-0 చ.గ.లు. లేదా 250.83 చ.మీ.లు. యు.డి.ఎస్. సైట్ 40.0 చ.గ.లు. లేదా 33.44 చ.మీ.లు. మరియు బి షెడ్యూల్ వైడ్ పై ఎ షెడ్యూల్ నంబర్లు మొత్తం సైట్‌లో బేరింగ్ డో.నం.1-13/7, మూల్యాంకనం నం.8462, శ్రీ మణికంఠ ఎన్‌క్లేవ్-1 పేరు మరియు శైలి క్రింద నిర్మించబడిన గ్రూప్ ఇంటి గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ నం.జిఎఫ్2 తో ప్లింత్ ఏరియా 997-55 చ.అ.లు., సాధారణ ఏరియా 125 చ.అ.లు., కార్ పార్కింగ్ 108 చ.అ.లు., ఫ్లాట్ తో పాటు అన్నీ సౌకర్యాలు మరియు సౌలభ్య హక్కులు. ఉన్న హద్దులు : తూర్పు : ఓపెన్ టుస్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : లిఫ్ట్ మరియు కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టుస్కై/ లాంఛనప్రాయ స్వాధీనత 29.08.2025	15.04.2025 Rs. 29,25,886.42/-	విజయ-వాడ

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.
తేది : 03 సెప్టెంబరు, 2025
ప్రదేశం : విజయవాడ
అధీకృత సెక్రెటరీ
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

టైటిల్ స్పాన్సర్‌కు దరఖాస్తులు ఆహ్వానం: బిసిసిఐ

ముంబయి: భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బిసిసిఐ) కొత్త జెర్సీ స్పాన్సర్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. ఆన్‌లైన్ గేమింగ్, గ్యాంబ్లింగ్ నియంత్రణ చట్టం కారణంగా డ్రీమ్-11తో ఒప్పందం రద్దు చేసుకున్న బిసిసిఐ.. టీమిండియా కొత్త టైటిల్ స్పాన్సర్ కోసం దరఖాస్తులు ఆహ్వానించింది. దరఖాస్తులు సమర్పించేందుకు సెప్టెంబర్ 16 తుది గడువుగా నిర్ణయించింది. కొత్త స్పాన్సర్ ఎంపిక విషయంలో మాకు స్పష్టత ఉంది. ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధం విధించినందున డ్రీమ్ 11 వంటి సంస్థలతో బిసిసిఐ స్పాన్సర్‌షిప్‌ను కొనసాగించదు. కొత్తగా అమల్లోకి వచ్చిన నిబంధనల ప్రకారం డ్రీమ్-11తో ఒప్పందం ముగిసిపోయింది. అందుకే కొత్త స్పాన్సర్ ఎంపిక కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. సెప్టెంబర్ 16లోపు బిడ్డింగ్ వేయాలి' అని బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మంగళవారం వెల్లడించారు. యుఎఇ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీకి ముందే జెర్సీ స్పాన్సర్‌గా ఉన్న డ్రీమ్ 11తో ఒప్పందం రద్దు కావడంతో టీమిండియా స్పాన్సర్ లేకుండానే బరిలోకి దిగనుంది.

పర్వేజ్‌పై ఆరేళ్ల నిషేధం

న్యూఢిల్లీ: భారత మిడిల్ డిస్టెన్స్ రన్నర్ పర్వేజ్ ఖాన్‌పై వేటు పడింది. నిషేధిత ఉత్ప్రేరకాలు వాడినందుకు పర్వేజ్‌పై ఆరేళ్ల నిషేధం విధిస్తున్నట్లు భారత డోపింగ్ ఏజెన్సీ(నాడా) మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. గత ఏడాది హర్యానాలోని పంచకులలో జరిగిన అంతర్రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పోటీల సందర్భంగా పర్వేజ్‌నుంచి సేకరించిన శాంపిల్స్‌లో నిషేధిత ఉత్ప్రేరకాలు ఉన్నట్లు తెలిందని, దీంతో అతడిపై నాలుగేళ్ల నిషేధాన్ని విధిస్తున్నట్లు నాడా ఆ ప్రకటనలో పేర్కొంది. అలాగే 2023లో మూడు డోప్ టెస్ట్‌లకు కూడా హాజరుకాని కారణంగా హర్యానాకు చెందిన పర్వేజ్ ఖాన్‌పై మరో రెండేళ్ల నిషేధం విధిస్తున్నట్లు తెలిపింది.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

- ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందగా, ఇద్దరు గాయపడిన సంఘటన మంగళవారం చిత్తూరు పట్టణ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. చిత్తూరు మార్కెట్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం బుధవారం నిర్వహిస్తుండడంతో బ్యానర్లు, హోర్డింగ్ ఏర్పాటు కోసం వేలూరు నుండి మేస్త్రి ద్వారా కొందరు యువకులను చిత్తూరుకు తీసుకొచ్చారు. హైరోడ్డులోని ఎస్‌బిఐ బ్యాంకు ముందు తమిళనాడు వేలూరు నుండి వచ్చిన యువకులు భారీ కట్ అవుట్ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగల తగలడంతో ముగ్గురు యువకులు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. విద్యుత్ శాఖకు గురైన యువకులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా వేలూరుకు చెందిన ఆనంద్ (19) మార్గ మధ్యంలోనే మృతి చెందాడు. మరో ఇద్దరి యువకులకు గాయాలు కావడంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన వన్ టౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

భూస్వాధీనంతో రైతులకు నష్టం

- ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-గుత్తి (అనంతపురం)

సోలార్ ప్రాజెక్టుల పేరుతో సాగు భూములను తీసుకోవడం ద్వారా దానిపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గుత్తి మండలం బేతాపల్లి గ్రామంలో సోలార్ కోసం తీసుకున్న భూములను రైతుసంఘం నాయకులు మంగళవారం పరిశీలించారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరరెడ్డి, జిల్లా నాయకులు దస్తగిరి, ఈశ్వర రెడ్డి, కెవిపిఎస్ మండల కార్యదర్శి మల్లికార్జున తదితరులు ఆ ప్రాంతంలో పర్యటించి రైతులతో మాట్లాడారు. అనంతరం గుత్తి పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... బేతాపల్లి గ్రామంలో 17వేల ఎకరాల భూముల సేకరణకు సోలార్ ప్రాజెక్టు సిద్ధమైందన్నారు. సోలార్ ప్రాజెక్టు కోసం జరుగుతున్న భూసేకరణతో రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎకరాకు రూ.20వేలు లీజు ఇస్తామన్న సోలార్ సంస్థ ప్రస్తుతం రూ.30వేలు ఇస్తామని ప్రచారం చేసుకుటోందన్నారు. గతంలో సోలార్ ప్రాజెక్టులు నిర్మించిన ప్రాంతాల్లో ఏ ఒక్కరికీ ఉద్యోగం వచ్చిన దాఖలాలు లేవన్నారు. సోలార్ కంపెనీలు భూమి కొనుగోలుకు పెడుతున్న నియమ నిబంధనలు రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. 30 ఏళ్ల లీజు ఒప్పందంతో రైతు దీర్ఘకాలంలో భూమి మీద హక్కు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. రైతుల ద్వారా భూములు తీసుకున్న సోలార్ కంపెనీ ఆ భూములను బ్యాంకులో తాకట్టు పెట్టి పెద్ద మొత్తంలో రుణం తీసుకుని, బ్యాంకుకు తిరిగి ఆ రుణం చెల్లించకపోతే భూమిపై రైతు హక్కు కోల్పోతాడన్నారు. రైతుకు సోలార్ కంపెనీకి వివాదం వస్తే కోర్టుకు వెళ్లాలంటే సోలార్ కంపెనీ కార్పొరేట్ సిటీలో ఉండే కోర్టులోనే కేసు వేసే నిబంధన ఉందని ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం భూములు లీజుకు తీసుకునే అంశాన్ని పున:పరిశీలించాలన్నారు. లీజు ఒప్పందం 10 ఏళ్లు దాటకుండా ఉండాలన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు కౌలు 30 శాతం అదనంగా కలిపి ఇవ్వాలన్నారు. రైతుకు వ్యతిరేకమైన షరతులన్నింటినీ రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వి.నిర్మల, మహిళ సంఘం మండల కార్యదర్శి ఎన్.రేణుకమ్మ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్, వ్యకాసం మండల కార్యదర్శి ఎం.మల్లేష్, అధ్యక్షులు చందు, నారాయణ స్వామి పాల్గొన్నారు.

సంక్షోభంలో టెక్స్‌టైల్స్ పరిశ్రమ

- అమెరికా సుంకాల దెబ్బతో స్తంభించిన వ్యాపారం
- లక్షలాది మంది కార్మికుల ఉపాధికి పొంచి ఉన్న ప్రమాదం
- రాబోయే సీజన్లో పత్తి రైతులపైనా తీవ్ర ప్రభావం!

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలోని పత్తిమిల్లు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

అమెరికా సుంకాల భారంతో రాష్ట్రంలోని టెక్స్‌టైల్ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతోంది. గత పది సంవత్సరాలుగా నష్టాల ఊబిలో చిక్కుకున్న దాదాపు 50 శాతం మిల్లులు మూతపడ్డాయి. విద్యుత్తు ఛార్జీల భారంతో ఈ నష్టాలు మరింత పెరిగాయి. దీంతో, తీవ్ర నష్టాలతో అల్లాడుతున్న టెక్స్‌టైల్ మిల్లులను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలు కోలుకోలేని దెబ్బతీశాయి. రాష్ట్రంలో 130 టెక్స్‌టైల్ మిల్లులు ఉండేవి. వాటిలో 60 మిల్లులు ఇప్పటికే మూతపడ్డాయి. ప్రస్తుతం నడుస్తున్న 70 మిల్లులూ నష్టాల బాటలోనే ఉన్నాయి. వస్త్ర రంగంలోని వివిధ ఉత్పత్తుల ఎగుమతికి అమెరికా విధించిన 50 శాతం సుంకాలు మిల్లులను, పత్తి వ్యాపారులను కోలుకోలేని దెబ్బతీసింది. ఈ నేపథ్యంలో రాబోయే సీజన్లో రైతుల నుంచి పత్తి కొనుగోలు తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయి. దేశం మొత్తమ్మీద ఏటా మూడు లక్షల కోట్ల బేళ్ల పత్తి ఉత్పత్తి అవుతోంది. ఇందులో లక్ష బేళ్ల పత్తిని మాత్రమే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిపిఐ) కొనుగోలు చేస్తోంది. మిగతా రెండు లక్షల బేళ్ల పత్తిని ప్రైవేటు వ్యాపారులే కొనుగోలు చేస్తున్నారు. ఈ దృష్ట్యా రాబోయే సీజన్లో రైతులకు కనీస మద్దతు ధర ఎంతవరకు లభిస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. గత 15 రోజులుగా వస్త్ర రంగానికి చెందిన అన్ని రకాల ఎగుమతులూ ఆగిపోయాయి. దూది తయారీ నుంచి వస్త్రాల తయారీ వరకు కార్యకలాపాలు నిలిచిపోయాయి. ప్రస్తుతం మిల్లుల నుంచి దారం, వస్త్రాలు కొనేవారు కరువయ్యారు. రాష్ట్రంలో ప్రస్తుతం పనిచేస్తోన్న టెక్స్‌టైల్ మిల్లుల్లో దాదాపు మూడు లక్ష మంది కార్మికులు పనిచేస్తున్నారు. ప్రస్తుతం వీరికి రోజువారి పనులు తగ్గిపోయాయి. పరోక్షంగా మరో రెండు లక్షల మంది కార్మికులు వివిధ స్థాయిల్లో పనిచేస్తుంటారు. వీరికీ ఉపాధి కరువైంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

విద్యుత్ ఛార్జీల భారంతో మొదలైన సంక్షోభం అమెరికా అధ్యక్షులు ట్రంపు సుంకాల పెంపుతో ఎగుమతులు నిలిచిపోయి టెక్స్‌టైల్స్ మిల్లులన్నీ మరింత ప్రమాదంలో పడ్డాయి. గత పదేళ్లగా రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రీ రాయితీలు ఇవ్వడం లేదు. గత ప్రభుత్వం విధించిన అదనపు విద్యుత్ సుంకాల వల్ల టెక్స్‌టైల్ పరిశ్రమలు మరింత ఇబ్బందుల్లో పడ్డాయి. విద్యుత్ సబ్సిడీల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెయ్యి కోట్ల రూపాయలు రావాల్సి ఉంది. విద్యుత్ టారిఫ్‌ను తగ్గించి మిల్లులను ఆదుకోవాలి. ఒక మిల్లును నడపడానికి ఏడాదికి రెండు కోట్ల రూపాయలు ఖర్చు అయితే, అందులో కోటి పది లక్షల రూపాయలు విద్యుత్తు బిల్లులకు సంబంధించినవే ఉంటున్నాయి. విద్యుత్ బిల్లులో యూనిట్‌కు రెండు రూపాయలు సబ్సిడీ ఇవ్వాలి. అమెరికా సుంకాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని ఆ భారాన్ని భరించాలి. మిల్లులు మనుగడ సాగించేందుకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

-స్వామినేని కోటేశ్వరరావు, రాష్ట్ర టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

చిన్నబోనున్న చిత్తూరు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

66 మండలాలతో కుప్పం నుంచి నగరి వరకు రాష్ట్రంలో రెండో అతిపెద్ద జిల్లాగా ఉన్న చిత్తూరు జిల్లా విభజనలతో చిన్నబోనుందా అంటే అవుననే చెప్పాలి. గత ప్రభుత్వంలో జిల్లాల పున్వర్ విభజనతో ఉమ్మడి చిత్తూరు జిల్లా మూడు ముక్కలైంది. తిరుపతి, అన్నమయ్య జిల్లాలో కొన్ని మండలాలు కలిసి పోయాయి. ప్రస్తుతం 33 మండలాలతో ఉన్న చిత్తూరు జిల్లా కుటమి ప్రభుత్వం చేపట్టనున్న జిల్లాల విభజనలో నగరి తిరుపతి జిల్లాలో కలిపేస్తే, పుంగనూరు అన్నమయ్య జిల్లాలో కలసిపోతే 22 మండలాలకే పరిమితం కావాల్సి వస్తుంది. జిల్లాల విభజనతో విద్య, వైద్య, పారిశ్రామిక, పర్యాటక ప్రాంతాలను కొల్పోయిన చిత్తూరు మరోమారు పరిపాలన సౌల్యం పేరిట ప్రభుత్వం చేపడుతున్న విజనతో చిక్కిపోనుంది. ఈ మేరకు ఇప్పటికే కసరత్తు మొదలైంది. జిల్లాల పునర్ వ్యవస్థీకరణ కోసం మంత్రివర్గ సబ్ కమిటినీ ఏర్పాటు చేశారు. పుంగనూరు నియోజవర్గంలోని ఆరు మండలాలను మదనపల్లి రెవెన్యూ మార్చేందుకు రెవెన్యూ శాఖ నోటిఫికేషన్ జారీ చేసి ప్రజల అభిప్రాయాలను సేకరించింది. పుంగనూరు ఆరు మండలాలు అన్నమయ్య జిల్లాలో కలిపిస్తే నింద్ర, విజయపురం మండలాలు తిరుపతి ఇజల్లాలో కలిపేస్తే చిత్తూరు జిల్లా 22 మండలాలకే పరిమితం కావాల్సి వస్తుంది. ఇప్పటికే తిరుపతి ప్రత్యేక జిల్లా విడిపోయాక చిత్తూరు విద్య, వైద్యం, పారిశ్రామికంగా వెనుకబడింది. జిల్లా కేంద్రంలో ఒక్క యూనివర్శిటీ కూడా లేదు. సహకార షుగర్ ప్యాక్టరీ, విజయ సహకార డెయిరీ న్యూట్రిన్ ఫ్యాక్టరీ మూతపడ్డంతో ఉపాధి అవకాశాలు అంతతమాత్రంగా ఉన్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో విద్య, వైద్య, పారిశ్రామిక రంగాలను అభివృద్ధి చేసేలా నిధులు కేటాయించాలని జిల్లా ప్రజానీకం కోరుతోంది.

ప్రజల సౌలభ్యం దృష్టిలో పెట్టుకోవాలి

జిల్లాల పున్వర్‌విభజన పేరిట ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజకీయ స్వార్థం కోసం కాకుండా ప్రజల జీవన ప్రమాణాల పెంపు, భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాల విభజన చేపట్టాలి. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలి. శాస్త్రీయ పద్ధతిలో విభజన అనేది ఉండాలి. స్వార్థ రాజకీయాల కోసం విభజనలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరి కాదు. జిల్లా విభజన తరువాత విద్య, వైద్య, పారిశ్రామికంగా వెనుకబడిన చిత్తూరు జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేలా ప్రభుత్వం నిధులు మంజురు చేయడం తో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా పరిశ్రమలను ఏర్పాటు చేయాలి.

వాడ గంగరాజు, సిపిఎం జిల్లా కన్వీనర్

పాఠశాల బస్సును ఢీకొన్న లారీ

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

విద్యార్థులను ఎక్కించుకోవడానికి ఆపిన పాఠశాల బస్‌ను వెనక నుంచి వచ్చిన లారీ ఢీ కొట్టడంతో బస్సులో ఉన్న విద్యార్థులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన ఘటన మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జంగారెడ్డిగూడెం ప్రతిభ పాఠశాలకు చెందిన బస్ లక్ష్మీపురం సెంటర్‌లో విద్యార్థులను ఎక్కించుకోవడానికి ఆగింది. అయితే ఎదురుగా లారీ వస్తుండటంతో వెనక నుంచి వచ్చే లారీ బస్‌ను చివర ఢీ కొట్టి ఆగింది. దీంతో బస్‌లో కూర్చున్న విద్యార్థులు భయ భ్రాంతులకు గురయ్యారు. వెంటనే లారీ డ్రైవర్ లారీని నిలిపివేయడం తో పెను ప్రమాదం తప్పిందని అంత ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో బస్‌లో ఉన్న పిల్లలెవ్వరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

రోడ్డెక్కిన గ్రీన్‌ఫీల్డ్ హైవే భూనిర్వాసిత రైతులు

ప్రజాశక్తి - చింతలపూడి

గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని, గ్రీన్‌ఫీల్డ్ హైవే భూనిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రీన్‌ఫీల్డ్ హైవే భూనిర్వాసిత రైతుల పోరాట కమిటీ, ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో మంగళవారం రేచర్ల వద్ద రైతులు రోడ్డెక్కారు. తమ సమస్యలు పరిష్కరించాలని నినదించారు. ఈ సందర్భంగా ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించకపోవడం దారుణమని విమర్శిం చారు. రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గాలు లేక, పంటలు తెచ్చుకునే అవకాశం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకచోట్ల అండర్ పాస్‌లు తగినంత ఎత్తు, వెడల్పుతో నిర్మించకపోవడంతో గ్రామాల మధ్య రాకపోకలకూ ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే వల్ల ప్రతి గ్రామపరిధిలో సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే అథారిటీ, రెవెన్యూ, భూసేకరణ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలవారీగా రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే భూనిర్వాసిత రైతుల సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలన్నారు. పోరాట కమిటీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, చీకటి శ్రీనివాసరావు, ఎపి రైతుసంఘం నాయకులు పి.పాండురంగారావు, సిఐటియు జిల్లా నాయకులు ఆర్‌విఎస్.నారాయణ తదితరులు మాట్లాడుతూ రేచర్ల ఎగ్జిట్ వద్ద రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గం లేదన్నారు. సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేస్తామని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అధికారులు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. భూసేకరణలో రైతులకు అన్యాయం జరిగిందన్నారు. రేచర్ల నుండి లింగగూడెం వరకు ఉన్న అన్ని గ్రామాల పరిధిలో గ్రీన్‌ఫీల్డ్ హైవే వల్ల అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు కొనకళ్ల రాఘవరావు, ఉప్పల శ్రీనివాసరావు, ఆది జగన్, ఆది ధర్మారావు, కెక్కిరాల ఉపేంద్ర, బులుసు సతీష్, హరికృష్ణ, చీకటి సర్వేశ్వరరావు, పర్వతనేని మురళీ, పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిశీలించిన చింతలపూడి ఎంఎల్‌ఎ, అధికారులు

ఎపి రైతుసంఘం వినతి మేరకు జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో హైవే అథారిటీ అధికారులు, రెవెన్యూ అధికారులు, కెఎంవిఎల్ రోడ్డు నిర్మాణ సంస్థ మేనేజర్ తదితరులు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం వల్ల రైతులకు, ప్రజలకు వస్తున్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలు ఏకరువు పెట్టారు. తమ సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారని నిలదీశారు. ఈలోపు చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్ అక్కడకు చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరారు. ఈ మేరకు వినతి పత్రాలు అందజేశారు.

కృష్ణా, గోదావరి తగ్గుముఖం

- ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ
- శ్రీశైలానికి తగ్గిన వరద

ధవళేశ్వరం కాటన్‌బ్యారేజీవద్ద సముద్రంలోకి విడుదలవుతున్న వరద నీరు

ప్రజాశక్తి - యంత్రాంగం

కృష్ణా, గోదావరికి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. సోమవారం భద్రాచలం వద్ద 42.05 అడుగులకు చేరిన వరద మంగళవారానికి 41.30 అడుగులకు చేరుకుంది. దీంతో ధవళేశ్వరం కాటన్ బ్యారేజీకీ వరద తగ్గింది. సోమవారం రాత్రి వరకూ మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి ఉన్న ప్రవాహం మంగళవారం సాయంత్రానికి 11.60 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. బ్యారేజీకి చెందిన 175 గేట్లను ఎత్తి 9,59,983 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం వరద నీటి ప్రవాహం తగ్గినప్పటికీ మళ్లీ పెరిగే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు పేర్కొన్నారు. లంకగ్రామాల ప్రజలు అప్రమత్తంగానే ఉండాలని సూచించారు.

ముంపులోనే పలు గ్రామాలు

గోదావరి, శబరి తగ్గుముఖం పట్టినా పోలవరం ముంపు గ్రామాల్లో దయనీయ పరిస్థితులే కనిపిస్తున్నాయి. గోదావరి, శబరి బ్యాక్ వాటర్ వల్ల వీఆర్.పురం మండలంలోని అడవి వెంకన్నగూడెం, తుష్టివారిగూడెం, చింత రేగుపల్లి, కన్నాయిగూడెం, శ్రీరామగిరి, రామవరం గ్రామాల్లో ఇళ్ల చుట్టూ నీరు చేరింది. ఆయా ప్రాంతాలు ముంపులోనే ఉన్నాయి. దీంతో వారు గుట్టలపై గుడారాల్లోనే ఉన్నారు. గిరిజనులంటే ప్రభుత్వానికి చిన్న చూపుగా ఉందని, పోలవరం ప్రాజెక్టు కోసం సర్వస్వం త్యాగం చేసిన తమపై నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదని వరద బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో నిదానంగా తగ్గుతోంది. కుక్కునూరు-దాచారం మధ్య గుండేటి వాగు కాజ్‌వే, ముత్యాలంపాడు-వింజరం మధ్య పాలవాగు కాజ్‌వే, ఎద్దువాగు కాజ్‌వే ఇంకా ముంపులోనే ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లాలో వశిష్ట గోదావరి తగ్గుముఖం పట్టడంతో లంక గ్రామాల ప్రజలతోపాటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రవాహ ఉధృతి ఎక్కువగానే ఉండటంతో లంక గ్రామాల మధ్య పడవ రాకపోకలకు అధికారులు అనుమతులు ఇవ్వలేదు.

శాంతించిన తమ్మిలేరు

ఏలూరు ప్రజలను బెంబేలెత్తించిన తమ్మిలేరు శాంతించింది. నాగిరెడ్డిగూడెంలోని తమ్మిలేరు రిజర్వాయర్‌లో ఇన్‌ఫ్లో పెరగడంతో సోమవారం రాత్రి ఆరు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. దీంతో తమ్మిలేరు ఉధృతంగా ప్రవహించింది. శనివారపుపేట కాజ్‌వేపై రెండు అడుగుల మేర వరద నీరు ప్రవహించడంతో సోమవారం అర్ధరాత్రి నుంచి కాజ్‌వేపై రాకపోకలు నిలిపివేశారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు తమ్మిలేరు తగ్గుముఖం పట్టింది. శనివారపుపేట కాజ్‌వేపై అడుగు మేర మీరు తగ్గడంతోపాటు సాయంత్రానికి కాజ్‌వే పైనుంచి పూర్తిగా ప్రవాహం తగ్గింది.

ప్రకాశం బ్యారేజీ వద్ద నిలకడగా వరద

కృష్ణా ఎగువ పరివాహకం జూరాల నుంచి 1,06,304 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 71, 519 క్యూసెక్కులతో కలిసి శ్రీశైలానికి 1,77,823 క్యూసెక్కుల వరద వస్తోంది. బ్యారేజీ మూడు గేట్లను పది అడుగుల మేర ఎత్తి 79,818 క్యూసెక్కులను దిగువ సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీకి ఇన్‌ఫ్లో 3,52,772 ఉండగా అవుట్ ఫ్లో కూడా అదే విధంగా ఉంది. ఎగువ నుంచి వస్తున్న వరద జలాలను వచ్చినట్లుగా సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

ఫలితాన్ని చూపుతున్న వైసిపి చొరవ

- పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు ఫలితాన్ని చూపుతున్నాయని పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. కొప్పర్తిలో 2022-23లో ఇఎంసికి వచ్చిన టెక్నోడోమ్, టెక్సానా సంస్థలు వెంటనే పనులు మొదలుపెట్టగా వాటిల్లో శరవేగంగా ఉత్పత్తి మొదలైందని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌కు 2021లో ఎస్‌టిపిఐ నుండి అనుమతి వచ్చిందని పేర్కొన్నారు. దీంతో కొప్పర్తిలో మెగా ఇండస్ట్రియల్ హబ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. దాని ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని జగన్ తెలిపారు.

ప్రతిపక్షంగా గుర్తించేందుకు ఎందుకు భయం : సజ్జల

వైసిపిని ప్రతిపక్షంగా గుర్తించేందుకు కూటమి ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ఆ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షనేతగా గుర్తింపు ఇస్తే జగన్ అసెంబ్లీకి వస్తారని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడ బయటపెడతారోననే గుబులు ప్రభుత్వంలో ఉందని అన్నారు. మీడియా ద్వారా జగన్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు లేవని తెలిపారు. ప్రజల్లోకి వెళ్లే ధైర్యం కూటమి ఎమ్మెల్యేలకు లేదని అన్నారు. సుపరిపాలన అంటూ ఇంటింటికీ వెళ్లే కార్యక్రమాన్ని ఎందుకు కొనసాగించలేకపోతున్నారో తెలిపాలని ప్రశ్నించారు.

ప్రతి గుండెనూ కదిలించిన వైఎస్ఆర్

రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని సజ్జల పేర్కొన్నారు. ప్రజల హృదయాల్లో ఆయన స్థానం ఎప్పటికీ చెరిగిపోదని అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యకర్తలు రక్తదానం, అన్నదానం నిర్వహించారు. వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు, పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.

టిడిపిని రక్షించిన చంద్రబాబు

- పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్‌టిఆర్‌ను ఆవహించిన ఒక దుష్టశక్తి కబంధ హస్తాల నుంచి టిడిపిని రక్షించిన మహాశక్తి చంద్రబాబు నాయుడు అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు. టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు తీసుకున్న అసాధారణ నిర్ణయానికి 1999 ఎన్నికల్లో ప్రజలందరూ ఆయనకు జైకొట్టి అధికారం ఇచ్చారని చెప్పారు. నాడు చంద్రబాబు పగ్గాలు చేపట్టకపోతే ఆ దుష్టశక్తి చేతిలో టిడిపి కనుమరుగైపోయేదని తెలిపారు. చేయని తప్పుకు మూడు దశాబ్దాల నుంచి వెన్నుపోటు అనే నిందను చంద్రబాబు మోస్తున్నారని అన్నారు. వైసిపి అధినేత జగనే అసలైన వెన్నుపోటుదారుడని విమర్శించారు. ఎవరు వెన్నుపోటుదారుడో తెల్చుకుందామా? అని సవాల్ విసిరారు.

జిఎస్‌టి వసూళ్లపై ఇప్పుడేమంటావు జగన్? : విజయ్‌కుమార్

రాష్ట్రంలో రికార్డు జిఎస్‌టి వసూళ్లపై ఇప్పుడేమంటావని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని టిడిపి అధికార ప్రతినిధి, ఎపి బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సామాజిక మాధ్యమంలో విమర్శలు చేయడం జగన్‌కు పరిపాటిగా మారిందని మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. వైసిపి విమర్శలను పటాపంచలు చేస్తూ ఆగస్టులో జిఎస్‌టి వసూళ్లు రూ.3,989 కోట్లతో రికార్డు స్థాయిలో వచ్చాయని తెలిపారు.

పిఎస్ మొత్తాన్ని కవర్ చేయని సిసి కెమెరాలు

- అడ్వకేట్ కమిషన్ నివేదిక

ప్రజాశక్తి-అమరావతి

పోలీస్ స్టేషన్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినా.. అవి మొత్తం పోలీస్ స్టేషన్‌ను కవర్ చేసేలా ఏర్పాటు చేయలేదని హైకోర్టుకు అడ్వకేట్ కమిషనర్ ఎంఆర్‌కె చక్రవర్తి నివేదించారు. పూర్వపు కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలోని పెనమలూరు, అమరావతి, తుళ్లూరు, అరండల్‌పేట, నల్లపాడు, మంగళగిరి పట్టణ పోలీస్‌స్టేషన్లను పరిశీలిస్తే సిసి కెమెరాలు మొత్తం పోలీస్ స్టేషన్‌ను కవర్ చేసేలా ఏర్పాటు చేయలేదని గుర్తించినట్లు చెప్పారు. ఒక్కో పిఎస్‌లో సగటున 10 సిసి కెమెరాలు ఉన్నాయన్నారు. మొత్తం పిఎస్ అంతా కవర్ చేయాలంటే సిసి కెమెరాల సంఖ్య పెంచాలన్నారు. రెండు ఫ్లోర్లు ఉంటే కింది ఫ్లోర్‌లోనే ఉన్నాయన్నారు. డిజిటల్ వీడియో రికార్డర్ నుండి ఫుటేజ్ తీసుకునే అవకాశం లేదని పోలీసులు చెప్పారని తెలిపారు. ఏదైనా ఫిర్యాదులు వచ్చినప్పుడు ఎస్‌పి ఆఫీసు నుంచి ఇ-మెయిల్ ద్వారా ఫుటేజి పంపిస్తున్నారని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో పాస్వర్డ్ ఇస్తారని చెప్పారు. వీటి పర్యవేక్షణకు ఎవరూ లేరన్నారు. వీడియో రికార్డింగ్, దాని లభ్యత, డివిఆర్ నుంచి ఫుటేజ్ సేకరించే సమాచారం ఇవ్వలేదన్నారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది స్పందిస్తూ.. వివరాలు సమర్పించేందుకు గడువు కావాలని కోరారు. దీంతో విచారణ బుధవారానికి వాయిదా వేస్తూ జస్టిస్ ఆర్ రఘునందన్‌రావు, జస్టిస్ టిసిడి శేఖర్‌తో కూడిన డివిజన్ బెంచ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. సుమారు ఐదేళ్ల క్రితం న్యాయవాది తాండవ యేగేష్ వేసిన పిల్‌లో వెలువడిన ఉత్తర్వులు అమలు కాకపోవడంతో కోర్టు ధిక్కరణ పిటిషన్‌లో అడ్వకేట్ కమిషన్ నివేదిక ఇచ్చింది.

రాష్ట్ర విద్యా విధానం అమలు భేష్

- గుజరాత్ సమగ్రశిక్ష అధికారుల బృందం ప్రశంసలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శణీయమని, ఆచరణీయమని గుజరాత్ సమగ్రశిక్ష అధికారుల బృందం ప్రశంసించింది. రాష్ట్రంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా సమగ్రశిక్ష ఎస్‌సిడి బి శ్రీనివాసరావు ఆధ్వర్యాన పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్‌ను మంగళవారం గుజరాత్ బృందం కలిసింది. రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వ కృషి గురించి శ్రీనివాసరావు వివరించారు. గుజరాత్‌లో కెజిబివిల్లో వసతి ఒకచోట, చదువు మరోచోట ఉంటుందని గుజరాత్ ప్రతినిధులు చెప్పారు. గుజరాత్‌లో కూడా ఎపిలో అమలు చేస్తున్నట్లు చదువుకున్న చోటే వసతితోపాటు, నర్స్, నైట్ డ్యూటీ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కెజిబివి విధానాన్ని అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సమగ్రశిక్ష గుజరాత్ డైరెక్టర్ రంజిత్ కుమార్, కార్యదర్శి శిల్పా పటేల్, అధికారులు ఆసిఫ్‌సావంత్, ప్రతీక్ భట్ తదితరులు పాల్గొన్నారు.

సికిల్‌సెల్ ఎనీమియాతో విద్యార్థిని మృతి

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

ప్రజాశక్తి -అనంతగిరి (అల్లూరి జిల్లా)

అల్లూరి జిల్లా అనంతగిరి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల 1కి చెందిన విద్యార్థిని సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధితో మృతి ,చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎగువశోభ పంచాయితీ హెక్టాగుడ గ్రామానికి చెందిన కిల్లో అవంతిక బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. అనారోగ్యంతో బాధపడుతూ గత నెల 31న ఆదివారం తన స్వగృహంలో మృతి చెందింది. పాఠశాలలో ఉన్నప్పుడే అనారోగ్యానికి గురైన బాలికను పాఠశాల హెచ్‌ఎం శ్యాంసుందర్, డిప్యూటీ వార్డెన్ ఆసుపత్రిలో చేర్పించి వైద్యసేవలు అందించాల్సిందిపోయి, నిర్లక్ష్యంగా విద్యార్థినిని ఇంటికి పంపించారు. ఇంటివద్ద ఎటువంటి వైద్యసేవలూ అందకపోవడంతో ఆరోగ్యం విషమించి మృతి చెందింది. విద్యార్థిని అనారోగ్యం చేసినప్పుడు స్పందించని హెచ్‌ఎం, వార్డెన్ ఇతర యాజమాన్య ప్రతినిధులు, బాలిక మృతి తర్వాత విషయం బయటకు పొక్కకుండా కుటుంబసభ్యులతో సంప్రదింపులకు వచ్చారు. తమ బిడ్డకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదని విద్యార్థిని తల్లిదండ్రులు అంటున్నారు. దీనిపై కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులైన హెచ్‌ఎం, వార్డెన్లపై కఠినచర్యలు చేపట్టాలని స్థానిక సర్పంచ్ సొమ్మెల రూతు డిమాండ్ చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

ఎన్‌డిఎస్‌ఎ నివేదిక ఆధారంగా విచారణ

- కాళేశ్వరంపై సిబిఐకి సర్కారు లేఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఎ) నివేదిక ఆధారంగా సిబిఐ విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిఫారసు చేసింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నట్టు గుర్తించిందని, ప్రణాళిక, డిజైన్, నాణ్యత, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. అందుకే ఈ అంశంపై సిబిఐతో విచారణ జరిపించాలని కోరింది. జస్టిస్ పిసి ఘోష్ కమిటీ కూడా విచారణ జరిపి లోపాలను గుర్తించిందని తెలిపింది. ఎన్‌డిఎస్‌ఎ నివేదిక అసెంబ్లీలో చర్చించామని లేఖలో ప్రభుత్వం పేర్కొంది. మరోవైపు రాష్ట్రానికి సిబిఐ రాకుండా గతంలో ఉన్న ఆదేశాలను సడలిస్తూ జిఒ నెంబరు 104ను విడుదల చేస్తూ హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవిగుప్తా ఆదేశాలు ఇచ్చారు. పాత జిఒ 51లో మార్పులు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీచేశారు. సిబిఐ విచారణకు అన్ని విధాలుగా సహకరిస్తామని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం రాసిన లేఖ తమకు అందిందంటూ సిబిఐ హైదరాబాద్ శాఖ సిఐ రశీదును సర్కారుకు ఇచ్చారు.

కాంగ్రెస్ నేత పవన్ ఖేరాకు ఇసి నోటీసులు

న్యూఢిల్లీ : రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఓటరు లిస్టుల్లో పేరు ఉన్నందుకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పవన్ ఖేరాకు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని న్యూఢిల్లీ జిల్లా ఎన్నికల అధికారి సోషల్ మీడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. నోటీసుల కాపీని కూడా జత చేశారు. 'మీరు ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలో పేరును నమోదు చేసుకున్నారని మా దృష్టికి వచ్చింది. ఈ విధంగా నమోదు చేసుకోవడం ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 ప్రకారం శిక్షార్హమైన నేరం. కాబట్టి ఈ చట్టం ప్రకారం ఎందుకు చర్య తీసుకోకూడదో ఈ నెల 8 ఉదయం 11 గంటల లోగా వివరణ ఇవ్వండి' అని నోటీసులో ఇసి పేర్కొంది. పవన్ ఖేరాకు రెండు నియోజకవర్గాల్లో ఓటరుగా పేరు ఉందని బిజెపి నాయకులు ఆరోపించిన కొన్ని గంటల్లోనే ఇసి ఈ నోటీసు జారీ చేయడం గమనార్హం.

పాలేకర్‌కు అవార్డు అందజేస్తున్న తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, కెవిపి, రఘువీరా రెడ్డి తదితరులు

ప్రాణహిత ప్రాజెక్టును పూర్తి చేస్తాం

- వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డు ప్రదానోత్సవంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంకురార్పణ చేసిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేసి వైఎస్ఆర్ కలను నిజం చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమెస్కో విజయ్ కుమార్ ఆధ్వర్యాన మంగళవారం హైదరాబాద్‌లో డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో కృషి చేస్తున్న సుభాష్ పాలేకర్, సి.సుధ, సి.నాగేశ్వరరావు దంపతులకు ఈ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలను, రైతులను ఆదుకోవడంలో వైఎస్ఆర్ తనదైన ముద్ర వేశారని కొనియాడారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ... వైఎస్ఆర్ ఆలోచనను, కాంగ్రెస్ భావజాలాన్ని రేవంత్ సర్కార్ అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల పాల్గొన్నారు.

బిల్లులపై నాన్చుతుంటే కోర్టులకు రండి

- గవర్నర్ల వ్యవహారంపై సుప్రీంకోర్టు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

చట్టసభలు చేసిన బిల్లులపై నిర్ణయం తీసుకోకుండా జాప్యం చేస్తున్నారన్న ఒకట్రెండు ఉదంతాలను కారణంగా చూపి సార్వత్రికంగా కాలపరిమితిని నిర్దేశించడం సబబు కాదని సుప్రీంకోర్టు ధర్మాసనం మౌఖికంగా పేర్కొంది. ఇలాంటి సందర్భాల్లో న్యాయస్థానాలను ఆశ్రయిస్తే తాము సంబంధిత కేసులో వాస్తవాలను అనుసరించి కాల పరిమితిని నిర్దేశిస్తూ ఆదేశాలు జారీ చేయగలమని పేర్కొంది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను క్లియర్ చేయడంలో గవర్నర్, రాష్ట్రపతి జాప్యం చేయడంపై తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణ ఆరో రోజు మంగళవారం కొనసాగింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ ఎఎస్ చందూర్కర్‌తో కూడిన ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ విచారణ చేపడుతున్న సంగతి తెలిసిందే.

తమిళనాడు తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ తమిళనాడు గవర్నర్ కేసులో ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం నిర్ణయించిన 3 నెలల కాలపరిమితిని సమర్థిస్తూ వాదనలు వినిపించారు. గవర్నర్లు బిల్లులను నిరవధికంగా నిలిపివేసిన సందర్భాలు పదేపదే జరుగుతున్నాయని, నిర్ణీత కాల పరిమితి అవసరమని ఆయన వాదించారు. అయితే రాష్ట్రపతి, గవర్నర్ల అధికారాలకు సంబంధించి ఆర్టికల్ 142 కింద సార్వత్రిక సూత్రాన్ని (స్ట్రెయిట్ జాకెట్) రూపొందించగలమా? అని సిజెఐ గవాయ్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. దీనికి సింఘ్వీ స్పందిస్తూ తీవ్ర జాప్యాన్ని కచ్చితంగా నివారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆర్టికల్ 200, 201 కింద అధికారాల విషయంలో సార్వత్రిక కాల పరిమితి కచ్చితంగా అవసరమని ఆయన నొక్కి చెప్పారు. ఆర్టికల్ 200, 201 గడువు ఏదీ నిర్దేశించనందున.. ఇప్పుడు కాల పరిమితి నిర్దేశించడమంటే అది రాజ్యాంగాన్ని సవరించడమే అవుతుందని జస్టిస్ విక్రమ్ నాథ్ అన్నారు. అందువల్ల ఇందుకోసం రాజ్యాంగ సవరణ అవసరం అవుతుందని తెలిపారు. ఒకవేళ గడువును నిర్దేశించి..ఆ గడువును రాష్ట్రపతి, గవర్నర్లు పాటించకపోతే తదనంతరం చోటుచేసుకునే పర్యావసనాల మాటేమిటని? ధర్మాసనం ప్రశ్నించింది. ఈ సందేహాన్ని కొనసాగిస్తూ..ఆ విధంగా కోర్టు ధిక్కారానికి పాల్పడితే రాష్ట్రపతిని, గవర్నర్లను అరెస్టు చేసే వీలుంటుందా అంటూ జస్టిస్ నరసింహ, జస్టిస్ విక్రమ్ నాథ్ గవర్నర్ ప్రశ్నించారు. దీనికి సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ బదులిస్తూ అటువంటి సందర్భాల్లో అంటే గడువు తీరిపోయినా నిర్ణయం తెలియజేయని పక్షంలో సదరు బిల్లులకు సమ్మతి లభించనట్లుగా భావించవచ్చునని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో ఇటీవల తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలను సిజెఐ బిఆర్ గవాయ్ ఉదహరించారు. శాసన సభ్యుల అనర్హత పిటిషన్లపై 3 నెలల్లో నిర్ణయం తీసుకోవాలని తాము తెలంగాణ స్పీకర్‌ను ఆదేశించామని, అంతమాత్రాన ఆ ఆదేశాలను ఇతర రాష్ట్రాల శాసనసభల స్పీకర్లందరికీ వర్తింపజేయలేమని పేర్కొన్నారు. అదే తరహాలో రాష్ట్రపతి, గవర్నర్లు ఒకట్రెండు సందర్భాల్లో బిల్లుల విషయంలో జాప్యం చేస్తే ఆ ఒకట్రెండు ఉదంతాలను కారణంగా చూపి సార్వత్రిక కాల పరిమితి విధించజాలం కదా అని సందేహం వెలిబుచ్చారు. అందువల్ల ఇలాంటి సందర్భాల్లో కోర్టులను ఆశ్రయిస్తే వాస్తవాలను పరిశీలించి తగిన ఆదేశాలు జారీ చేసే వీలుంటుందన్నారు. దీనిపై అభిషేక్ సింఘ్వీ స్పందిస్తూ బిల్లులను జాప్యం చేసిన ప్రతిసారీ గవర్నర్ల తీరుపై రాష్ట్రాలు కోర్టులను ఆశ్రయించాలంటే ఆచరణాత్మకంగా ఇబ్బందులు ఎదురవ్వడమే కాకుండా తీవ్ర జాప్యానికి కూడా దారితీసే వీలుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్దిష్ట కాల పరిమితి ఉంటేనే సముచిత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. 'కేసు టూ కేసు' విధానం ఈ సమస్యకు పరిష్కారం కాబోదని, ఆర్టికల్స్ 200, 201 కూడా సార్వత్రిక కాల పరిమితి ఆవశ్యకతను అంతర్లీనంగా ఉద్బోధిస్తున్నాయని తెలిపారు. 'సాధ్యమైనంత త్వరగా' అన్న ప్రస్తావన ఇందుకోసమేనని పేర్కొన్నారు. గవర్నర్ సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆర్టికల్ 200 పేర్కొందని, అది సరిపోదా? అని జస్టిస్ నరసింహ ప్రశ్నించారు. ఈ సాధారణ ఆదేశం సరిపోదని వివిధ రాష్ట్రాల్లో గవర్నర్లు బిల్లులు ఆమోదించని కేసులు స్పష్టం చేస్తున్నాయని సింఘ్వీ తెలిపారు.

సొంత ప్రయోజనాలకే ట్రంప్ ప్రాధాన్యత

- పాక్‌తో వ్యాపార లావాదేవీలు
- అందుకే భారత్‌కు దూరం
- యుఎస్ మాజీ అధికారి జాక్ సులీవాన్

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్‌పై ఆ దేశ మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాక్ సులీవాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ ఎల్లప్పుడూ తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింపజేసుకోవడానికి, వాణిజ్యంగా లాభాలు దండుకోవడానికే ప్రాధాన్యత ఇస్తారని, దేశ ప్రయోజనాలు ఆయనకు పట్టవని జాక్ పేర్కొన్నారు. ప్రపంచ దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలు, ఆంక్షలు విధిస్తున్న నేపథ్యంలో ఒక యూట్యూబ్ ఛానెల్ ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో జాక్ సులీవాన్ ఈ విషయాలు చెప్పారు. పాక్‌తో కుటుంబ వ్యాపారాన్ని మరింత పెంచుకోవడానికే భారత్‌లో ఉన్న సత్సంబంధాలను ట్రంప్ త్యాగం చేశారని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ మద్దతు గల ప్రపంచ లిబర్టీ ఫోరమ్ (డబ్ల్యూఎల్ఎఫ్) పాకిస్తాన్‌లో పెట్టుబడికి, బ్లాక్ చైన్ టెక్నాలజీ అభివృద్ధికి గత ఏప్రెల్‌లో పాక్ క్రిప్టో కరెన్సీ (పిసిసి)తో ఒప్పందం చేసుకుందని ఆయన గుర్తు చేశారు. ఈ విధానాలతో అమెరికా విశ్వసనీయత ప్రమాదంలో పడింద న్నారు. ఇప్పుడు ఏ దేశానికి వెళ్లినా అమెరికాను నమ్మలేమంటున్నారని జాక్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌ను దూరం చేసుకోవడం అమెరికాకు పెద్ద హాని చేస్తుందని తెలిపారు. మిత్ర దేశాలైన జర్మని, జపాన్, కెనాడా కూడా అమెరికా పట్ల అపనమ్మకంగా ఉన్నాయన్నారు. సాంకేతికంగా, ఆర్థికంగా, ప్రతిభ ఉన్న భారత్‌పై సుంకాలు వేయడం సరికాదన్నారు. మరోవైపు ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో భారత్‌పై దాడిని కొనసాగిస్తూనే ఉన్నారు. గతంలో రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని మోడీ యుద్ధంగా అభివర్ణించిన ఆయన.. తాజాగా రష్యా, చైనా అధినేతలు పుతిన్, జిన్‌పింగ్‌తో భారత్ ఎందుకు అంటకాగుతుందో అర్థం కావడంలేదని నోరు పారేసుకున్నారు.

ఉమర్ ఖలీద్, షార్జిల్‌కు బెయిల్ నిరాకరణ

న్యూఢిల్లీ : ఢిల్లీ అల్లర్లకు సంబంధించిన కుట్ర కేసులో దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న విద్యార్థి నేతలు ఉమర్ ఖలీద్, షార్జిల్ ఇమామ్ సహా మొత్తంగా 10 మంది బెయిల్ పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు మంగళవారం తిరస్కరించింది. నిందితులందరినీ జ్యుడీషియల్ కస్టడీలోనే వుంచాలని తీర్పును వెల్లడిస్తూ, వారి అప్పీళ్ళన్నీ తోసిపుచ్చుతున్నట్లు పేర్కొంది. వివిధ బెంచ్‌లు విచారించినా 2022 నుండి హైకోర్టులో సహ నిందితుల బెయిల్ పిటిషన్లు అనేకం పెండింగ్‌లో వున్నాయి. కాగా, తమకు బెయిల్ నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను నిందితులు సవాలు చేశారు. ఉమర్ ఖలీద్ తరపున సీనియర్ న్యాయవాది త్రిదీప్ పయస్ తన వాదనలు వినిపిస్తూ, కేవలం కొన్ని వాట్సాప్ గ్రూపుల్లో వున్నంత మాత్రాన, వాటికి మెసేజ్‌లు పంపకపోయినా లేదా చాటింగ్ చేయకపోయినా అది నేరం కాదని అన్నారు. దాన్ని కుట్ర కింద లెక్కగట్టరాదని అన్నారు. పైగా ఖలీద్ నుండి పోలీసులు నగదు లేదా ఇతరత్రా ఎలాంటి రికవరీలు చేయలేదన్నారు. 2020 ఫిబ్రవరి 23 అర్ధరాత్రి రహస్య సమావేశం జరిగిందనడం కూడా తప్పని అన్నారు. అది బహిరంగ సభ అని, అందులో ఎలాంటి రహస్యాలు లేవని వాదించారు. కేవలం మెసేజ్‌ల ప్రాతిపదికన ఒక వ్యక్తిపై యుఎపిఎ అభియోగాలు మోపలేదని ఖలీద్ సైఫి తరపున సీనియర్ న్యాయవాది రెబెకా జాన్ వాదించారు. వెంటనే తన క్లయింట్‌ను బెయిల్‌పై విడుదల చేయాలన్నారు.

మట్టి చరియల కింద గ్రామం సమాధి

- వెయ్యి మందికి పైగా మృతి
- సజీవంగా మిగిలింది ఒక్కరే
- సూడాన్‌లో పెను విలయం

కొండ చరియల కింద కూరుకుపోయిన తారాసిన్ గ్రామం

ఖార్టూమ్ : ప్రకృతి విలయానికి సుడాన్‌లోని ఒక గ్రామం మొత్తంగా గల్లంతయింది. సూడాన్ పశ్చిమ ప్రాంతంలోని మర్రా పర్వతాల్లో మట్టి చరియలు విరిగిపడటంతో తారాసిన్ అనే గ్రామం పూర్తిగా ఆ చరియల కింద సమాధైపోయింది. గ్రామంలో వెయ్యి మంది పైగా ప్రజలున్నట్లు అంచనా. వీరిలో ఒకే ఒక్కరు సజీవంగా మిగిలినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో 1000 మందికి పైగా మరణించివుంటారని సుడాన్ లిబరేషన్ మూవ్‌మెంట్ ఆర్మీ ప్రకటించింది. ఒకే ఒక్క వ్యక్తి ప్రాణాలతో మిగిలారని పేర్కొంది. కొండచరియలకు తుడిచిపెట్టుకుపోయిన తారసిన్.. డార్ఫర్ ప్రాంతంలోని మధ్య మర్రా పర్వతాల్లో ఉంది. ఈ పర్వత శ్రేణి తక్కువ ఉష్ణోగ్రతలకు, అధిక వర్షపాతానికి ప్రసిద్ధి చెందిందని యునిసెఫ్ తెలిపింది. తారసిన్ గ్రామం రాజధాని ఖార్టూమ్‌కు పశ్చిమంగా దాదాపు 900 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఆదివారం సంభవించిన కొండచరియలు విరిగిపడటం సూడాన్‌లో ఇటీవల కాలంలో అత్యంత ఘోరమైన ప్రకృతి వైపరీత్యాల్లో ఒకటిగా భావిస్తున్నారు. ఈ విషాద సమయంలో తమకు సహాయ సహకారాలు అందించాలని ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ సమాజానికి లిబరేషన్ ఆర్మీ విజ్ఞప్తి చేసింది. కాగా, 2023 ఏప్రిల్ నుంచి సుడాన్‌లో అంతర్యుద్ధం చెలరేగుతోంది. సూడాన్ సైన్యం, తిరుగుబాటు బృందాల మధ్య నిత్యం యుద్ధం జరుగుతోంది. రాజధాని ఖార్టూమ్, మధ్య సుడాన్ వంటి ప్రాంతాలు సైన్యం నియంత్రణలో ఉండగా, పశ్చిమ ప్రాంతంతో పాటు మరికొన్ని ప్రాంతాలు తిరుగుబాటు బృందాల ఆధీనంలో ఉన్నాయి. ఈ పోరాటాల కారణంగా సూడాన్‌లో ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థల సేవలు కూడా అందుబాటులో లేవు. ఈ ఘర్షణల్లో ఇప్పటి వరకు 40 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. కోటి 40 లక్షల మందికి పైగా ఇళ్లను వదిలి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీలు

'హైడ్రో'పై ఆదివాసీల ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

ప్రాజెక్టుకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో అనుమతులు దక్కగా, వాటిపై టిడిపి కూటమి సర్కారు దూకుడుగా వెళ్తోందన్నారు. ఆదివాసీల కష్టాలు పాలకులకు పట్టవా? అని ప్రశ్నించారు. సభలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పి.బాలదేవ్, హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు మజ్జి పార్వతి, భూర్జ సర్పంచి పాంగి మొత్తి, ఎంపిటిసి సభ్యులు మజ్జి హరి, సిపిఎం నాయకులు వి.లక్ష్మణరావు, టి.కృష్ణారావు, వేంగడ సర్పంచ్ సూడపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

సిక్కోలు తీరంపై అదాని కన్ను

(మొదటిపేజీ తరువాయి)

వ్యతిరేకించారు.

ప్రజలు వ్యతిరేకిస్తోన్నా...

జిల్లాలో తీర ప్రాంత వెంబడి టన్నుల కొద్దీ భార లోహాలు ఉండడంతో, వాటిని వెలికితీసి రవాణా చేసుకునేందుకు గతంలో పలు కంపెనీలు ప్రయత్నించాయి. ఆయా ప్రాంతాల్లోని స్థానికులు అడ్డుకోవడంతో తాత్కాలింగా నిలిచిపోయాయి. ఇప్పుడు వాటినీ అదానీ కంపెనీకే కట్టబెడతారన్న చర్చ నడుస్తోంది. భావనపాడు మినరల్ శాండ్ ప్రాజెక్టు పేరుతో ఏడాదికి పది మిలియన్ టన్నుల భార లోహాలు తవ్వకోవడంతోపాటు మినరల్ సెపరేషన్ ప్లాంట్ ఏర్పాటు కోసం ట్రైమెక్స్ హెవీ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేంద్ర ప్రభుత్వం 2015లో అనుమతి ఇచ్చింది. సంతబొమ్మాళి, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో 4,470 ఎకరాలు లీజుకు ఇవ్వడాన్ని అక్కడి ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించడంతో కంపెనీ వెనక్కి తగ్గింది.

నిబంధనలకు తూట్లు!

ప్రభుత్వం మంజూరు చేసిన బీచ్‌శాండ్‌లో విలువైన ఖనిజాలతోపాటు రేడియోధార్మిక లోహాలు ఉండడంతో ప్రైవేట్ సంస్థలకు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వమే తవ్వకాలు చేయాలని అప్పట్లో అనుమతులు ఆపేసింది. ప్రభుత్వం తాజాగా అదానికి కట్టబెట్టనున్న ఎస్.వత్సవలస బీచ్‌శాండ్ మైనింగ్‌లోనూ విలువైన లోహాలతోపాటు రేడియోధార్మిక మూలకాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇలిమినైట్ ప్రాసెసింగ్‌లో మోనజైట్ అనే రేడియోధార్మిక పదార్థం వస్తుందని సమాచారం. ఈ మూలకాలు ఉండే చోట డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటమిక్ ఎనర్జీ తవ్వకాలు చేపట్టాల్సి ఉండగా, వాటిని పక్కనపెట్టి ప్రైవేట్ కంపెనీకి కట్టబెట్టడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సమీపంలోనే అటవీ భూములు

ప్రభుత్వం తాజాగా క్లియరెన్స్ ఇచ్చిన ఎస్.వత్సవలస బీచ్‌శాండ్ మైనింగ్ ప్రాంతంలో వందలాది ఎకరాల్లో అటవీ భూమి ఉంది. అక్కడికి సమీపంలోనే నగర వనం పేరుతో అటవీ శాఖ ప్రస్తుతం వందెకరాల ప్రాంతంలో పార్కును నిర్మిస్తోంది. పర్యాటకులకు, విద్యార్థులకు సముద్ర జల జీవరాశులు, పలురకాల మొక్కలు వంటి వాటిపై అవగాహన కల్పించి పర్యావరణంపై అవగాహన పెంచేందుకు అధ్యయన కేంద్రం తరహాలో దీన్ని నిర్మిస్తున్నారు. అటవీ శాఖ అనుమతుల కోసం మంత్రి కొల్లు రవీంద్ర కేంద్ర అటవీశాఖ మంత్రిని, బీచ్‌శాండ్ మినరల్ ప్రాజెక్టుకు క్లియరెన్స్ ఇవ్వాలని గతేడాది ఆగస్టులో కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేయడం గమనార్హం.

బీచ్ కారిడార్ ప్రాజెక్టు అదాని కోసమేనా?

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతేడాది అక్టోబర్ 31న ఉచిత గ్యాస్ పంపిణీ పథకం కోసం ఇచ్ఛాపురం నియోజకవర్గం ఈదుపురంలో నిర్వహించిన సభలో భోగాపురం నుంచి మూలపేట వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తామంటూ ప్రకటించారు. ఇప్పుడు తాజాగా విశాఖపట్నం నుంచి మూలపేట వరకు బీచ్ కారిడర్ నిర్మిస్తామంటూ చెప్తున్నారు. విశాఖ జిల్లా భీమునిపట్నంలోనూ 225.38 ఎకరాల్లో బీచ్‌శాండ్ తవ్వకాలను అదానికి కట్టబెట్టే అవకాశం ఉండడంతో బీచ్‌శాండ్ మినరల్స్ రవాణా కోసమే బీచ్ కారిడార్ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమన్న ప్రచారం జరుగుతోంది.

రాబోయే రోజుల్లో ఇతర ప్రాంతాల్లోనూ తవ్వకాలు

సిక్కోలు తీరంలోని పలు మండలాల్లో అపారమైన ఖనిజాలు ఉన్నాయి. ఎచ్చెర్ల మండలం కుప్పిలి, కొయ్యాం, ధర్మవరం, బొంతలకోడూరు ప్రాంతంలో ఇలిమినేట్, రుటైల్, జిర్కాన్, గార్నెట్ ఖనిజాలు ఉన్నట్టు 2016లోనే ఎపిఎండిసి అప్పటి జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చింది. ట్రైమెక్స్ కంపెనీ ఏడాదికి 14 మిలియన్ టన్నులు తవ్వుతుందని అందులో పేర్కొంది. చైనా, జపాన్ తదితర దేశాలకు ఎగుమతి చేయనుందని తెలిపింది. ప్రస్తుతం ట్రైమెక్స్ కంపెనీ పక్కకు తప్పుకోవడంతో అదీ రాబోయే రోజుల్లో అదాని కంపెనీకే దక్కొచ్చనే చర్చ నడుస్తోంది. కళింగపట్నం బీచ్‌శాండ్ మినరల్స్ ప్రాజెక్టు పేరుతో గతంలో ట్రైమెక్స్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నా తవ్వకాలు ఆగాయి. ఈ ప్రాజెక్టు కూడా అదాని పరం కానుందనే ప్రచారం సాగుతోంది.

అమెరికా టారిఫ్‌ల పెంపునకు వ్యతిరేకంగా 6న ప్రదర్శనలు, నిరసనలు

(మొదటిపేజీ తరువాయి)

ఎగుమతి అవుతుందని పేర్కొన్నారు. రొయ్యల ధరలు పడిపోవడంతో సముద్రతీర ప్రాంతాల్లోని రొయ్యలు, చేపల రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారని తెలిపారు. గార్మెంట్స్, టెక్స్‌టైల్ రంగాల్లో అనకాపల్లి, శ్రీసత్యసాయి, గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని ఫ్యాక్టరీలు, స్పిన్నింగ్ మిల్లుల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల ఉపాధికి ఎసరు వస్తోందని వివరించారు.

ఇందులో అత్యధికులు మహిళా శ్రామికులు. మన ఎగుమతులపై సుంకాన్ని పెంచి మరోవైపు అమెరికా నుంచి వ్యవసాయ ఉత్పత్తులను పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవాలని, రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు ఆపాలని అమెరికా షరతులు విధిస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో 6న నిర్వహించబోయే నిరసనల్లో ప్రజలు పాల్గొనాలని వామపక్ష పార్టీలు కోరాయి.

హిమానీ నదాలతో పొంచివున్న పెనుముప్పు

- కేంద్ర జల సంఘం హెచ్చరిక

న్యూఢిల్లీ : హిమానీనద సరస్సులు ఆందోళనకర రీతిలో విస్తరిస్తున్నాయని, వీటిపై కచ్చితమైన పర్యవేక్షణ అవసరమని కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి) హెచ్చరించింది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. భారత్ పరిధిలో 400లకు పైగా సరస్సులు ఇటువంటి ముప్పు అంచున ఉన్నాయని తాజా మానిటరింగ్ రిపోర్టులో సిడబ్ల్యుసి వెల్లడించింది. లఢాఖ్, జమ్ముకాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న ఈ సరస్సులు.. ఆకస్మిక, విధ్వంసం సృష్టించే వరదలకు కారణమయ్యే ప్రమాదం ఉందని తెలిపింది. అందుకే వీటిపై పటిష్టమైన పర్యవేక్షణ అవసరమని హెచ్చరించింది.

గ్లేసియల్ లేక్ అట్లాస్ 2023 ప్రకారం భారత్ పరిధిలో ఉన్న 681 హిమానీనద సరస్సుల్లో 432 సరస్సుల విస్తీర్ణం ఇటీవల పెరిగింది. వీటి విస్తీర్ణం 2011లో 1917 హెక్టార్లుగా ఉండగా.. ప్రస్తుతం 2508 హెక్టార్లకు పెరిగింది. దీంతో దాదాపు 30 శాతం పెరిగినట్లు సిడబ్ల్యుసి నివేదిక వెల్లడించింది. విస్తరిస్తున్న సరస్సులు అరుణాచల్ ప్రదేశ్‌లో అత్యధికంగా ఉన్నాయని (197), ఆ తర్వాత లద్దాఖ్ (120), జమ్మూ కశ్మీర్ (57), సిక్కిం (47), హిమాచల్ ప్రదేశ్ (6), ఉత్తరాఖండ్ (5)లలో ఉన్నాయని తెలిపింది. మొత్తంగా హిమాలయ ప్రాంతంలో 1435 హిమానీనద సరస్సులు, నీటి వనరులు విస్తరించాయని పేర్కొంది. వీటిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ అవసరంతోపాటు ఉపగ్రహ ఆధారిత అలర్ట్‌లు, లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగానే అప్రమత్తం చేసే వ్యవస్థల ఏర్పాటు, తక్షణ సంసిద్ధత అవసరమని సిడబ్ల్యుసి పేర్కొంది. కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ, ఎన్‌డిఎంఎ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థలతోపాటు పొరుగు దేశాలైన నేపాల్, భూటాన్, చైనాలతోనూ సమన్వయపరచుకోవాలని కూడా సూచించింది.

వియత్నాంలో ఆగస్టు విప్లవ 80వ వార్షికోత్సవం

- జాతీయ దినోత్సవం సందర్భంగా కన్నుల పండువుగా పరేడ్

హనోయ్ : ఆగస్టు విప్లవం 80వ వార్షికోత్సవాన్ని, జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం హనోయ్‌లోని బా దిన్హ్ స్క్వేర్ వద్ద అధికార ఉత్సవాలు జరిగాయి. కన్నులపండువుగా సైనిక పరేడ్ సాగింది. ఈ కార్యక్రమానికి కమ్యూనిస్టు పార్టీ, ప్రభుత్వ, నేషనల్ అసెంబ్లీ ప్రస్తుత, మాజీ నేతలు, వియత్నాం ఫాదర్‌లాండ్ ఫ్రంట్, మంత్రిత్వ శాఖలు, విభాగాల నేతలు, స్థానిక అధికారులు అందరూ హాజరయ్యారు. ఇతర దేశాలకు, రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, అంతర్జాతీయ అతిథులు కూడా విచ్చేశారు. ఈ ఉత్సవాల కోసం చాలా రోజుల నుండి జరుగుతున్న రిహార్సల్స్, పూర్తి స్థాయిలో డ్రస్ కోడ్‌తో జరిగిన రిహార్సల్స్ అన్నీ వేలాదిమంది ప్రజలను ఆకర్షించాయి. అధికారిక కార్యక్రమాల పట్ల ప్రజలకు గల ఆసక్తి ఇంకా ప్రబలంగానే వుందని దీంతో రుజువైంది. టార్చ్ ర్యాలీ, జెండా ఆవిష్కరణ, పార్టీ, ప్రభుత్వ నేతల ప్రసంగాలు, మిలటరీ పరేడ్, ప్రజా ప్రదర్శన, పెద్ద ఎత్తున కళారూపాల ప్రదర్శనలు ఈ కార్యక్రమాల్లో భాగంగా వున్నాయి. దాదాపు 40వేల మంది ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. మిలీషియా, గెరిల్లా యూనిట్లు, పోలీసు, మిలటరీ వాహనాల యూనిట్లు, శతఘ్నులు, ప్రత్యేక పోలీసు వాహనాలు, అరుణ పతాకాలు బూనిన దళాలు పాల్గొన్నాయి. 30 విమానాలతో వియత్నాం పీపుల్స్ ఎయిర్ ఫోర్స్ వైమానిక వందనం సమర్పించింది. వియత్నాం సైనిక బలగాల పూర్తి స్థాయి సామర్ధ్యాలను ప్రతిబింబించేలా ఈ ఏడాది పరేడ్ సాగింది. 1985 తర్వాత సాయుధ వాహనాలు,ఆయుధాలు, మిలటరీ హార్డ్‌వేర్‌తో పెద్ద ఎత్తున శకటాలు, విన్యాసాలు చేపట్టడం 1985 తర్వాత ఇదే మొదటిసారి.

అమెరికన్ల ఆరోగ్యాన్ని ముప్పులో పడేశారు

- ఆరోగ్య సిబ్బంది తొలగింపు అన్యాయం
- సిడిసి మాజీ చీఫ్‌ల ఆగ్రహం

లాస్ ఏంజెల్స్ : అమెరికాలో అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, ఆయన సహచర మంత్రుల తీరుపై ఆ దేశ ఉన్నతాధికారులే భగ్గుమంటున్నారు. పెద్ద సంఖ్యలో ఆరోగ్య సిబ్బందిని తొలగించడం, వివిధ వైద్య, ఆరోగ్య రంగంలో వివిధ సంక్షేమ కార్యాక్రమాలను రద్దు చేయడంపై ప్రధానంగా ఆగ్రహం పెల్లుబుకుతోంది. స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం దేశ ఆరోగ్యాన్ని ముప్పులో పడేశారంటూ అమెరికా మాజీ ఆర్యోగ శాఖాధికారులు తీవ్రంగా విమర్శలు చేశారు. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (సిడిసి) మాజీ చీఫ్‌లు 9 మంది ఈ మేరకు సంయుక్తంగా ఒక ప్రకటన చేశారు. న్యూయార్క్ టైమ్స్‌లో అభిప్రాయాలు చెప్పే పేజీలో ఈ ప్రకటన ప్రచురితమైంది. ఆరోగ్య, మానవ సేవల (హెచ్‌హెచ్‌ఎస్) మంత్రి రాబర్ట్ కెన్నడీ జూనియర్ ఇటీవల తీసుకున్న నిర్ణయాలు అమెరికా ఆరోగ్య భద్రతపై తీవ్ర స్థాయిలో ప్రభావం కనబరుస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యాన్ని రాజకీయ ప్రయోజనాలకు కోసం ఒక ఆయుధంగా వాడుతున్నారని విమర్శించారు.

వేలాదిమంది ఆరోగ్య కార్యకర్తలను తొలగించడం, కీలకమైన ఆరోగ్య నివారణ కార్యక్రమాలను నాశనం చేయడాన్ని వారు తీవ్రంగా విమర్శించారు. ఇలాంటి చర్యలు చేపట్టడం వల్ల కేన్సర్, గుండె వ్యాధులు, విషపూరితం కావడం, ఇన్ఫెక్షన్లు తలెత్తడం వంటి వ్యాధుల విషయంలో చర్యలు తీసుకునే పరిస్థితి బలహీనపడుతుందని హెచ్చరించారు. వ్యాక్సిన్లను తక్కువ చేసి చూపుతూ నిరూపితం కాని చికిత్సా విధానాలను కెన్నడీ పెంచి పోషిస్తున్నారని వారు విమర్శించారు. కీలకమైన వైద్య పరిశోధనా రంగంలో పెట్టుబడులను రద్దు చేశారన్నారు. అంతర్జాతీయ వ్యాక్సినేషన్ కార్యక్రమాలకు అమెరికా తోడ్పాటును నిలిపివేశారన్నారు. ఇటువంటి చర్యల వల్ల దేశం ఆరోగ్య అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనలేమని వారు విమర్శించారు.

వందేళ్లలో ఎన్నడూ లేని ముప్పు నేడు ఎదురవుతోంది !

- అమెరికా నావికా బలగాల మోహరింపుపై మదురో ఆందోళన

కారకస్ : వందేళ్ళలో మన లాటిన్‌అమెరికా దేశాలు ఎన్నడూ ఎరగని అతిపెద్ద ముప్పును వెనిజులా ఎదుర్కొంటోందని అధ్యక్షుడు నికొలస్ మదురో వ్యాఖ్యానించారు. తమ దేశ ప్రాదేశిక జలాలకు సమీపంలోనే అమెరికా తన నావికా బలగాల సామర్ధ్యాలను పెంచుతోందని అన్నారు. అమెరికా చర్యను 'అన్యాయమైనది'గా మదురో అభివర్ణించారు. ఇక్కడ ఒక పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 'ఇది పూర్తిగా క్రిమినల్ ముప్పు' అని విమర్శించారు. వెనిజులాను లక్ష్యంగా చేసుకుని అమెరికా నావికాదళానికి చెందిన నౌకలు 1200 క్షిపణులను, ఒక అణు జలాంతర్గామిని మోసుకొస్తున్నాయని చెప్పారు. వెనిజులాపై ఈసారి మిలటరీ మార్గాల్లో గరిష్టంగా ఒత్తిడిని పెంచాలని అమెరికా భావించి ఆ దిశగా చర్యలు తీసుకుంటోందని విమర్శించారు. ఇటువంటి పరిస్థితుల్లో దేశాన్ని కాపాడుకునేందుకు గరిష్ట స్థాయిలో సంసిద్ధంగా వున్నామని మదురో ప్రకటించారు. వెనిజులా బ్లాక్‌మెయిళ్ళకు, బెదిరింపులకు లొంగదని ఆయన స్పష్టం చేశారు. తమ దేశం శాంతియుతంగా వుంటుందని, కానీ ఒకవేళ దాడి జరిగితే రక్షించుకోవడానికి పోరాడుతుందని చెప్పారు. తమ ప్రభుత్వంపై మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణలు చేయడాన్ని ఆయన తిరస్కరించారు.

1400కి పెరిగిన ఆఫ్ఘన్ భూకంప మృతులు

కాబూల్ : తూర్పు ఆఫ్ఘనిస్తాన్‌లో ఆదివారం అర్ధరాత్రి సంభవించిన శక్తివంతమైన భూకంపంలో మృతుల సంఖ్య 1400కి పెరిగిందని, 3 వేల మందికి పైగా గాయపడ్డారని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబినుల్లా ముజాహిద్ తెలిపారు. కునార్ ప్రావిన్స్‌లోనే 1411 మంది మరణించారు. ఈ భూకంపానికి అత్యంత అధ్వాన్నంగా దెబ్బతిన్న ప్రాంతమిది. 5,400కి పైగా ఇళ్ళు నేలమట్టమయ్యాయి. పర్వత ప్రాంతాల్లో, జన సాంద్రత అధికంగా గల కునార్ పట్టణంలో విస్తృతంగా ఇళ్ళు కూలిపోయాయి.అన్నీ మట్టి, రాళ్ళతోనే కట్టినవి కావడంతో వందలాదిగా కుటుంబాలు వీధినబడ్డాయి. చాలామంది శిథిలాల కిందనే చిక్కుకుపోయి, రక్షించే ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు.

జీవన సౌరభం

మిమ్మల్ని బలవంతులుగా చేసే ప్రతి ఆశయాన్ని స్వీకరించాలి. బలహీనపరిచే ప్రతి ఆలోచనను తిరస్కరించాలి.

మీ కోసం

నీటిలో కొద్దిగా వంట సోడా కలిపి, ఆ నీటిలో వంటపాత్రలు, ప్లేట్లు, స్పూన్లు, గరిటెలు కడిగితే వాటికి పట్టిన వాసన పోతుంది.

JEEVANA జీవన the family

తాతకు దగ్గులు నేర్పాలా

ఒకరోజు ఉదయాన్నే వీధి వసారాలో చేతుల కుర్చీలో కూర్చుని రేడియో వింటున్నాడు కాశీ తాత. తాత పక్కనే పలక బలపం పట్టుకుని కూర్చున్నాడు జున్నుబాబు. 'తాతా నీకు అ ఆ ఇ ఈ లు వచ్చా?' అని అమాయకంగా అడిగాడు జున్నుబాబు.

'నాకు రావు' అన్నాడు కాశీతాత అమాయకత్వాన్ని నటిస్తూ. 'మీ టీచర్ నీకు నేర్పలేదా?' అని అడిగాడు మనవడు. 'మా అమ్మ నన్ను బడికి పంపలేదు' అని జవాబిచ్చాడు తాత. 'ఎందుకు పంపలేదు?' అని ఎదురు ప్రశ్న వేశాడు మనవడు. 'అప్పుడు మా ఊళ్ళో బడి లేదు. దూరంగా వెళ్ళాలి అందుకని' అని కాస్త దిగాలుగా ముఖం పెట్టాడు కాశీ తాత.

'సరే తాత, నేను నేర్పుతాను నేర్చుకుంటావా?' అని అడిగాడు గడుగ్గాయి మనవడు. 'ఓ తప్పకుండా నేర్చుకుంటాను' అన్నాడు తాత. పలక మీద 'అ ఆ' రాసిచ్చి ఎలా దిద్దాలో తాతకు చెప్పాడు మనవడు. తాత కావాలనే తప్పుగా దిద్దాడు. అది చూసిన మనవడు 'అలా కాదు తాత ఇలా' అని దిద్ది చూపించాడు.

తాత మనవల సంభాషణ విన్న మామ్మ మనసులోనే ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ 'భడవా తాతకి దగ్గులు నేర్పుతున్నావా!' అంది జున్నుబాబు వైపు చూస్తూ. మామ్మ మాట అర్థంకాక చూస్తూ అలా ఉండిపోయాడు జున్నుబాబు. అప్పుడే ఇంట్లోకి వస్తున్న మనవరాలు కాత్యాయని ఆ మాటలు విని 'దగ్గులు నేర్పడమేమిటి మామ్మ?' అని అడిగింది.

'అదేనే నీ తమ్ముడు తాతకి 'అ ఆ'లు నేర్పుతున్నాడు అందుకే అలా అన్నాను. ఇది ఒక సామెత. పూర్వం ప్రతి ఇంట్లో ముసలివాళ్ళు ఉండేవారు. వాళ్లు తరచూ దగ్గుతూ ఉండేవారు. వాళ్ళ దగ్గరికి ముని మనవలు వెళ్ళి ఉహు ఉహు అంటూ దగ్గి వాళ్ళని అనుకరిస్తూ వెక్కిరించేవారు. దగ్గి దగ్గి తాతకు దగ్గు అలవాటు అయిపోయింది. అలాంటి వాళ్ళకి ఎలా దగ్గాలో చెప్పాలా చెప్పు. అందుకే ఈ సామెత పుట్టింది. పెద్దవాళ్లకు పిల్లలు, అనుభవమున్న వారికి - లేనివారు చెప్పే సందర్భంలో ఈ సామెత వాడుతున్నారు' అని చెప్పింది మామ్మ.

– కాశీ విశ్వనాథం పట్రాయుడు,
94945 24445.

కనిపెట్టండి



పిల్లలూ, ఇక్కడ గడుల్లో ఇచ్చిన అంకెల ఆధారంగా కొన్ని సమాధానాలు ఇచ్చాం. ఖాళీ గడిలో ఉన్న అంకెను మీరు కనిపెట్టండి చూద్దాం.

నేను గీసిన బొమ్మ

ఆర్.స్నేహశ్రీ,
10వ తరగతి,
జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్,
యడమర్రి,
చిత్తూరుజిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మునగ ఔషధాల గని

ఆరోగ్యానికి మేలు చేసే కాయగూరల్లో మునగది ప్రత్యేక స్థానం. మునగాకు, పువ్వు, కాయ వేటికవే ఔషధ గుణాలు కలిగిఉన్నాయి. రోజువారీ ఆహారంలో మునగని చేర్చుకుంటే ఎంతో మేలు. అయితే రోజుకు ఎంత మోతాదులో తినాలి అనేదానిపై చాలామందికి స్పష్టత లేదు. అలాగే సాధారణానికి భిన్నంగా మునగలో నిక్షిప్తమైన ఔషధగుణాలపై కూడా అవగాహన ఉండదు.

మునగాకుని సలాడ్‌లు, ఆమ్లెట్లు, అల్పాహార వంటకాల్లో జోడించి తినవచ్చు. ఎండిన మునగాకులు, విత్తనాల పొడిని ఉపయోగించి రొట్టెలు, బిస్కెట్లు తయారు చేసుకోవచ్చు. తృణధాన్యాల పిండిలో ఈ పొడిని కలుపుకుని వంటకాలు చేసుకోవడం వల్ల సూక్ష్మ పోషకాల లోపాన్ని అధిగమించవచ్చని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

మధుమేహం, కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధులతో పోరాడే గుణం మునగలో ఉందని అధ్యయనాలు స్పష్టం చేశాయి.

ఔషధాల్లో మేటి

- కీమోథెరపీ మందుల్లో కనిపించే అపిజెనిన్ మునగాకుల్లో కనిపిస్తుంది. క్యాన్సర్ నిరోధక మందుల్లో కనిపించే అల్లోస్, ఐసోథియోసైనేట్, ఆస్ట్రాగలిన్, ఐసోక్వెర్సెటివ్ భాగాలు కూడా ఇందులో ఉన్నాయి. రక్తంలో చక్కెరని తొలగించే ఎంఒఎల్‌పి1 ప్రోటీన్ కూడా మునగాకు నుండి లభిస్తుంది.
- మన దేశ సాంప్రదాయ వైద్యంలో 300కి పైగా వ్యాధులకు చికిత్స చేయడానికి మునగ చెట్టు వివిధ భాగాలను ఉపయోగిస్తారు. దేశీయ వైద్యంలో మునగ వేర్లతో ఉడికించిన నీటిని సేవించడం వల్ల విరేచనాలు, కంటి వ్యాధులు, గుండెజబ్బులు నయమవుతాయి.
- మునగ గింజల నుండి తీసిన బెన్ ఆయిల్‌లో చర్మ సంరక్షణ, జుట్టు సంరక్షణ ఉత్పత్తులకు అవసరమైన బెహెనిక్ ఆమ్లం ఉంటుంది. ఈ గింజల్లో లినోలెనిక్, లినోలిక్, ఒలీక్ ఆమ్లాలు వంటి 76 శాతం పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు ఉంటాయి.
- మునగ పువ్వుల్లో స్టిగ్మాస్టెరాల్, సిటోస్టెరాల్, ఫినాల్ వంటి ఫైటోస్టెరాల్స్ ఉంటాయి. ఇవి పాలిచ్చే తల్లుల్లో తల్లిపాలను పెంచుతాయి. కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి.

పండ్లలో కంటే అధికంగా..

- నారింజలో కంటే పది రెట్లు విటమిన్ సి, పదిరెట్లు అధిక ప్రోటీన్ మునగలో ఉంటుంది.
- అరటిపండ్లలో కంటే 15 రెట్లు ఎక్కువ పొటాషియం ఉంటుంది.
- వంద గ్రాములు మునగ ఆకుల్లో 1000 మిల్లీగ్రాముల కాల్షియం ఉంటుంది.
- ఎండిన మునగాకు పొడిలో 4000 మిల్లీగ్రాముల కాల్షియం ఉంటుంది.
- ఎనిమిది ఔన్సుల పాలల్లో 300 నుండి 400 మిల్లీ గ్రాముల కాల్షియం మాత్రమే లభిస్తుంది.
- ఐరన్ లోపంతో బాధపడే వారు మాత్రలు తీసుకోవడం కంటే ఆహారంలో మునగాకుని చేర్చుకోవడం ఎంతో ఉత్తమం.
- వంద గ్రాముల బీఫ్‌లో రెండు మిల్లీగ్రాముల ఇనుము లభిస్తే అదే వంద గ్రాముల మునగాకులో 28 మిల్లీగ్రాముల ఇనుము ఉంటుంది. అలాగే అదే మోతాదుకి 2 నుండి 3 మిల్లీ గ్రాముల జింక్ లభిస్తుంది. రోజువారీ అవసరంలో ఇది పది శాతం.

పోషకాలు

మునగ ఆకులు కాయల్లో కాల్షియం, పొటాషియం, జింక్, మెగ్నీషియం, ఇనుము, రాగి, నికోటినిక్ ఆమ్లం, విటమిన్లు సి, డి, ఇ వంటి అద్భుతమైన వనరులు ఉంటాయి. వాటిలో టానిన్లు, ఫైటోస్టెరాల్స్, టెర్పెనాయిడ్స్, ఫ్లేవనాయిడ్లు, సాపోనిన్లు, ఆంథోసైనిన్లు, ఆల్కలాయిడ్స్ వంటి సేంద్రీయ భాగాలు కూడా ఉంటాయి, అలాగే రోగనిరోధక శక్తిని పెంచే చక్కెరలను తగ్గిస్తాయి.

రోజుకు ఎంత మునగ తినాలి?

ఎండిన మునగ ఆకుల పొడిని రోజుకు ఏడు గ్రాముల వరకు తీసుకోవడం సురక్షితమని, ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే, మధుమేహం, అధిక రక్తపోటు, మూత్రపిండాల వ్యాధులకు మందులు తీసుకునే వారు ఆరోగ్య సంరక్షణ నిపుణులను సంప్రదించిన తర్వాతే మునగ ఆకుల పొడిని తీసుకోవాలి.



తమలపాకుతో ఆరోగ్యానికి మేలు

ఈ కాలంలో విరివిగా దొరికే తమలపాకులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. తమలపాకులోని ఔషధ గుణాలు అన్ని రకాల సమస్యల నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. తమలపాకులో శరీరానికి అవసరమైన విటమిన్ సి, థయామిన్, నియాసిన్, రైబోఫ్లావిన్, బీటా కెరోటిన్, కాల్షియం, కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఫైబర్, కాపర్, ఫాస్పరస్, ఐరన్ వంటి పలు పోషకాలు ఉన్నాయి.

- తమలపాకులోని ఔషధ గుణాలు దగ్గు, బ్రాంకైటిస్, ఉబ్బసం వంటి శ్వాసకోశ వ్యాధుల చికిత్సలో ఉపయోగపడతాయి. భోజనం తర్వాత తమలపాకులను నమలడం వల్ల ఈ ఔషధ గుణాలు నేరుగా శరీరానికి లభించి ఆయా సమస్యలను దూరం చేస్తాయి.
- తమలపాకులోని యాంటీ హైపర్‌గ్లైసీమిక్ లక్షణాలు రక్తంలోని షుగర్ లెవెల్స్‌ను అదుపులో ఉంచడానికి సహాయ పడతాయి.
- ఒత్తిడి, ఆందోళన సమస్యలకు తమలపాకులతో ఉపశమనం పొందవచ్చు.
- తమలపాకులలోని ఫినాలిక్ సమ్మేళనాలు శరీరం నుంచి కాటెకోలమైన్‌లు అనే ఆర్గానిక్ సమ్మేళనాలను విడుదల చేయడం వల్ల మనసుకు ఆహ్లాదంగా ఉంటుంది.
- భోజనం తర్వాత తమలపాకును తినడం వల్ల నోటి దుర్వాసన, పసుపు దంతాలు, దంత క్షయం సమస్యలు దూరం అవుతాయి.
- తమలపాకులు జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. భోజనం తర్వాత తమలపాకు తీసుకోవడం వల్ల మలబద్ధకం, అజీర్తి, కడుపు మంట, ఎసిడిటీ వంటి జీర్ణ సమస్యలు దూరం అవుతాయి.

పిల్లల ఆరోగ్యంపై ఇలా శ్రద్ధ పెట్టండి ...

వాతావరణం మారిన వెంటనే పిల్లలు ఎక్కువగా అనారోగ్యానికి గురౌతుంటారు. వైరల్ జ్వరం, జలుబు-దగ్గు, ఇన్ఫెక్షన్, ఇతర ఇన్ఫెక్షన్లతో బాధపడటం మొదలౌతుంది. పిల్లలలో రోగనిరోధక శక్తి బలహీనంగా ఉండటం వల్లే ఇది జరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు పిల్లల సంరక్షణ, జీవనశైలిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. సరైన ఆహారం, నిద్ర, వ్యాయామం, క్రీడల పట్ల అవగాహన కల్పించాలి.

- ఉదయం వేళ తేలికపాటి వ్యాయామం చేయడాన్ని పిల్లలకు అలవర్చాలి. దీని వల్ల శరీరానికి బలం చేకూరుతుంది. వ్యాధులతో పోరాడడంలో సహాయపడుతుంది.
- చిన్న పిల్లలకు నిద్ర చాలా ముఖ్యం. ముఖ్యంగా 12 ఏళ్లలోపు పిల్లలు కనీసం 9 గంటలు నిద్రపోవాలి. నిద్ర పిల్లల రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.
- పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య ఆహారం చాలా ముఖ్యం. పిల్లల ఆహారంలో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, మినరల్స్, ఫైబర్ తగిన మోతాదులో అందాలి.
- పండ్లు, కూరగాయలు, పాలు, పప్పులు, గుడ్లు వంటి పౌష్టికాహారం ద్వారా పిల్లల రోగనిరోధక శక్తి బలపడుతుంది.
- పిల్లలకు ఎల్లప్పుడూ చేతులు కడుక్కోవడం అలవాటు చేయాలి. ఆహారం తినే ముందు తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని నేర్పించాలి.
- వర్షాకాలంలో పిల్లలు స్నానం చేయడానికి వెనకాడతారు. కానీ చలిగా ఉన్నా పిల్లలకు ప్రతిరోజూ గోరువెచ్చని నీటితో స్నానం చేయించాలి. శుభ్రమైన బట్టలు ధరించేలా చూడాలి.

హీరోలకు మాత్రం ఆ మాట చెప్పలేరు

'ఐక్యరాజ్య సమితి పాపులేషన్ ఫండ్' ఇండియాకు లింగ సమానత్వ గౌరవ రాయబారిగా బాలీవుడ్ నటి కృతిసనన్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చిత్ర పరిశ్రమలో లింగ వివక్షపై ఆమె మాట్లాడారు. 'సౌకర్యాల విషయంలోనే కాదు.. నటీనటులను గౌరవించడంలోనూ అసమానత చూపుతారు. హీరోలకు పెద్ద కార్లు, విలాసవంతమైన గదులు కేటాయిస్తారు. ఇది చాలా చిన్న విషయాలే కావచ్చు. కానీ, అలా ఎందుకు చేస్తారని బాధపడతాను. కేవలం కార్లు, సౌకర్యాల గురించే కాదు మహిళలను తక్కువ చేసి చూడడం గురించి నేను మాట్లాడుతున్నాను. హీరోలతో సమానమైన గౌరవానికి మేం కూడా అర్హులమే. షూటింగ్ విషయంలోనూ ఇలానే జరుగుతుంది. హీరోలు సెట్స్‌కు ఆలస్యంగా వస్తారు. కానీ, హీరోయిన్లు మాత్రం టైం కంటే ముందే వెళ్లి వారి కోసం ఎదురుచూస్తూ ఉండాలి. అసిస్టెంట్ డైరెక్టర్లు నన్ను ముందే సెట్స్‌కు రావాలని పిలుస్తారు. హీరోలకు మాత్రం ఆ మాట చెప్పలేరు. ఇలాంటి ఆలోచనా విధానంలోనే మార్పు రావాలి' అని కృతిసనన్ అన్నారు. ఇంకా ఆమె సమాజంలో పేరుకుపోయిన పితృస్వామ్యం గురించి కూడా మాట్లాడారు. 'మా అమ్మ పెరిగిన వాతావరణంలో పురుషులను ఎక్కువగా గౌరవించేవారు. మహిళలు అంటే కేవలం వంట గదికే పరిమితం అని భావించేవారు. ఈత, నృత్యం నేర్చుకోవాలని ఆమె అప్పట్లో ఎన్నో కలలు కన్నది.. కానీ, కుదర్లేదు. చదువు కోసం పోరాటం చేసింది. ఇప్పుడు మా అమ్మ ప్రొఫెసర్. ఆ పోరాటస్ఫూర్తితోనే నన్ను, నా సోదరిని పెంచింది. మాకు ఎలాంటి నిబంధనలు పెట్టకుండా స్వేచ్ఛనిచ్చింది. మార్పు ముందు ఇంట్లో నుంచే ప్రారంభం కావాల'ని అన్నారు.

బర్త్ డే విషెస్‌తో 'ఓజీ' తాజా గ్లింప్స్

పవన్ కల్యాణ్ హీరోగా, సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఓజీ'. డి.వి.వి దానయ్య భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రియాంకా మోహన్ కథానాయిక, ఇమ్రాన్ హస్మీ, శ్రియారెడ్డి, అర్జున్ దాస్ కీలక పాత్రధారులు. మంగళవారం పవన్ పుట్టినరోజు సందర్భంగా 'ఓజీ' నుంచి తాజాగా గ్లింప్స్ విడుదల చేశారు. ఇందులో విలన్ ఓజీకి పుట్టినరోజు చెబుతున్నట్లుగా గ్లింప్స్ క్రియేట్ చేశారు. 'డియర్ ఓజీ.. నిన్ను కలవాలని.. నీతో మాట్లాడాలని.. నిన్ను చంపాలని.. ఎదురుచూస్తున్నా.. నీ ఓమీ.. హ్యాపీ బర్త్‌డే ఓజీ' అంటూ విలన్ చెప్పిన డైలాగ్‌లతో ఈ గ్లింప్స్ కట్ చేశారు. ఈ చిత్రం ఈ నెల 25న విడుదలకానుంది.

హీరోయిన్‌గా శ్రీనిధి శెట్టి

వెంకటేష్, త్రివిక్రమ్ కాంబోలో ఓ సినిమా రాబోతుందన్నది తెలిసిందే. ఈ సినిమాలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి, శ్రద్ధ శ్రీనాథ్, నేహా శెట్టి, శ్రీనిధి శెట్టితో పాటు పలువురు హీరోయిన్స్ పేర్లు వినిపించాయి. తాజాగా యూనిట్ నుండి అందిన సమాచారం ప్రకారం ఈ సినిమాలో వెంకీ సరసన కన్నడ నటి శ్రీనిధి శెట్టిని ఫిక్స్ చేశారని తెలుస్తోంది. హారిక హాసిని బ్యానర్‌పై సూర్యదేవర చినబాబు నిర్మిస్తున్న ఈ సినిమాకు 'వెంకట రమణ కే/ఆఫ్ ఆనంద నిలయం'తో పాటు 'అలివేలు వెంకటరత్నం' అనే టైటిల్స్ పరిశీలిస్తున్నారు. ఈ నెల చివరి వారంలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను స్టార్ట్ చేయబోతున్నట్టు సమాచారం.

4 నుంచి ఓటీటీలో ...

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన 'కన్నప్ప' చిత్రం సెప్టెంబరు 4 నుండి ఓటీటీలో స్ట్రీమింగ్‌కానుంది. ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైనట్లు తెలుపుతూ విష్ణు ట్విట్టర్‌లో ఓ వీడియో షేర్ చేశారు. ఈ సినిమా ఓటీటీ హక్కులను ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. ఈ సినిమాలో ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్, మోహన్ బాబు వంటి స్టార్స్ కీలక పాత్రలో కనిపించారు. ఈ చిత్రానికి ముకేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. అవా ఎంటర్‌టైన్ మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్‌లపై డాక్టర్ మోహన్‌బాబు భారీ బడ్జెట్‌తో నిర్మించారు.

'మట్టి కుస్తీ 2' సిద్ధమవుతోంది

తమిళ నటుడు విష్ణు విశాల్ కథానాయకుడిగా నటించిన 'గట్ట కుస్తీ' (తెలుగులో మట్టి కుస్తీ) చిత్రం 2022లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ సినిమాకి సీక్వెల్‌ను ప్రకటించారు. కథానాయకుడు విష్ణు విశాల్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సినిమాకి 'గట్ట కుస్తీ 2' అని పేరు పెట్టారు. దీనికి సంబంధించిన ఒక అనౌన్స్‌మెంట్ వీడియోను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. 'గట్ట కుస్తీ' సినిమాకు దర్శకత్వం వహించిన చెల్లా అయ్యావు ఈ సీక్వెల్‌కు కూడా దర్శకత్వం వహిస్తున్నారు. మొదటి భాగంలో నటించిన విష్ణు విశాల్, ఐశ్వర్య లక్ష్మీ ఈ సీక్వెల్‌లో కూడా ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. అలాగే, కరుణాస్, మునీష్కాంత్, కాళీ వెంకట్ వంటి నటులు కూడా ఇందులో కొనసాగనున్నారు. విష్ణు విశాల్ తన సొంత నిర్మాణ సంస్థ 'విష్ణు విశాల్ స్టూడియోస్'తో పాటు 'వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్'తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

సెమీస్‌కు పెగూలా

క్వార్టర్స్‌కు సిన్నర్, మసెట్టి
యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

జెస్సికా పెగూలా

న్యూయార్క్: యుఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ సెమీఫైనల్లోకి అమెరికాకు చెందిన 4వ సీడ్ జెస్సికా పెగూలా ప్రవేశించింది. మంగళవారం జరిగిన తొలి క్వార్టర్‌ఫైనల్లో పెగూలా 6-3, 6-3తో వరుససెట్లలో అన్‌సీడెడ్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన క్రేజీకోవాను చిత్తుచేసింది. తొలి సెట్‌లో 4-3పాయింట్ల ఆధిక్యతలో నిలిచిన పెగూలా.. ఆ తర్వాత వరుసగా పాయింట్లు సాధించి ఆ సెట్‌ను కైవసం చేసుకుంది. రెండో సెట్‌లోనూ స్థానిక క్రీడాకారిణి ముందు క్రేజీకోవా నిలువలేకపోయింది. ఇక మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి మరో అమెరికా క్రీడాకారిణి ప్రవేశించింది. మంగళవారం జరిగిన ప్రి క్వార్టర్‌ఫైనల్లో 8వ సీడ్, అనిసిమోవా 6-0, 6-3తో వరుససెట్లలో 18వ సీడ్, బ్రెజిల్‌కు చెందిన హడాడ్ మయాను చిత్తుచేసింది. ఏకపక్షంగా సాగ ఈ మ్యాచ్ కేవలం గంటలోపే ముగిసింది. ఇక 3వ సీడ్, అమెరికా యువ సంచలనం కోకో గాఫ్ అనూహ్యంగా ప్రి క్వార్టర్స్‌లో ఓటమిపాలైంది. ప్రి క్వార్టర్స్‌లో గాఫ్ 3-6, 2-6తో 23వ సీడ్, జపాన్‌కు చెందిన ఒసాకా చేతిలో పరాజయాన్ని చవిచూసింది.

ఇక పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి టాప్‌సీడ్, ఇటలీకి చెందిన జన్నిక్ సిన్నర్, 10వ సీడ్, ఇటలీకే చెందిన మసెట్టి ప్రవేశించారు. ప్రి క్వార్టర్స్‌లో సిన్నర్ 6-1, 6-1, 6-1తో 23వ సీడ్, బుబ్లిక్(కజకిస్తాన్)ను, ముసెట్టి 6-3, 6-0, 6-1తో స్పెయిన్‌కు చెందిన మునార్‌ను ఓడించారు.

క్వార్టర్‌ఫైనల్స్ (సింగిల్స్)...

మహిళలు...	పురుషులు...
సబలెంక(1) × వోండ్రోసోవా	లెహెక్కా(20) × అల్కరాజ్(2)
అనిసిమోవా(8) × ఇగా స్వైటెక్(2)	జకోవిచ్(7) × ఫ్రిట్జ్(4)
ముఖోవా(11) × ఒసాకా(23)	సిన్నర్(1) × ముసెట్టి(10)
	అగల్ అలియాస్సిమ్(25) × డి.మినార్(8)

సిన్నర్

దబాంగ్ ఢిల్లీ ఘన విజయం

ప్రొ కబడ్డీ సీజన్-12

విశాఖపట్నం: ప్రొ కబడ్డీ సీజన్-12 లీగ్‌లో దబాంగ్ ఢిల్లీ ఘన విజయం సాధించింది. బెంగళూరు బుల్స్‌తో ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు 41-34 పాయింట్ల తేడాతో గెలిచింది. తొలి అర్ధభాగం ముగిసేసరికే భారీ ఆధిక్యతను సంపాదించిన రెండో అర్ధభాగంలో కొంత వెనుకబడింది. ఢిల్లీ రైడర్ ఆషు మాలిక్(15పాయింట్లు) సత్తా చాటగా.. నీరజ్ నర్వాల్(7) రాణించాడు. ఇక డిఫెండర్ సుర్జీత్, సౌరభ్ మూడేసి పాయింట్లతో రాణించి ఢిల్లీ గెలుపులో కీలకపాత్ర పోషించారు. ఇక బెంగళూరు బుల్స్ జట్టులో అలీరెజా(10) ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చగా.. ఆకాశ్, యోగేశ్ మాత్రమే కాస్త ఫర్వాలేదనిపించారు. మంగళవారం జరిగిన మరో మ్యాచ్‌లో జైపూర్ పింక్ ప్యాంథర్స్ జట్టు 39-36పాయింట్ల తేడాతో పట్నా పైరెట్స్‌ను చిత్తుచేసింది. మ్యాచ్ ప్రారంభం నుంచి పట్నాపై ఆధిక్యతను సంపాదించిన జైపూర్ జట్టు చివరి వరకు ఆ ఆధిక్యతను నిలబెట్టుకుంటూ వచ్చింది. తొలి అర్ధభాగం ముగిసేసరికి జైపూర్ జట్టు 11-8పాయింట్ల ఆధిక్యతలో నిలిచింది.

ప్రొ కబడ్డీలో నేడు...
పుణేరి పల్టన్స్ × బెంగాల్ వారియర్స్(రాత్రి 8.00గం॥లకు)
హర్యానా స్టీలర్స్ × యు ముంబ(రాత్రి 9.00గం॥లకు)

టి20లకు స్టార్క్, అంతర్జాతీయ క్రికెట్‌కు అసిఫ్ అలీ గుడ్‌బై

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిఛెల్ స్టార్క్ టి20 ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పగా.. పాకిస్తాన్ ఆటగాడు ఆసిఫ్ ఆలీ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు ప్రకటించారు. ఆస్ట్రేలియాకు సుదీర్ఘ కాలం పేసర్‌గా సేవలందించిన స్టార్క్.. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించాడు. వచ్చే ఏడాది బిజీ షెడ్యూల్‌తోపాటు 2027 ఐసిసి వన్డే ప్రపంచకప్ ఉన్న దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అందులో పేర్కొన్నాడు. 35ఏళ్ల స్టార్క్ 65టి20ల్లో 79వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా తరఫున ఈ ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన రెండో బౌలర్‌గా కొనసాగుతున్నాడు. 2012లో టి20ల్లో అరంగేట్రం చేసిన స్టార్క్, 2021లో యుఎఇ వేదికగా జరిగిన టి20 ప్రపంచకప్ నెగ్గిన ఆస్ట్రేలియా జట్టులో ఒక ఆటగాడు.

33ఏళ్లకే అసిఫ్ అలీ...

పాకిస్థాన్ బ్యాటర్ ఆసిఫ్ అలీ అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించాడు. 33ఏళ్ల ఆసిఫ్.. పాకిస్తాన్ తరఫున 58 టి20లు, 21 వన్డేలు ఆడాడు. రెండు ఫార్మాట్లలో కలిపి 959 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు ఉన్నాయి. చివరిసారి అతను 2023 ఆసియా గేమ్స్‌లో జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2022, 2021 పాక్ టి20 వరల్డ్‌కప్ జట్టులో అతను ఆడాడు. పాకిస్తాన్ జెర్సీ ధరించడం గొప్ప గౌరవంగా భావిస్తానని, దేశం తరఫున ఆడడం గర్వంగా ఫీలవుతున్నట్లు సోషల్ మీడియాలో తెలిపాడు. 2018 ఏప్రిల్‌లో వెస్టిండీస్‌తో జరిగిన టి20లో అరంగేట్రం చేశాడు. ఆ ఏడాది పాక్ లీగ్ క్రికెట్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టు టైటిల్ గెలుచుకున్నా.. ఫైనల్లో చేజింగ్ చేస్తూ ఓ దశలో వరుసగా హ్యాట్రిక్ సిక్సర్లు కొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు. దీంతో ఆసిఫ్‌ను వన్డే జట్టులోకి తీసుకున్నారు. దేశవాళీతో పాటు విదేశీ లీగ్ క్రికెట్‌లో ఆడనున్నట్లు అసిఫ్ అలీ పేర్కొన్నాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68